Pubilshed from Eluru
PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




ఏలూరు ELURU | సంపుటి : 02 | సంచిక : 169 | బుధవారం | మే 27, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ
Vol.No : 02 | Issue No : 169 | Wednesday | 27 MAY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## గోదావరి నదిలో కలుషిత వ్యర్థాలు


» డిప్యూటి సిఎం పవన్ సీరియస్

ప్రజాభూమి ప్రతినిధి, రాజమండ్రి : తూర్పు గోదావరి జిల్లాలో డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ రెండో రోజు మంగళవారం పర్యటిస్తున్నారు. వెంకటనగరం వద్ద ఆంధ్రా పేపర్ మిల్స్ కాలుష్య వ్యర్థాలు గోదావరిలో కలిసే ప్రాంతాన్ని పరిశీలించారు. పరిశ్రమ వ్యర్థాలు నేరుగా గోదావరిలో కలుస్తుండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

- మిగతా 2లో..

## రైతు కోసమే కొత్త విధానం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: రైతులు పండించిన ఉత్పత్తులు నేరుగా వినియోగదారుల ఇళ్లకు చేర్చేలా ఫార్మ్ టూ హోమ్ విధానం అమలు చేసేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ప్రత్యేకించి కూరగాయలు, పండ్ల ఉత్పత్తులు నేరుగా వినియోగదారుకు చేర్చేలా ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ల ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ సహా తక్కువ వ్యయంతో ఇంటి వద్దకే చేరేలా ఈ కొత్త వ్యూహం ఉపయోగపడుతుందని అన్నారు. క్యాంపు కార్యాలయంలో మంగళవారం వ్యవసాయం, ఇతర అనుబంధ శాఖలు, ప్రాథమిక రంగంలో 6 మిషన్లపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.



### రాష్ట్రంలో ఫార్మ్‌టు హోమ్ విధానం

- వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌పై కొత్త వ్యూహం
- దేవరపల్లి మండలం యడవోలు వద్ద కోకో సిటీ
- జూలైలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు శంకుస్థాపన
- పులివెందులలో ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ పూర్తికి నిధుల మంజూరు
- కొత్త ఆక్వా కనెక్షన్లకూ విద్యుత్ సబ్సిడీ వర్తింపు
- మత్స్యకారులకు 200 మెకనైజ్డ్ బోట్ల కొనుగోలుకు ఆమోదం
- వ్యవసాయ అనుబంధ రంగాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

2 లో

ఈసారి రాష్ట్రంపై ఎల్ నినో చూపుతున్న ప్రభావాలను అంచనా వేస్తూ ప్రాంతాల వారీగా పంటల సాగు అంచనా జరగాలని, దానికి అనుగుణంగానే చర్యలు ఉండాలని సీఎం స్పష్టం చేశారు. వివిధ ప్రాంతాల్లో ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో పీఎండీఎస్-హాఫ్ మూన్ విధానాల్లో సేద్యం చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎల్ నినో కారణంగా ప్రతికూల వాతావరణ పరిస్థితుల ప్రభావం ఉన్నప్పటికీ రాష్ట్రంలోని రైతులు నష్ట పోకుండా పంటలకు కనీస మద్ధతు ధర లభించేలా చూడాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ విషయంలో కేంద్ర సహకారం కూడా తీసుకుని ఏపీలో చేపడుతున్న ప్రకృతి సేద్యానికి మరింత ప్రోత్సాహం కల్పించాలని సీఎం స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ సాగుతో విజయవంతమైన రైతుల సేవల్ని కూడా వినియోగించుకోవాలని సీఎం సూచించారు. కరవు ప్రాంతాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వేర్వేరు చోట్ల పశువుల దాణా పండించేలా చూడాలన్నారు. వ్యవసాయ యాంత్రీకరణతో పాటు ఆధునీకరణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూసార పరీక్షలు చేసి ఏ పంటకు భూములు అనువుగా ఉన్నాయన్నది రైతులకు తెలియచేయాలన్నారు. భూసార పరీక్షలు చేసి వాటి వివరాలను రైతులు పొందేలా ఆన్‌లైన్‌లోనూ అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రకృతి సేద్యం సహా ఎన్ఎంఎన్ఎఫ్ పథకం అమలు కోసం కేంద్రానికి లేఖలు రాయాలని సీఎం నిర్దేశించారు. రైతు బజార్లు, ప్రైవేటు మార్కెట్లలో ప్రకృతి సేద్యం ద్వారా పండిన ఉత్పత్తులకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.



## కీలక ఖనిజాలు తవ్వకాలపై భారత్

అమెరికాల మధ్య కుదిరిన ఒప్పందం

న్యూఢిల్లీ : మంగళవారం న్యూఢిల్లీలో క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం జరిగింది. ఈ సమావేశం సందర్భంగా అమెరికా- భారత్‌ల మధ్య కీలక ఒప్పందం కుదిరింది. కీలక ఖనిజాల తవ్వకం, శుద్ధి సరఫరాలను సురక్షితం చేసే ఫ్రేమ్‌వర్క్‌కు సంబంధించిన ఒప్పందంపై భారత్- అమెరికాలు సంతకాలు చేశాయి. ఈ సందర్భంగా "ఇది చాలా సమయోచితమైన - కీలకమైన విషయం" అని అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో సమక్షంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు.ఈ ఒప్పందం పటిష్టమైన, వైవిధ్యభరితమైన సరఫరా గొలుసులను బలోపేతం చేస్తుందని, ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు కీలక ఖనిజాలు, అరుదైన మూలకాల్ని తవ్వి తీయడానికి, వాటి నిర్వహణకు కీలకమని విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపారు.

- మిగతా 2లో..



## "స్త్రీ శక్తి" నినాదం

- యువతకు ఉద్యోగ అవకాశాలు
- పొదుపు చర్యల్లో భాగంగా మహానాడుకు మహర్దశ వచ్చింది : హోం మంత్రి అనిత

ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి : తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మహానాడు ఏర్పాట్లను హోం మంత్రి అనిత, మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, సవిత, గొట్టిపాటి రవికుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ..ఈసారి మహానాడు పండుగ హైబ్రిడ్ విధానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పశ్చిమ ఆసియాలో జరుగుతున్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో

- మిగతా 2లో..

## అంతా పసుపు మయం

### పసుపు పండుగకు పక్కా ప్రణాళికలు

- స్త్రీ శక్తిని చాటేలా మహానాడు-2026
- 2029 ఎన్నికలకు మహానాడులో రోడ్ మ్యాప్
- కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్న టీడీపీ అధినేత చంద్రబాబు
- వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో మహానాడుకు నారా లోకేష్
- ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా వర్చువల్‌గా మహానాడు
- పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కార్యవర్గాలు
- క్లస్టర్ల వారీగా వర్చువల్‌గా మహానాడులో పాల్గొననున్న శ్రేణులు
- వివిధ అంశాలపై వీడియోలు ప్రదర్శన.. క్షేత్రస్థాయి కార్యకర్తలతో సీఎం ఇంట్రాక్షన్
- రెండు రోజుల మహానాడుకు ఏర్పాట్లు పూర్తి



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : మహానాడు... ఈ పేరు చెబితేనే తెలుగు ప్రజల్లో, తెలుగుదేశం పార్టీలో ఓ వైబ్రేషన్ పుడుతుంది. తెలుగుదేశం పార్టీ మహానాడును ఓ కార్యక్రమంలా కాకుండా... ఓ పండుగలా చేస్తుంది. అందుకే ఎన్టీఆర్ హయాం నుంచి మహానాడుకు.. మహానాడు కార్యక్రమాలకు అంతటి ప్రాధాన్యత.. ప్రాముఖ్యత ఏర్పడింది. 44 ఏళ్ల తెలుగుదేశం పార్టీ చరిత్రలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంది..ఎత్తుపల్లాలు చూసింది.

మహానాడులో గతాన్ని ఓసారి నెమరు వేసుకోవడం.. తాజా పరిస్థితులపై చర్చించుకోడం.. భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం అనేది టీడీపీలో అనాదిగా వస్తున్న ఆనవాయితీ. మహానాడు వేదికగా తీసుకున్న నిర్ణయాలు ఇటు పార్టీనే కాకుండా.. రాష్ట్రాన్ని ప్రభావితం చేసిన సందర్భాలు ఉన్నాయి. మహానాడు ఈ స్థాయిలో ప్రభావం చూపుతుంది కాబట్టే... మహానాడులో ఏం చర్చిస్తారు... ఏం మాట్లాడతారు.. ఏయే అంశాలు ప్రస్తావనకు వస్తాయనేది ఇటు సామాన్య వర్గాల్లోనూ... అటు రాజకీయ, పరిపాలనా వర్గాల్లోనూ ఆసక్తి నెలకొంటోంది. ఈ క్రమంలో 2026 మహానాడు బుధ, గురువారాల్లో రెండు రోజుల పాటు జరగనుంది. ఈ రెండు రోజుల మహానాడులో 20 తీర్మానాలు చేపట్టనున్నారు.

2 లో

## సుగాలి ప్రీతి కేసును రాజకీయం కోసం వాడుకున్నావు

### నా బిడ్డ పేరు చెప్పుకుని డిప్యూటీ సీఎం అయ్యానని ఒప్పుకో

- లేదంటే కేసు దర్యాప్తు చేయించి నిందితులను చట్టపరంగా శిక్షించు
- నా బిడ్డ కేసులో న్యాయం చేసింది ఒక్క జగన్‌గారే
- కోరిన వెంటనే సిట్ ఏర్పాటు.
- అత్యాచారంపై నిర్ధారణ
- ఇప్పుడూ పార్టీ లీగల్ సెల్ అండగా ఉంటుందని భరోసా
- అధికారంలో రాకముందు పవన్‌కళ్యాణ్ ఎన్నో హామీలు
- మొదటి కేసు సుగాలి ప్రీతిదేనని పవన్ నమ్మించాడు
- కానీ కూటమి ప్రభుత్వం అందాల్సిన సాయం కూడా ఆపేసింది
- సాక్ష్యాలు తారుమారయ్యాయని మాట మార్చారు : సుగాలి పార్వతి

2 లో..



ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : పవన్ కళ్యాణ్, చంద్రబాబు కుటుంబ సభ్యుల ను తిట్టిన వారి మీద పెట్టిన కేసుల్లో పురోగతి ఉంది కానీ తొమ్మిదేళ్ల క్రితం హత్యాచారానికి గురైన తన కుమార్తె కేసు దర్యాప్తులో మాత్రం ముందడుగు పడలేదని సుగాలి ప్రీతి తల్లి సుగాలి పార్వతి ఆరోపించారు.



## మోడీని కలవనున్న విజయ్

చెన్నై : తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ బుధవారం ఢిల్లీ పర్యటన చేయనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ప్రధాని నరేంద్ర మోడీని కలిసే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు వెల్లడించారు. బుధవారం ఉదయం సీనియర్ అధికారులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో సహా విజయ్ ఢిల్లీకి చేరుకోనున్నారు. అలాగే ఈ పర్యటనలో కాంగ్రెస్ సీనియర్ నేత సోనియాగాంధీ, రాహుల్ గాంధీని ఆయన కలవనున్నారు. విజయ్ ముఖ్యమంత్రి అయ్యాక ఇదే తొలి పర్యటన కావడం గమనార్హం.

## తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకే మహానాడు

### కార్యకర్తే అధినేత అని ప్రపంచానికి చాటి చెప్పే మహా వేదిక

- స్త్రీశక్తి నినాదంతో నవశకానికి నాంది పలికే మహానాడు
- రెండేళ్ల విజయాలను ప్రజల ముందుంచుతాం
- అభివృద్ధి విఘాత రాజకీయాలను ఎండగడతాం
- పసుపు జెండాతో రాష్ట్రం మొత్తం పండుగ వాతావరణం
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : తెలుగు ప్రజలు ఘనంగా చేసుకునే ఆత్మీయ రాజకీయ పండుగ మహానాడు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తే అధినేత అన్న మహోన్నత సిద్ధాంతాన్ని దేశానికి చాటి చెప్పిన చారిత్రాత్మక వేదిక మహానాడు అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహిళల సాధికారతకు అండగా నిలిచిందని, ఈసారి "స్త్రీశక్తి" నినాదంతో మహానాడు నిర్వహించడం గర్వకారణమన్నారు. మహిళా శక్తి, యువశక్తి, రైతు సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాలతో మహానాడు-2026 కొత్త దిశగా ముందుకు సాగుతుందని తెలిపారు.



మహిళలను రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసిన పార్టీ తెలుగుదేశమేనని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. మహిళల అభ్యున్నతే రాష్ట్రాభివృద్ధికి బలమైన పునాది అని పార్టీ ఎప్పటినుంచో నమ్ముతోందన్నారు. మహానాడు-2026 కేవలం పార్టీ సమావేశం కాదని, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్‌కు దిశానిర్దేశం చేసే చారిత్రాత్మక వేదిక అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో వేగంగా నడిపించే సంకల్పానికి ఇది తొలి మెట్టు అవుతుందని తెలిపారు.

2 – పేజీలో..

## అమెరికాతో చర్చల్లో పురోగతి వుంది !

- కానీ ఒప్పందం ఇప్పుడే కాదన్న ఇరాన్
- తొందరపడబోమన్న ట్రంప్



టెహ్రాన్, వాషింగ్టన్ : పశ్చిమాసియాలో యుద్ధాన్ని ముగించేందుకు గత కొన్ని వారాలుగా అమెరికా, ఇరాన్ ప్రతినిధుల మధ్య చర్చలు జరుగుతున్నా ఇప్పటివరకు పరిస్థితుల్లో ఎలాంటి మార్పు లేదు. అయితే తాజాగా చాలా అంశాలపై ఇరుపక్షాల మధ్య అవగాహనలు కుదిరాయని, కానీ ఒప్పందం మాత్రం వెంటనే కాదని ఇరాన్ సోమవారం పేర్కొంది. "చర్చలు జరుగుతున్న పలు అంశాలపై ఒక నిర్ధారణకు వచ్చామని చెప్పడం సరైనదే.

2 – పేజీలో..

ప్రజాభూమి
బుధవారం, మే 27, 2026


# రైతు కోసమే కొత్త విదానం

**అరటికి కోల్డ్ స్టోరేజ్ సౌకర్యం :** కృష్ణా, గోదావరి డెల్టా సహా వివిధ ప్రాంతాల్లో పంటలకు సాగునీటిపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. పంట తెగుళ్లను నియంత్రించేలా పురుగుమందుల వినియోగం ఏమేరకు రాష్ట్రంలో తగ్గించగలిగామో అంచనా వేయాలని సీఎం స్పష్టం చేశారు. రసాయన ఎరువుల వినియోగం తగ్గించి మైక్రో న్యూట్రియంట్లను పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. యుద్ధ ప్రభావం నేపథ్యంలో రసాయన ఎరువుల లభ్యత పై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని.. ఈ నేపథ్యంలో ప్రకృతి సేద్యం వైపుగా రైతుల్ని ప్రోత్సహించాలన్నారు. నేచురల్ ఫార్మింగ్ పై వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రొఫెసర్లు, విద్యార్థులు కూడా క్షేత్రస్థాయికి వెళ్లి అధ్యయనం చేసేలా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అధికారులకు సీఎం నిర్దేశించారు. వ్యవసాయ యాంత్రీకరణ పై క్లస్టర్ల వారీగా ప్రణాళికలు చేపట్టటంతో పాటు రైతు సాధికార సంస్థ ద్వారా హార్వెస్టర్లు, విత్తన యంత్రాలు, ఇతర పరికరాలు ఇచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ఫార్మర్ యాప్ ద్వారా అన్ని అంశాలనూ ఇంటిగ్రేట్ చేయాలని డ్రోన్లు, ఫార్మింగ్ యంత్రాల వినియోగం మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాయలసీమ ప్రాంతాన్ని ఉద్యాన హబ్ గా మార్చేందుకు రూ.40 వేల



కోట్లతో పూర్వోదయ పథకం అమలులో భాగంగా సాగునీటి ప్రాజెక్టులు, రహదారుల కనెక్టివిటీ, గోదాములు సహా మౌలిక సదుపాయాల నిర్మాణంతో పాటు రూ.60 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులతో అభివృద్ధి చేయనున్నట్టు సీఎం వివరించారు. తూర్పుగోదావరి జిల్లా దేవరాపల్లి సమీపంలో యడవోలు వద్ద కోకో సిటీ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. జూలై నాటికి మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ కు శంకుస్థాపన చేయనున్నట్టు సీఎం వెల్లడించారు. పశు దాణాతో పాటు సైలేజ్ ను తక్కువ వ్యయానికే అందుబాటులోకి తేవటంతో పాటు తీవ్ర ఉష్ణోగ్రత కారణంగా పౌల్ట్రీలో కోళ్లు చనిపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాయలసీమలో అరటికి కోల్డ్ స్టోరేజి సౌకర్యం కల్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు.

**బ్లూ ఎకానమీగా ఆక్వారంగం అభివృద్ధి :** పులివెందులలో సెంట్రల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబొరేటరీని పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీనికి అవసరమైన రూ.3 కోట్లను తక్షణమే విడుదల చేసి కార్యకలాపాలు ప్రారంభించాలని సీఎం నిర్దేశించారు. ఆక్వా జోన్లలో ఆక్వా సాగు చేసే రైతులకు ఇచ్చే విద్యుత్ సబ్సిడీ అంశంపైనా ముఖ్యమంత్రి కీలకమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఆక్వా రంగానికి యూనిట్‌కు రూ.1.50 చొప్పున విద్యుత్ విద్యుత్ సబ్సిడి ఇస్తున్నామని అన్నారు. ఇప్పటికే ఇచ్చిన 50 వేల కనెక్షన్లతో పాటు కొత్తగా రిజిస్ట్రేషన్లు చేసుకున్న 12,680 ఆక్వా కనెక్షన్లకూ ఈ సబ్సిడీ వర్తింప చేయాలని ఆదేశించారు. ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1,100 కోట్లు ఇస్తోందని తెలిపారు. కొత్తగా ఇచ్చే కనెక్షన్లకు కూడా రూ.188 కోట్ల అదనపు సబ్సిడీని ప్రభుత్వం భరిస్తుందని వివరించారు. రాష్ట్రంలో సాగవుతున్న 4 లక్షల ఎకరాలు ఆక్వా జోన్ పరిధిలోకి రావాలని సీఎం స్పష్టం చేశారు. ఆక్వా రంగంలో క్వాలిటీ సర్టిఫికేషన్‌తో పాటు ట్రేసబిలిటీ తీసుకురావాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని నీటి వనరుల్లోనూ చేపల పెంపకం ద్వారా స్థానిక మత్స్యకారుల ఆదాయం పెరిగేలా చూడాలన్నారు. అలాగే సముద్ర తీరంలో మత్స్యకారులకు 200 మెకనైజ్డ్ బోట్లను అందుబాటులోకి తెచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. దీని కోసం రూ.240 కోట్ల మేర వ్యయం అవుతుందని అధికారులు సీఎంకు వివరించారు. బ్లూ ఎకానమీ దిశగా ఆక్వా రంగాన్ని ప్రోత్సహిస్తామని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో రైతు బజార్లను ఆధునికంగా మార్చేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో 90 నియోజకవర్గాల్లో రైతు బజార్లను ఏర్పాటు చేసేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. డిజి రైతు బజార్ యాప్‌ను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు, సీఎస్ సాయి ప్రసాద్, వ్యవసాయ, ఉద్యాన, మత్స్యశాఖ, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖల అధికారులు, వివిధ కార్పోరేషన్ల చైర్మన్లు హాజరయ్యారు.

# అంతా పసుపు మయం



వీటిల్లో 10 ఏపీ, 4 తెలంగాణ, 1 అండమాన్‌కు సంబంధించిన తీర్మానాలు ఉంటాయి. ఇక ఉమ్మడిగా 4 తీర్మానాలతో పాటు... చివరిగా అత్యంత కీలకమైన రాజకీయ తీర్మానం ఉంటుంది.

**చర్చలు..తీర్మానాలు..కార్యాచరణ :** రెండు రోజుల మహానాడులో ఏయే అంశాలపై తీర్మానాలు ప్రవేశపెట్టాలనే దానిపై పార్టీలో ఇప్పటికే కసరత్తు జరిగింది. ఈ ఏడాది చేపట్టనున్న మహానాడును స్త్రీ శక్తి థీమ్ తో నిర్వహించాలని ఇప్పటికే నిర్ణయించుకున్న క్రమంలో మహానాడు వేదికగా జరగబోయే ప్రసంగాలు మహిళ శక్తి కేంద్రీకృతంగా ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. వివిధ అంశాలపై చర్చించడం... తీర్మానాలు చేయడం.. ఆయా అంశాలకు సంబంధించి కార్యాచరణ సిద్ధం చేయడం అనే దిశగా రెండు రోజుల మహానాడు జరగనుంది. ఇదే సమయంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 2 ఏళ్లు పూర్తి కావస్తున్నందున్న.. వచ్చే ఎన్నికలకు రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకునే దిశగా టీడీపీ అధినాయకత్వం మహానాడు వేదికగా దిశా నిర్దేశం చేసే సూచనలున్నాయి. దీంతోపాటు స్థానిక సంస్థల ఎన్నికలకు శ్రేణులను సమాయత్తం చేయనున్నారు. మహానాడు తొలి రోజున టీడీపీ జాతీయ అధ్యక్షులు సీఎం చంద్రబాబు ఉదయం 09.00 గంటలకు పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్తారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించి ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తారు. పార్టీ కోసం ప్రాణాలర్పించిన వారికి నివాళులర్పిస్తారు. అనంతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ప్రారంభ ఉపన్యాసంతో కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ఆ తర్వాత పార్టీ పద్దుల వివరాలను వివరిస్తారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగిస్తారు. స్త్రీశక్తి, కార్యకర్తే అధినేత, పేదల సేవలో వంటి అంశాలపై నేతల ప్రసంగిస్తారు. వీటిల్లో భాగంగా వివిధ తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదిస్తారు. సాయంత్రం 06.00 గంటలకు మొదటి రోజు కార్యక్రమం ముగుస్తుంది. ఇక రెండవ రోజు 28వ తేదీన ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని నివాళులర్పిస్తారు. తెలుగుజాతి విశ్వఖ్యాతి, గతంలో పార్టీ చేసిన పోరాటాలు, అన్నదాతకు అండగా, రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందించే సాయం, నా దేశం... నా బాధ్యత, ఆధ్యాత్మికాంధ్ర, మౌళిక సదుపాయల కల్పన, శాంతిభద్రతలు, విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం, సంపద సృష్టి వంటి అంశాలపై చర్చించి.. తీర్మానాలను ఆమోదిస్తారు. ఇక చివరిలో రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెడతారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముగింపు ఉపన్యాసంతో రెండు రోజుల మహానాడు ముగుస్తుంది.

**2026 మహానాడు ప్రత్యేకతలు :** మంత్రి నారా లోకేష్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు తీసుకున్న తర్వాత జరుగుతోన్న తొలి మహానాడు ఇదే. ఈ నేపథ్యంలో నారా లోకేష్ ఏం ప్రసంగిస్తారు.. ఎలాంటి దిశా నిర్దేశం చేస్తారనే ఆసక్తి అందరిలోనూ కన్పిస్తోంది. ఇక గతానికి భిన్నంగా 2026 మహానాడును నిర్వహిస్తున్నారు. ఇటు ఫిజికల్‌గా.. అటు వర్చువల్ పద్ధతిలో మహానాడు జరగనుంది. ముందుగా నెల్లూరులో మహానాడు చేపట్టాలని భావించినా... పశ్చిమాసియా దేశాల్లో యుద్ధం నేపథ్యంలో దేశంలో ఇంధన పొదుపు చర్యలు పాటించాలని ప్రధాని మోదీ పిలుపునివ్వడంతో నెల్లూరులో మహానాడు చేపట్టాలన్న నిర్ణయంలో మార్పు జరిగింది. మోదీ పిలుపునకు మద్ధతుగా ఇంధన పొదుపు విధానాలను పాటిస్తూ మహానాడు నిర్వహించనున్నారు. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులతోపాటు.. జాతీయ, రాష్ట్ర కార్యావర్గాలకు చెందిన సభ్యులు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఫిజికల్‌గా మహానాడులో పాల్గొంటారు. ఈ కమిటీల్లో లేని మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీకి చెందిన ముఖ్య నేతలంతా వారి వారి ప్రాంతాల నుంచి వర్చువల్ పద్ధతిలో మహానాడులో పాల్గొంటారు. వర్చువల్ పద్ధతిలో క్లస్టర్ల వారీగా మహానాడు నిర్వహణ కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. 1,800కు పైగా క్లస్టర్లల్లో భారీ స్క్రీన్లు ఏర్పాటు చేసి అక్కడ కూడా పండుగ వాతావరణంలో మహానాడను నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు.

# సుగాలి ప్రీతి కేసును రాజకీయం కోసం వాడుకున్నావు

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పదే పదే సుగాలి ప్రీతి కేసు గురించి మాట్లాడి నాటి వైయస్సార్సీపీ ప్రభుత్వంపై మీద ఆరోపణలు చేసిన పవన్ కళ్యాణ్, అధికారంలోకి వచ్చాక రెండేళ్లుగా కనీసం తమను పట్టించుకోవడం మానేశారని ఆమె ఆక్షేపించారు. అధికారంలోకి వచ్చాక మొదటిగా సుగాలి ప్రీతి కేసును దర్యాప్తు చేయిస్తామని చెప్పిన పవన్ కళ్యాణ్, డిప్యూటీ సీఎం అయ్యాక వెళ్లి కలిస్తే సాక్ష్యాధారాలన్నీ తారుమారయ్యాయని, డీఎన్ఏ రిపోర్టులు మారిపోయాయని మాటమార్చాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసు విషయంలోనే 2019కి ముందే ఆయన్ను కలిసి ముద్దాయిలు టీడీపీ వారేనని చెప్పినప్పుడు, అండగా ఉండి న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన పెద్ద మనిషి అధికారంలోకి వచ్చాక తామెవరో కూడా తెలియనట్టు వ్యవహరిస్తున్నాడని వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన సుగాలి పార్వతి ఆవేదన చెందారు.

ప్రెస్‌మీట్‌లో సుగాలి పార్వతి ఇంకా ఏం మాట్లాడారంటే...''

**పవన్‌కళ్యాణ్ పచ్చి స్వార్థం:** వైయస్సార్సీపీ ప్రభుత్వాన్ని నిందించడం ద్వారా రాజకీయ లబ్ధి పొందడానికే సుగాలి ప్రీతి కేసును పవన్ కళ్యాణ్ వాడుకున్నాడని అర్థమైంది. వెయస్సార్సీపీ ప్రభుత్వాన్ని నిలదీసిన దానిలో పదో శాతమైనా సీఎం చంద్రబాబుని నిలదీసి ఉంటే ఈపాటికే కేసు దర్యాప్తు కొలిక్కి వచ్చేది. ఈ కేసును పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తుంటే, జనసేన నాయకులు, కార్యకర్తలతో తనపై దాడులు చేయించారు.



జనసేన నాయకుడు గాదె వెంకటేశ్వరరావుని పురమాయించి తన వైకల్యాన్ని, కులాన్ని అవమానించేలా మాట్లాడించారు. పవన్‌కళ్యాణ్‌ను కలిసినప్పుడు కూడా ఇదే వైకల్యం, అదే రెడ్డి కులం ఉన్నాయని అన్నారు. మరి అవన్నీ తెలిసి కూడా అప్పుడెందుకు మాట్లాడలేదు? ఇచ్చిన హామీకి కట్టుబడడం అంటే ఇదేనా?. నా కూతురు దూరమైందన్న బాధ కన్నా కూటమి ప్రభుత్వం చేస్తున్న అవమానాలే మమ్మల్ని మరింత కుంగదీస్తున్నాయి. ప్రధాని మోదీతో మాట్లాడి సుగాలి ప్రీతి కేసును సీబీఐకి అప్పగిస్తామన్న హామీ పవన్‌కళ్యాణ్‌కు గుర్తుకు లేదా? సుగాలి ప్రీతి కేసును అడ్డం పెట్టుకునే పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యాడు.

మాకు ఏదైనా న్యాయం జరిగిందీ అంటే, అది వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలోనే. మేము కోరిన వెంటనే అడిషనల్ ఎస్పీ రమాదేవి నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేసి అత్యాచారం జరిగిందనే విషయాన్ని నిర్ధారించారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ విషయాన్ని మరుగున పడేసేందుకు ప్రయత్నించడం బాధాకరం. ఇప్పటికైనా పవన్‌కళ్యాణ్ తక్షణం స్పందించి నా బిడ్డ కేసు దర్యాప్తు చేయించి, నిందితులను శిక్షించాలి. లేదంటే రాజకీయ లబ్ధి కోసమే నా కూతురు కేసు వాడుకున్నానని బహిరంగంగా చెప్పాలి. ముద్దాయిలను కాపాడటానికి నాది రెడ్డి కులమంటూ కుల ప్రస్తావన తీసుకొస్తున్నారు.

నా కుమార్తె మృతికి న్యాయం చేయాలనే డిమాండ్‌తో 2025 లో వీల్ ఛైర్ యాత్రకు సిద్ధమైతే 300 మంది పోలీసులతో నిర్బంధించి చిత్రహింసలకు గురి చేశారు. ఏ తప్పూ చేయకపోతే ప్రభుత్వం ఎందుకంతగా భయపడుతోంది? ఇప్పుడైనా నా వీల్ ఛైర్ యాత్రకు అనుమతివ్వాలి. ఎస్సీ, ఎస్టీ యాక్టు ప్రకారం మాకు రావాల్సిన బెనిఫిట్స్‌ని కూటమి ప్రభుత్వం ఆపేసిందని తెలుసుకున్న జగన్ చాలా బాధ పడ్డారు. అవన్నీ సాధించడంతో పాటు కుటుంబానికి న్యాయం జరిగే దాకా పార్టీ లీగల్ సెల్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చార''ని సుగాలి పార్వతి అన్నారు.

# సంపాదకీయం

## చాపకింద నీరులా ఎబోలా వ్యాప్తి !

ఎబోలా వణికిస్తోంది. కరోనా అంత వేగంగా కాకపోయినా మెల్లగా చాపకింద నీరులా విస్తరిస్తోంది. దీంతో ఇప్పుడు ప్రపంచ దేశాలకు కొత్త తలనొప్పి ప్రారంభం అయ్యింది. ఆఫ్రికా దేశాల నుంచి ఇతర దేశాలకు విస్తరించకుండా కట్టుదిట్టమైన చర్యలకు ఉపక్రమించారు. ఇప్పటికే ప్రపంచ దేశాలు అప్రమత్తం అయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా అన్ని దేశాలకు హెచ్చరికలు జారీచేసింది. కేవలం వారాల వ్యవధిలోనే మూడు దేశాలకు పాకిన ఎబోలా వందల మందికి సోకింది. భౌగోళికంగా కూడా ఈ వ్యాధి వ్యాపించిన ప్రదేశంలో కట్టడి చేయడం చాలా కష్టమని అంతర్జాతీయ ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మనుషులకు సోకే నాలుగు రకాల ఎబోలా వైరస్‌ల్లో బుండిబుగ్యో ఒకటి. దీనిని ఉగాండాలోని ఓ పర్వత ప్రాంతంలో తొలిసారి కనుగొన్నారు. గతంలో రెండుసార్లు మాత్రమే వ్యాపించడంతో అధికారులు పెద్దగా దృష్టిపెట్టలేదు. ఫలితంగా తాజాగా వ్యాపించిన ప్రదేశంలోని ల్యాబ్ పరీక్షల్లో దీనిని గుర్తించే సౌకర్యం లేకపోవడంతో.. గుర్తించేందుకు జాప్యం జరిగింది. మొదటి దీనిని గుర్తించేందుకు నమూనాను వేల మైళ్ల దూరంలో ఉన్న గవర్నమెంట్ రీసెర్చి ల్యాబ్‌కు పంపాల్సి వచ్చింది. ఈశాన్య కాంగోలోని యుద్ధ ప్రభావిత ప్రాంతమైన ఉగాండా సరిహద్దుల్లో తొలి ఎబోలా కేసు నమోదైంది. అక్కడ ఒక హెల్త్ వర్కర్ వాంతులు, జ్వరంతో చికిత్స తీసుకొని కొన్ని రోజుల్లోనే మరణించారు. ఆ తర్వాత ఆ మృతదేహాన్ని అంత్యక్రియల కోసం ఇంటికి తరలించారు. దానిని తాకిన చాలా మందికి కొన్నాళ్లకే ఎబోలా లక్షణాలు బయటపడ్డాయి. వైరస్ సోకిన వారికి కొన్ని వారాలపాటు వ్యాధి లక్షణాలు బయటపడకపోవడంతో ఎక్కువ మందికి సోకే అవకాశం కలుగుతోంది. వ్యాధి వ్యాపించిన ప్రదేశం కాంగోలో ప్రధాన మైనింగ్ కేంద్రం కావడంతో జనాభా రద్దీ అధికంగా ఉంటుంది. దీంతో 2018లో ఎబోలా వ్యాపించిన సమయంలో దానిని కట్టడి చేయడానికి ఏకంగా రెండేళ్ల సమయం పట్టింది.ఎబోలాలో జైర్ అనే స్ట్రెయిన్ అత్యంత వేగంగా వ్యాపిస్తుంది. దీంతో పోలిస్తే బుండిబుగ్యో ఎబోలా వైరస్ కొంచెం నెమ్మదిగానే తన సంఖ్యను పెంచుతుందని పరిశోధనలు చెబు తున్నాయి. పశ్చిమాఫ్రికా ప్రాంతంలో 2014లో 11,300 మంది ప్రాణాలు తీసింది జైర్ వేరియంట్. ఇది చరిత్రలోనే అతిపెద్ద ఎబోలా వ్యాప్తి. దీంతో పోలిస్తే బుండిబుగ్యో వేరియంట్ సోకిన వారిలో 30? మంది మాత్రమే ప్రాణాలు కోల్పోయారు. కాకపోతే దీనికి ఇప్పటి వరకు ఎలాంటి వ్యాక్సిన్, చికిత్స లేకపోవడం ఇబ్బందికరంగా మారింది.ఈశాన్య కాంగోలోని ఇటూరి ప్రావిన్స్‌లో ఎబోలా వేగంగా వ్యాపిస్తోంది. రోజు రోజుకూ మృతులసంఖ్య పెరుగుతుండటంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ బుండిబుగ్యో ఎబోలాను అంతర్జాతీయ స్థాయిలో ఆందోళనకరమైన పబ్లిక్ హెల్త్ ఎమ్జన్గ÷న్సీగా ప్రకటించింది. ప్రస్తుతం కాంగో, ఉగాండ, దక్షిణ సూడాన్‌లలో వ్యాప్తి తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. మరోవైపు భారత ప్రభుత్వం కూడా బుండిబుగ్యో ఎబోలాపై అప్రమత్తమైంది. ప్రజలు అత్యవసరమైతే తప్ప కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాలకు ప్రయాణించవద్దని హెల్త్ అడ్వైజరీ జారీ చేసింది. ఇపపటివరకు కాంగోలో మొత్తం 867 మందికి ఈ వ్యాధి వ్యాపించగా.. 204 మరణాలు నమోదయ్యాయి. ఎబోలా ఎఫెక్ట్ భారత్‌పైనా పడింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో ఈ నెలాఖరులో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరగాల్సిన నాల్గవ 'ఇండియా-ఆఫ్రికా ఫోరమ్ సమ్మిట్' వాయిదా పడింది. ఆఫ్రికా ఖండంలోని కొన్ని దేశాల్లో ప్రస్తుతం కలకలం రేపుతున్న ఎబోలా వైరస్ వ్యాప్తి దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు భారత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. మరోవైపు ముందస్తు జాగ్రత్తగా కేంద్ర ఆరోగ్య శాఖ దేశవ్యాప్తంగా అప్రమత్తత ప్రకటించింది. ముందుగా నిర్దేశిరచిన షెడ్యూల్ ప్రకారం 4వ ఇండియా-ఆఫ్రికా ఫోరమ్ సమ్మిట్ మే 28 నుంచి మే 31 వరకు న్యూఢిల్లీలో జరగాల్సి ఉంది. ఈ క్లిష్ట సమయంలో ఆఫ్రికా దేశాలకు భారత్ తన పూర్తి సంఘీభావాన్ని తెలియజేసిందని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. 'ఆఫ్రికా సీడీసీ' నేతృత్వంలో జరుగుతున్న ప్రజారోగ్య సన్నద్ధత, అత్యవసర పరిస్థితుల నియంత్రణ ప్రయత్నాలకు భారత్ తన వంతు సాంకేతిక, వైద్య సహకారాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. ఎబోలా వ్యాప్తి నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య సేవల డైరెక్టరేట్ జనరల్ అంతర్జాతీయ ప్రయాణికులకు కీలకమైన హెల్త్ అడ్వైజరీ జారీ చేసింది. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చే వారు లేదా ఆయా దేశాల మీదుగా ప్రయాణించి భారత్‌కు వచ్చే వారు ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్‌కు ముందే తమ ఆరోగ్య పరిస్థితిని అధికారులకు నివేదించాలని ఆదేశించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 'హై-రిస్క్'గా వర్గీకరించిన డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, సౌత్ సూడాన్ దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై ప్రత్యేక నిఘా ఉంచనున్నారు. ఎబోలా లక్షణాలు ఉన్నా లేదా బాధితులతో పరిచయం ఉన్నా ప్రయాణికులు స్వచ్ఛందంగా విమానాశ్రయ ఆరోగ్య అధికారులకు తెలపాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి భారతదేశంలో ఎక్కడా ఒక్క ఎబోలా కేసు కూడా నమోదు కాలేదని అధికారిక వర్గాలు స్పష్టం చేశాయి. డబ్ల్యూహెచ్ఓ సూచనల ప్రకారం ప్రభుత్వం అన్ని ముందస్తు నివారణ చర్యలను తీసుకుంటోంది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఎబోలా నివారణకు అవసరమైన సన్నద్ధతతో ఉండాలని కేంద్రం ఆదేశం చింది. 'ప్రభుత్వం పూర్తి అప్రమత్తంగా ఉంది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం.. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ విషయంలో అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మండని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.

## "స్త్రీ శక్తి" నినాదం

పొదుపు చర్యల్లో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టితో మహానాడును హైబ్రిడ్ రూపంలో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.

మంత్రి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత జరుగుతున్న తొలి మహానాడు ఇదేనని తెలిపారు. మొదట మహానాడును నెల్లూరులో నిర్వహించాలని భావించినప్పటికీ, ఈసారి మరింత వైభవంగా క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్నామని చెప్పారు. లోకేష్ నాయకత్వంలో పార్టీకి అనేక విప్లవాత్మక మార్పులు వచ్చాయని, టెక్నాలజీని వినియోగించి గ్రామ, నియోజకవర్గ స్థాయిలో కూడా నాయకులు, కార్యకర్తలు ప్రత్యక్షంగా మహానాడును వీక్షించేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో సుమారు ఐదు వేల మంది కార్యకర్తలు, నాయకులు పాల్గొంటూ మహానాడును వీక్షిస్తున్నారని వెల్లడించారు. పొదుపు చర్యలతో పాటు పార్టీకి కొత్త దిశను చూపించే విధంగా మహానాడు నిర్వహిస్తున్నామని, నవశకానికి నాంది పలికే తొలి అడుగుగా ఈ మహానాడు నిలుస్తుందని హోంమంత్రి పేర్కొన్నారు. ఈసారి "స్త్రీ శక్తి" నినాదంతో పాటు యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనే ప్రధాన లక్ష్యంగా మహానాడు కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు.

## గోదావరి నదిలో కలుషిత వ్యర్థాలు

కలుషిత నీటి నమూనాలను సేకరించి పరీక్షలకు పంపాలని అధికారులను ఆదేశించారు. వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలని, ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. గోదావరి కాలుష్య నివారణకు టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నట్టు పవన్ ఇప్పటికే ప్రకటించారు. డిప్యూటి సిఎంతోపాటు మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్, స్థానిక ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తదితరులు ఉన్నారు.

## కీలక ఖనిజాలు తవ్వకాలపై భారత్



ఎన్నో సవాళ్లు, అదే సమయంలో ఎన్నో అవకాశాలు ఉన్న ఈ ప్రపంచంలో భారత్ -- అమెరికాల మధ్య ఉన్న సహకారం ఎంత సన్నిహితంగా ఉందో చెప్పడానికి ఇది మరో నిదర్శనం అని ఆయన అన్నారు. ఇక మార్క్ మాట్లాడుతూ.. రూబియో అమెరికా -- భారతదేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యం.. అది ఇరు దేశాల జాతీయ ప్రయోజనాలకు ముఖ్యమైనదని ఆయన అన్నారు. మన ఆవిష్కరణ ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైన కీలక ఖనిజాలు, సరఫరా గొలుసులకు ఇది దీర్ఘకాలిక విశ్వసనీయతనిస్తుంది. ఈ ఒప్పందంలో ఇరు దేశాలు వ్యూహాత్మక ప్రయోజనాలు ఉన్నాయి. క్రిటికల్ మినరల్స్ ఫోరమ్‌లో ఫిబ్రవరి 4వ తేదీన భారత్ చేరినప్పుడే ఈ ఒప్పందానికి పునాది పడిందది' అని రూబియో తెలిపారు.

# తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకే మహానాడు

రాష్ట్ర యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం, పెట్టుబడులు తీసుకురావడం, పారిశ్రామికాభివృద్ధి వేగవంతం చేయడం మహానాడు ప్రధాన ధ్యేయాల్లో ఒకటన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ విజయాలను మహానాడు వేదికగా ప్రజల ముందుంచుతామని మంత్రి తెలిపారు. అలాగే రాబోయే మూడేళ్లలో రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం అనుసరించే దశ, దిశను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వివరిస్తారని చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే ప్రభుత్వం పనిచేస్తోందనే స్పష్టమైన సంకేతాన్ని మహానాడు ద్వారా రాష్ట్రానికి అందిస్తామని పేర్కొన్నారు. రైతులు, మహిళలు, యువత, కార్మికులు సహా అన్ని వర్గాలకు ప్రభుత్వం ఏం చేయబోతుందనే దానిపై స్పష్టమైన కార్యాచరణను వెల్లడిస్తామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే గొడ్డలి పార్టీ



విధ్వంసక రాజకీయాలను మహానాడు వేదికగా ప్రజాక్షేత్రంలో ఎండగడతామని మంత్రి ఘాటుగా విమర్శించారు. అభివృద్ధిని అడ్డుకోవడం, పెట్టుబడులను తరిమేయడం, యువత భవిష్యత్తును చీకటిలో నెట్టడం గత పాలకుల అసలు స్వరూపమని మండిపడ్డారు. మహానాడు-2026ను మహోత్సవంలా నిర్వహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు అపార ఉత్సాహంతో సిద్ధమయ్యారని మంత్రి తెలిపారు. ఇప్పటికే గ్రామగ్రామాన పసుపు జెండా రెపరెపలాడుతోందని చెప్పారు. రేపు ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ కేంద్రాలకు వేలాదిగా తరలివచ్చి మహానాడును విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు మంత్రి అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. మహానాడు అంటే కేవలం సభ కాదు... అది తెలుగు జాతి గర్వం... కార్యకర్త ఆత్మవిశ్వాసం... భవిష్యత్ ఆంధ్రప్రదేశ్‌కు బంగారు బాట వేసే మహాసంకల్పం అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## అమెరికాతో చర్చల్లో పురోగతి వుంది !

అయితే అంత మాత్రాన వెంటనే ఒప్పందంపై సంతకాలు జరుగుతాయని అర్థం కాదు, ఎవరూ కూడా అలా చెప్పలేరు.'' అని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బాగ్చి పత్రికా సమావేశంలో తెలిపారు. అమెరికా పదే పదే పరస్పర విరుద్ధంగా మాట్లాడుతోందని, తన వైఖరులను మారుస్తూ వస్తోందని ఆయన విమర్శించారు.

**ఒప్పందంపై తొందరపడం : ట్రంప్ :** ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదుర్చుకునే విషయంలో తొందరపడబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. కీలక అంశాలపై అభిప్రాయబేధాలు కొనసాగుతున్నాయని ఆయన సంకేతం ఇచ్చారు. ఇరాన్‌తో జరుపుతున్న చర్చలను గట్టిగా సమర్థించుకుంటూ 2015లో అప్పటి అమెరికా అధ్యక్షుడు బారక్ ఒబామా హయాంలో టెహ్రాన్‌తో కుదిరిన అణు ఒప్పందానికి, ప్రస్తుతం చర్చలలో ఉన్న ఒప్పందానికి మౌలికంగా తేడా ఉన్నదని తెలిపారు. ఈ మేరకు ఆయన తన సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో సుదీర్ఘ ప్రకటనను పోస్ట్ చేశారు. గతంలో అమెరికా అనేక దారుణమైన ఒప్పందాలు కుదుర్చుకున్నదని, ఒబామా పాలనలో కుదిరింది వాటిలో ఒకటని విమర్శించారు. ఆ ఒప్పందం ద్వారా అణ్వాయుధాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఇరాన్‌కు దారి దొరికిందని అన్నారు. లాంఛనప్రాయమైన ఒప్పందం కుదిరే వరకూ, దానిని ధృవీకరించే వరకూ, దానిపై సంతకం చేసే వరకూ హార్ముజ్ జలసంధిలో ఇరాన్ నౌకల దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ స్పష్టం చేశారు. ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇరు పక్షాలు కొంత సమయం తీసుకోవాలని తెలిపారు. వ్యూహాత్మక హార్ముజ్ జలసంధిని తిరిగి తెరిచేందుకు వీలుగా ఇరాన్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకోబోతున్నామని, దానిపై విస్తృత చర్చలు జరుగుతున్నాయని ట్రంప్ శనివారమే ఓ ప్రకటన చేసిన విషయం తెలిసిందే.



# రెవెన్యూ, సర్వే అధికారులు సమన్వయంతో పనిచేయాలి



**సీసీఎల్ఏ కమిషనర్ జి. జయలక్ష్మి సమీక్ష**
**కలెక్టరేట్ నుండి పాల్గొన్న కలెక్టర్ డీకే బాలాజి, జేసీ నవీన్**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

భూ పరిపాలన రంగంలో అత్యంత కీలకమైన అంశాలపై రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) జి. జయలక్ష్మి మంగళవారం జిల్లా కలెక్టర్లతో ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. కలెక్టరేట్ లోని తన ఛాంబర్ నుంచి కలెక్టర్ డీకే బాలాజి ఈ సమీక్షలో పాల్గొని జిల్లా ప్రగతిని వివరించారు.సమీక్షలోని ముఖ్యాంశాలు ఇవేభూ రీ సర్వే, మ్యుటేషన్లు, కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ సకాలంలో జరగాలి.ఓటర్ల జాబితా సవరణ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి.సమన్వయం: క్షేత్రస్థాయిలో కీలకమైన వీఆర్వోలు (VRO), గ్రామ సర్వేయర్లను సమన్వయం చేసుకుంటూ పనుల్లో వేగం పెంచాలి.ప్రజా సంతృప్తి: రీ సర్వే సేవల పట్ల ప్రజల్లో పూర్తి సానుకూల దృక్పథం ఏర్పడేలా యంత్రాంగం పనిచేయాలి.ఈ కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్‌తో పాటు బందరు ఆర్డీఓ సాంబశివరావు, సర్వే ఏడీ లక్ష్మణరావు, కలెక్టరేట్ ఏవో రాధిక తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాల రాజకీయాలు మానుకో

## పేర్ని నానికి గోపు సత్యనారాయణ ఘాటు కౌంటర్



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

రాజకీయాల్లో మాట్లాడే ముందు కనీసం గతాన్ని గుర్తు చేసుకోవాలని వైసిపి నాయకుడు పేర్ని నానికి కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ హితవు పలికారు. మంగళవారం మచిలీపట్నంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేర్ని నాని వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ఈ సమావేశంలో టిడిపి అధికార ప్రతినిధి మురళి కృష్ణ పాల్గొన్నారు.గోపు సత్యనారాయణ మాట్లాడిన ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే..పదవిలో ఉండి బందరుకు ఏం చేశావ్?పదవిలో ఉన్నప్పుడు బందరు ప్రజలకు ఏం చేశావో చెప్పకుండా, ఇప్పుడు అబద్ధాల ప్రచారంతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నావు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు.విధ్వంసాల సంస్కృతి ఎవరిది?గొడ్డలి పార్టీ అని మాట్లాడే ముందు, నీ నాయకుడి పాలనలో జరిగిన అరాచకాలు, విధ్వంసాలు, ప్రజలపై జరిగిన దాడులు గుర్తు తెచ్చుకో.రాష్ట్రాన్ని భయభ్రాంతులకు గురి చేసిన రాజకీయ సంస్కృతి ఎవరిదో ప్రజలకు బాగా తెలుసు.చంద్రబాబును విమర్శించే అర్హత లేదుమాట మీద నిలకడ గురించి చంద్రబాబును విమర్శించే అర్హత వైసిపి నాయకులకు లేదు.రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాలు, సంక్షేమం కోసం చంద్రబాబు నిరంతరం కృషి చేశారు.రాష్ట్ర ప్రయోజనాల కోసం అవసరమైనప్పుడు రాజకీయ నిర్ణయాలు తీసుకోవడం దూరదృష్టి అవుతుంది తప్ప, అది అవకాశవాదం కాదు.మద్య నిషేధం, సీపీఎస్ రద్దు ఏమైంది?మేనిఫెస్టో గురించి మాట్లాడే ముందు, వైసిపి హామీల్లో ఎన్ని అమలు చేశారో చెప్పాలి. పూర్తి మద్య నిషేధం, ఉద్యోగాల కల్పన, సీపీఎస్ రద్దు వంటి హామీల పరిస్థితి ఏంటి? ప్రజలను మోసం చేసింది ఎవరో రాష్ట్రమంతటికీ తెలుసు.జగన్ పై భయం ఉంటే ఆ తీర్పు వస్తుందా?జగన్ పై భయం అంటున్నారు.. భయమే ఉంటే ప్రజలు 2024 ఎన్నికల్లో కూటమికి అంత భారీ తీర్పు ఇచ్చేవారా?వైసిపి అహంకారానికి ప్రజలే ఎన్నికల్లో సరైన సమాధానం చెప్పారు.నిరాధార ఆరోపణలు మానుకోబందరు ఎమ్మెల్యేపై నిరాధార ఆరోపణలు చేసి రాజకీయ మైలేజ్ పొందాలని చూడటం మానుకోవాలి.ఎవరిపై ఆరోపణలు చేసినా ఆధారాలు చూపాలి. చట్టం తన పని తాను చేసుకుపోతుంది.వ్యక్తిగత కక్షలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు ఇక సాగవు.ఇకనైనా బాధ్యతగా మాట్లాడుపేర్ని నాని.. ప్రజలు ఇప్పుడు చాలా తెలివిగా ఉన్నారని నువ్వు చెప్పిందే నిజం. అందుకే మీ అబద్ధాలు, ద్వంద్వ వైఖరి, మభ్యపెట్టే రాజకీయాలను తిరస్కరించి, ప్రజలు అభివృద్ధి మరియు మంచి పరిపాలన వైపు నిలబడ్డారు. ఇకనైనా బాధ్యతాయుతంగా మాట్లాడటం నేర్చుకో అని గోపు సత్యనారాయణ హెచ్చరించారు.

# మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో ఘోరం వైద్యుల నిర్లక్ష్యంతో బాలింత మృతి

**ఐసీయూలో ఉంచకుండా జనరల్ వార్డుకు షిఫ్ట్ చేశారని భర్త కన్నీరు**
**ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత.. రంగంలోకి భారీగా పోలీసులు, ఆంక్షలు విధింపు**
**బాధితులకు మద్దతుగా వైఎస్ఆర్సిపి సమన్వయకర్త పేర్ని కిట్టు ఆందోళన**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఓ గర్భిణీ (బాలింత) ప్రాణాలు కోల్పోయిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సకాలంలో సరైన వైద్యం అందించకపోవడం వల్లే తన భార్య మరణించిందని మృతురాలి భర్త, బంధువులు ఆసుపత్రి ఎదుట తీవ్ర ఆందోళనకు దిగారు.జనరల్ వార్డుకు షిఫ్ట్ చేయడమే శాపమైందిబాధిత భర్త తెలిపిన వివరాల ప్రకారం... కాన్పు నిమిత్తం తన భార్యను మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యులు ఆమెకు సిజేరియన్ (ఆపరేషన్) చేశారు. అయితే, ఆపరేషన్ ముగిసిన తర్వాత ఆమెను అత్యవసర విభాగం (ఐసీయూ)లో ఉంచి పర్యవేక్షించాల్సి ఉండగా, వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా జనరల్ వార్డుకు షిఫ్ట్ చేశారు. అక్కడ ఆమెకు కనీస వైద్య సేవలు కూడా అందించలేదని, కళ్లముందే భార్య పరిస్థితి విషమించినా ఎవరూ పట్టించుకోలేదని భర్త కన్నీరుమున్నీరయ్యాడు. వైద్యుల నిర్లక్ష్యమే తన భార్యను బలితీసుకుందని ఆవేదన వ్యక్తం చేశాడు.పోలీసుల మోహరింపు.. ఆంక్షల వలయంబాలింత మృతి చెందడంతో ఆగ్రహించిన బంధువులు ఆసుపత్రి వద్ద పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, బాధితుల ఆందోళనను అణిచివేసేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. భారీగా పోలీస్ సిబ్బంది ఆసుపత్రి పరిసర ప్రాంతాలకు చేరుకుని గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆసుపత్రి ఆవరణలో ఆంక్షలు విధించి, లోపలికి ఎవరినీ వెళ్లకుండా అడ్డుకునే ప్రయత్నం చేయడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.పోలీసులను ఎదిరించి లోపలికి వెళ్లిన పేర్ని కిట్టుబాధిత కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు మచిలీపట్నం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త పేర్ని కిట్టు ఆసుపత్రికి చేరుకున్నారు. ఈ ఘటనపై సర్వజన ఆస్పత్రి వైద్యాధికారులను వివరాలు అడిగేందుకు లోపలికి వెళ్తున్న పేర్ని కిట్టును పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులకు, వైఎస్ఆర్సిపి నాయకులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. మృతురాలి బంధువులు సైతం పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనను ఉధృతం చేయడంతో, ఎట్టకేలకు పోలీసులు వెనక్కి తగ్గి పేర్ని కిట్టును ఆసుపత్రి లోపలికి అనుమతించారు.అధికారులు వచ్చేవరకు కదిలేది లేదువైద్యుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలైపోయింది. సర్వజన ఆస్పత్రి ఉన్నతాధికారులు (వైద్యాధికారులు) స్వయంగా ఇక్కడికి వచ్చి సమాధానం చెప్పే వరకు, బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు ఆందోళన విరమించేది లేదు అని మృతురాలి బంధువులు భీష్మించుకు కూర్చున్నారు. ఈ ఘటనతో మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాల్లో తీవ్ర ఉద్రిక్త వాతావరణం కొనసాగుతోంది.




# అక్షరాంధ్ర వెలుగుబాటలో మరో అడుగు..



**- జులై 21 నుంచి మార్చి 15 వరకు మలి దశ కార్యక్రమం**
**- సమష్టి కృషితో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం**
**- జిల్లా, మండలం, మునిసిపల్ స్థాయి కమిటీలు నిబద్ధతతో కృషిచేయాలి**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి వెలుగుబాట అయిన అక్షరాంధ్ర కార్యక్ర మం జిల్లాలో విజయవంతంగా అమలవుతోందని.. 2027 నాటికి ఎన్టీఆర్ జిల్లాను సంపూర్ణ అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో రెండో దశ కార్యక్రమం కింద ఈ ఏడాది జులై 21 నుంచి 2027, మార్చి 15 వరకు తరగతులు జరుగుతాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం అక్షరాంధ్ర రెండో దశ కార్యక్రమంపై వయోజన విద్య, పంచాయతీరాజ్, మునిసిపల్, విద్య, డ్వామా, సెర్ప్, మహిళా శిశు సంక్షేమం తదితర శాఖల అధికారులతో నగరంలోని వీఎంసీ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భం గా ఆయన మాట్లాడుతూ అక్షరాస్యత ఉద్యమంలో రాష్ట్రంలో తొలి అయిదు జిల్లాల్లో ఎన్టీఆర్ జిల్లా స్థానం సంపాదించిందని.. వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి సంబంధించి అక్షరాస్యత లక్ష్యాలను చేరుకునేందుకు సరైన ప్రణాళికతో పనిచేసినట్లు తెలిపారు. జిల్లాకు సంబంధించి 3.20 లక్షల మంది నిరక్షరాస్యుల్లో ఇప్పటికే దాదాపు లక్ష మంది అక్షరాస్యులయ్యారని తెలిపారు. ఇప్పుడు 2026-27కు సంబంధించి 87,477 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే రెండో దశ బృహత్తర కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. వయోజనులైన నిరక్షరాస్యులను స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల ద్వారా గుర్తించడం జరిగిందని, వీరందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్ది జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషిచేయాలన్నారు. నిరక్షరాస్యులైన వయోజనులు, వలంటీర్ టీచర్ల రిజిస్ట్రేషన్, యాప్‌లో అప్‌లోడింగ్, జిల్లాస్థాయి, మండలస్థాయి శిక్షణ కార్యక్రమాల అనంతరం 100 గంటల పాటు జరిగే తరగతులు ప్రారంభమవుతాయన్నారు. ఈ తరగతుల్లో ఫంక్షనల్ లిటరసీతో పాటు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యతలో కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుం దన్నారు. ఆడియో విజువల్స్, క్లాస్‌రూమ్ బోధన, ప్రాక్టీస్ వర్క్‌కు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. మార్చి నెలలో వారికి అసెస్‌మెంట్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. సమన్వయ శాఖల అధికారులు, జిల్లా, మండల, మునిసిపల్ స్థాయి కమిటీలు నిబద్ధతతో పనిచేసి కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.సమావేశంలో జిల్లా వయోజన విద్య నోడల్ అధికా రి జి.ప్రసాదరావు, డీఈవో ఎల్.చంద్రకళ, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డీపీవో పి.లావణ్య కుమారి, ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం, డ్వామా పీడీ ఎ.రాము తదితరులు పాల్గొన్నారు.

# మనమే మారుదాం.. మన భూమిని కాపాడుదాం..



**- చెట్లను పెంచుతూ భవిష్యత్తుకు రక్షణగా నిలుద్దాం**
**- ప్రతి పరిశ్రమ ఆవరణలో 33 శాతం హరిత హారం తప్పనిసరి**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

మనమే మారి.. మన భూమిని కాపా డుకుం దామని.. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరముందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపుని చ్చారు. జూన్ 5న ప్రపంచ పర్యా వరణ దినోత్సవం సందర్భంగా చెట్లను పెంచండి.. భవిష్యత్తును కాపా డండి.. అనే సందేశంతో రూ పొం దించిన పోస్టర్లను కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి మంగ ళవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 33 శాతం హరిత విస్తీర్ణం లక్ష్యంగా కృషిచేయాలని.. అదేవి ధంగా పరిశ్రమల ఆవరణల్లో ఈ మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా పాటించాలన్నారు. చెట్లను పెంచడంతో పాటు నీటి సంరక్షణ, కాలుష్య నియంత్రణ చర్యలను సమర్థవంతంగా అమలుచేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రజలకు పెద్దఎత్తున అవగాహన కల్పించాలని.. వర్షపు నీటి సంరక్షణ కూడా చాలా ముఖ్యమన్నారు. హరిత పట్టణాల అభివృద్ధికి గ్రీన్ బిల్డింగ్స్, ప్రజా రవాణా వినియోగం, సైక్లింగ్‌కు ప్రోత్సాహం వంటి వాటిపై దృష్టిసారించాలన్నారు. పర్యావరణ అనుకూల వస్తువులను వినియోగించాలని, ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని, ఇంధన పొదుపును రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ ఎండీ నజీనా బేగం, గనుల శాఖ డీడీ శ్రీనివాస కుమార్, ఏడీ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వేసవి విపత్తులపై అప్రమత్తంగా ఉండాలి

**- అగ్ని ప్రమాదాలపై వేగవంతమైన స్పందన ముఖ్యం**
**- కమ్యూనికేషన్ వ్యవస్థ క్రియాశీలంగా ఉండాలి**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



వేసవి తీవ్రత దృష్ట్యా జిల్లాలో అగ్ని ప్రమాదాలు, ఇతర విపత్తుల పట్ల అధికారులు ఎల్లప్పుడూ అప్ర మత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. మంగళవారం విజయవాడ బస్ స్టేషన్ సమీపంలోని ఫైర్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. అగ్నిమాపక వాహనాలు, రెస్క్యూ పరికరాలను పరిశీలించారు. అత్యవసర సేవలకు వినియోగించే ఉపకరణాలను పరిశీలించారు. ఎత్తయిన భవనాల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఉపయోగించే ప్రత్యేక వాహ నాన్ని పరిశీలించి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఫైర్ స్టేషన్‌లోని కమ్యూ నికేషన్ వ్యవస్థ పనితీరును కూడా సమీక్షించారు. అత్యవసర సమాచారాన్ని అందుకునేలా, చేరవేసే విధంగా కమ్యూనికేషన్ వ్యవస్థ క్రియా శీలంగా ఉండాలన్నారు. ఎటువంటి సాంకేతిక లోపాలు లేకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణలో ఫైర్ సర్వీసెస్ కీలక భూమిక పోషిస్తాయని పేర్కొన్నారు. వేసవి కాలంలో షార్ట్ సర్క్యూట్లతో పాటు వివిధ కారణాల వల్ల అగ్ని ప్రమా దాలు జరిగే అవకాశాలు అధికంగా ఉంటాయని... ఈ నేప థ్యంలో ప్రజలకు అవగాహన కల్పిం చడంతో పాటు అప్రమత్తంగా ఉండి భద్రతా చర్యలు పాటిం చాలని సూచించారు. ఫైర్ 101 సర్వీసు ద్వారా వచ్చే కాల్స్‌తో పాటు పోలీస్ కంట్రోల్ రూమ్, డయల్ 100 ఇలా వివిధ మార్గాల ద్వారా వచ్చే కాల్స్‌పై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించా రు. కలెక్టర్ వెంట జిల్లా అగ్నిమాపక అధికారి ఏవీ శంకరరావు, సహాయ అగ్నిమాపక అధికారి సీహెచ్ సూర్యప్రకాశ్‌రావు తదితరులు ఉన్నారు.

# అమ్మ ఒడి దూరమై..అనాథలైన చిన్నారి



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిలో గుండెలు పగిలే విషాదం. అమ్మ... అమ్మా... అంటూ ఆ మూడేళ్ల చిన్నారి ఆసుపత్రి కారిడార్లలో పిలుస్తుంటే, రాయి లాంటి గుండె కూడా కరిగి నీరైపో యింది. పక్కనే... లోకమే తెలియని, కళ్ళు కూడా విప్పని ఒక్కరోజు పసికందు నిశ్చింతగా నిద్రి స్తోంది. కానీ, ఆ పసిపాపలకు జన్మనిచ్చిన తల్లి 'హరిత' మాత్రం అనంత లోకాలకు వెళ్లిపోయిందనే చేదు నిజాన్ని ఆ చిన్నారులకు ఎలా చెప్పాలో తెలియక అక్కడున్న వారంతా కన్నీరుమున్నీరవు తు న్నారు. ఒక్క క్షణంలో చీకటైన జీవితాలు..ఆడబిడ్డకు జన్మనిచ్చిన కొద్ది గంటల్లోనే బాలింత హరిత మృతి చెందడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

ఒకవైపు కొత్త జీవి భూమిపైకి వచ్చిన ఆనం దం... అంతలోనే ఆ జీవికి ప్రాణమిచ్చిన తల్లి కన్నుమూసిన విషాదం. ఊహ తెలిసీ తెలియని పెద్ద కుమార్తె, అసలు ఊహే లేని చిన్న కుమార్తె... ఇద్దరు ఆడపిల్లలు ఒకేసారి తల్లి ప్రేమకు దూరమైపోయారు.

మూడేళ్ల చిన్నారి ఆవేదన: అమ్మ ఎక్కడికి వెళ్ళింది? అంటూ ఆ బాలిక అడుగుతున్న ప్రశ్నలకు కుటుంబ సభ్యుల దగ్గర సమాధానం లేదు.ఒక్కరోజు పసికందు దుస్థితి తల్లి పాలు కూడా నోచుకోని ఆ పసిగుడ్డు నిద్రపోతున్న దృశ్యం ఆసుపత్రిలోని రోగులను, సిబ్బందిని సైతం ఏడిపించింది.

వైద్యుల నిర్లక్ష్యమా? విధి రాతా?...ఈ ఘోర కలికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రి ఎదుట తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కుటుంబ సభ్యుల ఆరోపణ: శస్త్రచికిత్స (సిజేరియన్) విజయవంతంగా జరిగిందని చెప్పిన వైద్యులు, ఆ తర్వాత బాలింతను సరైన క్రమంలో పర్యవేక్షించలేదు.

డిమాండ్: పోస్ట్-ఆపరేటివ్ కేర్‌లో జరిగిన లోపాల వల్లే హరిత ప్రాణాలు కోల్పోయిందని, దీనికి కారణమైన వైద్య సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

ఇది కేవలం ఒక విధి రాత అని సరిపెట్టుకోలేం. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల కోసం వచ్చే పేద మహిళల ప్రాణాలకు రక్షణ ఏది?బాధితురాలు చిన్నారి 1 చిన్నారి 2 ఘటన జరిగిన స్థలంహరిత (బాలింత) మూడేళ్ల కుమార్తె ఒక్కరోజు పసికందు మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిఅవును, ఆ పాపలకు ఊహ వచ్చేసరికి అమ్మ లేదనే నిజాన్ని ఆ పసి హృదయాలు ఎలా భరిస్తాయి? తల్లి ఒడిని కోల్పోయిన ఆ చిన్నారుల భవిష్యత్తును ఎవరు ఆదుకుంటారు? ఈ ఘటనపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, ఆ చిన్నారులను ప్రభుత్వమే ఆదుకోవాలని 'డిమాండ్ చేస్తోంది.

# స్వచ్ఛ బందరుగా మార్చుకుందాం

**ప్రజాసేవలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి**
**రామానాయుడుపేట ఆపరేషన్ క్లీన్ లో అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు పిలుపు**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి



మచిలీపట్నం నగరాన్ని పరిశుభ్రంగా, స్వచ్ఛంగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు పిలుపునిచ్చారు. మంగళవారం రామానాయుడుపేటలో మాజీ కౌన్సిలర్ లోగిశెట్టి వెంకటస్వామి ఆధ్వర్యంలో ఆపరేషన్ క్లీన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు స్వయంగా పారిశుధ్య పనుల్లో పాల్గొన్నారు. రామానాయుడుపేటతో పాటు షేక్ ఇమామ్ మూడవ స్ట్రీట్ రోడ్లపై పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని, ప్లాస్టిక్ వ్యర్థాలను 'స్వచ్ఛ ఆయుధాల'తో ఏరివేసి, పారిశుధ్య కార్మికులకు అందజేశారు. స్వచ్ఛ బందరుకై కదలిక నగర సౌందర్యం కోసం అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు చేతులు కలపడం అభినందనీయం. రామానాయుడుపేట, షేక్ ఇమామ్ 3వ వీధుల్లో ముమ్మరంగా సాగిన పారిశుధ్య పనులు.కలిసివచ్చిన ప్రముఖులు ఈ పారిశుధ్య యజ్ఞంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షుడు బొమ్మిడి అయ్యప్ప స్వామి, కో-కన్వీనర్ ముదిగొండ శాస్త్రి చురుగ్గా పాల్గొన్నారు.ఆధ్యాత్మిక స్పర్శ రామానాయుడుపేట శ్రీ గణపతి దేవస్థానం అర్చకులు వేమూరి నాగసాయి శర్మ కూడా ఈ పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొని అందరికీ ఆదర్శంగా నిలిచారు.పరిసరాల పరిశుభ్రత అనేది కేవలం కార్మికుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు నగర స్వచ్ఛతలో భాగస్వామ్యం అయినప్పుడే స్వచ్ఛ మచిలీపట్నం సాధ్యమవుతుందని ఈ సందర్భంగా వక్తలు ఆకాంక్షించారు.

# భూమి కొనుగోలు పథకం ఎస్సీ కార్పొరేషన్ రుణ బకాయిలు చెల్లించిన లబ్ధిదారురాలికి కలెక్టర్ సన్మానం



మ చిలీప ట్నం/ప్రజా భూమి ప్రతినిధి

భూమి కొనుగోలు పథకం కింద మంజూరైన రుణ బకాయిల మొ త్తాన్ని ఎస్సీ కార్పొరేషన్‌కు పూర్తిగా చెల్లించి, ఆదర్శంగా నిలిచిన లబ్ధిదారురాలు కాళంగి వీరమ్మ (భర్త పుల్లయ్య)ను కృష్ణా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ డి.కె. బాలాజీ, ఘనంగా సన్మానించారు. సోమవారం (25-05-2026) మచిలీపట్నంలోని కలెక్టరేట్‌లో ఈ కార్యక్రమం జరిగింది.రూ. 4,22,500 చెల్లింపు.. పత్రాల అందజేపుకృష్ణా జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంఘం (ఎస్సీ కార్పొరేషన్), మచిలీ పట్నం కార్యాలయం ద్వారా 'భూమి కొనుగోలు పథకం' కింద 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఘంటసాల మండలం, వేములపల్లి గ్రామానికి చెందిన కాళంగి వీరమ్మకు చిటూరు గ్రామంలోని సర్వే నెం. 43/2లో గల 1.00 ఎకరం వ్యవసాయ భూమిని జీవనోపాధి కొరకు కొనుగోలు చేసి ఇచ్చారు.ఈ భూమి మొత్తం విలువ రూ. 15,00,000/- కాగా, ఇందులో ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ (75%) రూ. 11,25,000/- పోను, మిగిలిన 25% NSFDC రుణ భాగం రూ. 3,75,000/- లబ్ధిదారురాలు 60 నెలల వ్యవధిలో 6% వడ్డీతో కలిపి ఎస్సీ కార్పొరేషన్‌కు తిరిగి చెల్లించాల్సి ఉంది. కార్పొరేషన్ నిబంధనల ప్రకారం లబ్ధిదారురాలు వీరమ్మ అసలు రూ. 3,75,000/-, వడ్డీ రూ. 47,500/- కలిపి మొత్తం రూ. 4,22,500/- లను మచిలీపట్నం ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో పూర్తిగా చెల్లించారు.దీంతో రుణ విముక్తి పొందిన లబ్ధిదారురాలికి జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ, ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు (FAC) జె. రమేష్ సమక్షంలో శాలువాతో సత్కరించి, ఆమెకు సంబంధించిన ఒరిజినల్ భూమి కొనుగోలు పత్రాలు మరియు తనాఖా పత్రాలను (మేనేజ్‌మెంట్ పత్రాలు) తిరిగి అందజేశారు.ఆర్థిక వివరాల పట్టిక:వివరాలు మొత్తం (రూపాయలలో)భూమి మొత్తం విలువ (1.00 ఎకరం) రూ. 15,00,000/-ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ (75%) రూ. 11,25,000/-NSFDC రుణ భాగం (25%) రూ. 3,75,000/-చెల్లించిన వడ్డీ రూ. 47,500/-లబ్ధిదారురాలు తిరిగి చెల్లించిన మొత్తం రూ. 4,22,500/-కలెక్టర్ పిలుపుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ మాట్లాడుతూ.. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లబ్ధిపొంది, తిరిగి ప్రభుత్వానికి సకాలంలో రుణాలు చెల్లించడం అభినందనీయమన్నారు. జిల్లాలోని ఇతర ఎస్సీ లబ్ధిదారులు కూడా వీరమ్మను ఆదర్శంగా తీసుకుని, తమకు మంజూరైన రుణ బకాయిలను వెంటనే చెల్లించి కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ సిబ్బంది మరియు అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

బుధవారం 27, మే 2026


## హనుమజ్జయంతి సందర్భంగా శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో మహా అన్న సమారాధన



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

స్థానిక 7వ డివిజన్ బెనర్జీపేటలోని పాండురంగ థియేటర్ సమీపంలో ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి మహోత్సవాల సందర్భంగా మంగళవారం మహా అన్న సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ దాసాంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పుష్పాలు మరియు తమలపాకులతో శాస్త్రోక్తంగా అలంకరించారు. అనంతరం అప్పలనాయుడు చేతుల మీదుగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ అన్నదానం అన్ని దానాలలోకెల్లా గొప్పదని పేర్కొన్నారు. గత వారం రోజులుగా భక్తి శ్రద్ధలతో హనుమజ్జయంతి వేడుకలను నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.ప్రతి మంగళవారం ఆలయంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. శ్రీ దాసాంజనేయ స్వామి వారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాల నివారణపై ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందికి అవగాహన శిక్షణ



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండల పరిధిలోని ఈదర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నూజివీడు అగ్నిమాపక శాఖ అధికారి జి. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అగ్నిప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్నిమాపక పరికరాల వినియోగంపై వైద్య సిబ్బందికి ప్రత్యేక అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు భయాందోళనలకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించడం, అగ్నిమాపక సిలిండర్లను సక్రమంగా ఉపయోగించడం, విద్యుత్ పరికరాల వినియోగంలో పాటించాల్సిన భద్రతా నియమాలను అగ్నిమాపక శాఖ సిబ్బంది ప్రదర్శనతో వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ కె. నరేంద్ర కృష్ణ, డీఎస్ఓ ఏలూరు, డాక్టర్ కె. జ్ఞాన సందీప్, వైద్య సిబ్బంది పాల్గొని శిక్షణ పొందారు. ఆసుపత్రుల్లో అగ్నిప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు.

## వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం ఉత్సాహంగా నిర్వహణ

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం మంగళవారం ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా చిన్నారులకు పుస్తక పఠనం ద్వారా నీతికథలు చదివించి వాటిలోని మంచి సందేశాలను వివరించారు. అనంతరం రిసోర్స్ పర్సన్ భరత్ కళ్యాణ్ భారత దేశ రాష్ట్రాలు, రాజధానులపై జనరల్ నాలెడ్జ్ శిక్షణ అందించారు.డాక్టర్ తేజోమూర్తి చిన్నారులకు పర్సనాలిటీ డెవలప్మెంట్, మానసిక ప్రశాంతతపై అవగాహన కల్పిస్తూ మెడిటేషన్ నిర్వహించారు. అలాగే కమ్యూనికేషన్ స్కిల్స్‌పై చలసాని వెంకట సురేంద్ర (పెప్సి) సరదా గేమ్స్ ద్వారా శిక్షణ అందించారు. డాన్స్ మాస్టర్ వై. కృష్ణ ఫణికాంత్ చిన్నారులకు వివిధ రకాల నృత్యాల్లో శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా చిన్నారులకు స్నాక్స్ పంపిణీ చేశారు.కార్యక్రమాన్ని డిప్యూటీ లైబ్రేరియన్ ఎ. నారాయణరావు పర్యవేక్షించగా, గ్రంథాలయ సిబ్బంది, తల్లిదండ్రులు, అధిక సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

## శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి సన్నిధిలో పోస్టల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ బిపి శ్రీదేవి



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో వేంచేసియున్న శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానము నందు మంగళవారం బిపి శ్రీదేవి , చీఫ్ పోస్ట్ మా స్టర్ జనరల్ శ్రీ స్వామివారినీ, పార్వతి అమ్మవార్లనుదర్శించుకున్నారు.ఆలయకార్యనిర్వహణాధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు వారికి శేష వస్త్రంతో సత్కరించి స్వామి వారి ఫోటో అందజేసినారు.ఆలయ ప్రధాన అర్చకులు కిష్టప్ప అనిల్ కుమార్ ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేసినారు ఈ కార్యక్రమంలో భీమవరం హెడ్ పోస్ట్ ఆఫీస్ సూపర్నెంట్ హరికృష్ణ ప్రసాద్ , ఇతర పోస్టల్ ఆఫీస్ అధికారులు, ఆలయ చైర్మన్ మీసాల రామచంద్ర రావు, సూపర్నెంట్ పి వాసు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాను పారిశ్రామిక అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేసి లక్ష్యాలను అధిగమించాలి

### జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సమీక్ష.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశంలో సంబంధిత శాఖలు అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె. అభిషేక్ గౌడ, సంబంధిత శాఖల అధికారులతో కలసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి జిల్లాలో పరిశ్రమలు ప్రగతిని, పెండింగ్లో ఉన్నవి, భవిష్యత్తు కార్యాచరణను మండలాలు, శాఖలు వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లా గిరిజన ప్రాంతాల్లో పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు ఎక్కువగా స్థాపించుటకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లక్ష్యాలను పూర్తిచెయ్యాలని ఆదేశించారు. గిరిజన తండాల్లో యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత పెంచి గిరిజన కుటుంబాలకు వెలుగులు నింపాలన్నారు. ఐటిడిఏ గిరిజన ఉత్పత్తులు నాణ్యతను మరింత పెంచి, అందమైన ప్యాకింగులు, రవాణా, మార్కెటు సౌకర్యం కల్పించి గిరిజన కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం చెయ్యాలని అన్నారు. భాగస్వామ్య సదస్సులో ఏలూరు జిల్లాలో పది పరిశ్రమలు ప్రగతిని మండలాలు వారీగా సమీక్షించారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు టార్గెట్ 168 కాగా 102 గ్రౌండింగు అగుటపట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ మిగతా 66 బ్యాంకు రుణాలను ఇప్పించి, ఈనెల చివరినాటికి ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు నూటికినూరు శాతం లక్ష్యాలను పూర్తి చెయ్యాలని ఆదేశించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి 130 ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు టార్గెట్ కాగా, ఇదేస్ఫూర్తితో లక్ష్యాలను అధిగమించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీనియోజక వర్గానికి ఇండస్ట్రియల్ పార్కులు చింతలపూడి నియోజకవర్గం ప్రారంభోత్సవానికి సిద్ధం చెయ్యాలని, ఏలూరు నియోజకవర్గం రెండు నెలలోనూ, కైకలూరు, పోలవరం నియోజక వర్గంలో మూడునెలల్లో పూర్తి చెయ్యాలని ఆదేశించారు. మిగిలిన నూజివీడు, దెందులూరు, ఉంగుటూరు నియోజక వర్గాల్లో ఈ నెల చివరినాటికి శంకుస్థాపనలకు సిద్ధం చెయ్యాలని అన్నారు. నిరుద్యోగ యువతకు పరిశ్రమలు స్థాపనకు అవగాహన కల్పించి, సింగిల్ విండో పథకం ద్వారా త్వరితగతిన అనుమతులు జారీ చెయ్యాలన్నారు. పరిశ్రమలు రాయితీపై సమీక్షించి సన్న, చిన్న, యంయస్ యంఇ పరిశ్రమలు పెట్టుబడి రాయితీ 13 యూనిట్లకు రూ 19.12 కోట్లు, స్టాంపు డ్యూటీ సబ్సిడీ రెండు యూనిట్లకు రూ 7.50 లక్షలు, మంజూరు చేసామని తెలిపారు. రాంప్ ప్రోగ్రాం నందు ఇచ్చిన టార్గెట్స్ జూన్ నెలాఖరు లోగా పూర్తిచెయ్యాలని, అలాగే సెర్ప్, మెప్మా డిపార్ట్మెంట్స్ తో కలిసి ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ప్రోగ్రాంని నిర్వహించామని అన్నారు. జెడ్ ఏజెన్సీని త్వరగా టార్గెట్ కంప్లీట్ చేసేలా చూడాలని అని రాంప్ నోడల్ ఆఫీసరు యన్.జితేంద్ర బాబుని జిల్లా కలెక్టరు ఆదేశించారు. రూ 20 లక్షలు వ్యయంతో పచ్చి కొబ్బరి బొండాలతో పీచు పరిశ్రమ యూనిట్ స్థాపనకు ఏలూరు రూరల్ మండలంలో గాని పెదపాడు మండలంలో గాని 50 సెంట్లు భూసేకరణ చెయ్యాలని అన్నారు. యూనిట్ స్థాపనకు సెల్ఫ్ హెల్ప్ గ్రూపులను గుర్తించాలని డిఆర్డిఏ పిడిని జిల్లా కలెక్టరు ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమలు కేంద్ర జియం ఆర్.వెంకటరావు, ఐటిడిఏ పివో కె.రాములు నాయక్, జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాషా, జిల్లా పరిశ్రమలు తనిఖీ అధికారి కె.కృష్ణమూర్తి, డిఆర్డిఏ పిడి టి.వి.విజయలక్ష్మి, జిల్లా స్కిల్ డెవలప్మెంటు అధికారి యన్.జితేంద్రబాబు, విద్యుత్తు శాఖ యస్ఇ పి.సల్మాన్ రాజు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.షాజానాయక్, యల్డియం డి.నీలాద్రి, మత్స్యశాఖ డిడి బి.రాజ్ కుమార్, సంబంధిత శాఖలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆపన్నులకు సాయం చేయగలగడం దేవుడిచ్చిన వరం

### వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు సుధాకరరావు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



ఆపన్నులకు సేవలు చేయగలగడం మనకు దేవుడిచ్చిన వరం గా భావించాలని వాకర్స్ క్లబ్ పాలకొల్లు అధ్యక్షుడు తటవర్తి సుధాకర రావు అన్నారు. మంగళవారం ఉదయం కొత్త కుళాయి చెరువు వద్ద నలుగురు పేద రోగులకు వాకర్స్ క్లబ్ పాలకొల్లు తరపున 20 వేల రూపాయల మందులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, ఉపాధ్యక్షులు మానెం బసవరాజు, ధనాని శ్రీరామమూర్తి, డైరెక్టర్లు జంపన నాగేంద్ర ప్రసాద్, కఠారి నాగేంద్ర కుమార్, శివ ప్రసాద్, చామా శ్రీనివాసరావు పాలకొల్లు రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.పెదమామిడిపల్లి గ్రామానికి చెందిన బండి సత్యవతి, పాలకొల్లు పట్టణం 21 వ వార్డుకు చెందిన నడకుదురు శ్రీరావమ్మ,4 వ వార్డు కు చెందిన రమాకాంతం మరియు 1 వ వార్డుకు చెందిన వెంపటాపు మావుళ్ళు లకు మందులు పంపిణీ చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



అన్నివర్గాల ప్రజలకు మరిన్ని ఆర్థిక మేళ్లు చేకూర్చే లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తోందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, బడేటి చంటి స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కూడా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు.మంగళవారం ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉన్న ఎమ్మెల్యే బడేటి చంటి, తనను కలిసేందుకు వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. వారి నుండి వినతులు స్వీకరించి, సమస్యలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు.అనంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సత్వర చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, రైతులు, యువత సహా సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోందని తెలిపారు.ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రెండు రోజుల మహానాడు విజయవంతం చేయాలి

### కార్యకర్తలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని మంత్రి కొలుసు పార్థసారథి సూచన



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి గ్రామంలోని పొన్నం కళ్యాణ మండపంలో నిర్వహించనున్న మహానాడు ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి పరిశీలించి కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కూటమి కార్యకర్తలకు పలు సూచనలు చేస్తూ మహానాడుకు వచ్చే వారికి త్రాగునీరు, మజ్జిగ, అల్పాహారం, భోజన సౌకర్యాలు ముందస్తుగా ఏర్పాటు చేయాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఎలాంటి లోటుపాట్లు లేకుండా రెండు రోజుల మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు నక్కన బోయిన వేణు, పామర్తి నరసింహారావు, మడుపల్లి గోపాల్, చిట్టినేని శివరామ కృష్ణయ్య మరియు కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలవరం నియోజకవర్గంలో ఘనంగా మహానాడు ఏర్పాట్లు

### పార్టీ పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు, ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు.

ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయిగూడెం



తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే మహానాడు కార్యక్రమ ఏర్పాట్లు పోలవరం నియోజకవర్గంలో ముమ్మరంగా సాగుతున్నాయి. దీనిలో భాగంగా మంగళవారం కుక్కునూరు మండలంలో ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ముఖ్య నాయకులు క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు.పోలవరం నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు కోళ్ల నాగేశ్వరరావు, నియోజకవర్గ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు నియోజకవర్గంలో సాగుతున్న మహానాడు సన్నాహక పనులను కూలంకషంగా పరిశీలించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కేడర్‌కు దిశానిర్దేశం చేసినట్లు చెప్పారు. కుక్కునూరు మండల టి డి పి అధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వరరావు నివాసానికి చేరుకున్న నాయకులు, అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మహానాడుకు సంబంధించిన ఏర్పాట్లను, మండల స్థాయి ప్రణాళికలను సమీక్షించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీకి పండుగ లాంటి మహానాడు కార్యక్రమానికి పోలవరం నియోజకవర్గం నుండి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కె కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో... అడ్మిషన్స్ కోసం దరఖాస్తులు ఆహ్వానం




ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి జూన్ 1 వ తేదీ నుండి అడ్మిషన్స్ కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు తెలిపారు. కళాశాలలో బి.ఎ (పొలిటికల్ సైన్స్), బి.ఎ (ఎకనామిక్స్) బి.కాం (కంప్యూటర్ అప్లికేషన్స్), బి.ఎస్సీ (జువాలజి) హానర్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఏలూరు జిల్లాలో ఎంతో విశిష్టతను కలిగి విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఎన్నో మౌలిక వసతులతో కూడి ముఖ్యంగా మహిళలకు కళాశాల ప్రాంగణంలోనే ఉచిత హాస్టల్ సదుపాయం ఉందని తెలియజేశారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## మహానాడు కార్యక్రమాలను జయప్రదం చేయండి

### టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బొరగం శ్రీనివాసులు

ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయిగూడెం.

తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాలను జయప్రదం చేయాలని పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బొరగం శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మండలంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు తో కలసి బొరగం శ్రీనివాసులు మంగళవారం బుట్టాయగూడెం మండలం రాజానగరంలోని బుట్టాయగూడెం మండలం టిడిపి అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు పొలంలో గల గెస్ట్ హౌస్, అలాగే కొమ్ముగూడెం గ్రామం క్లస్టర్ ఇంచార్జ్ యాండ్రప్రగడ శ్రీనివాసరావు నివాసం నందు మే 27, 28 తేదీలలో జరగబోయే "మహానాడు" కార్యక్రమ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మహానాడు పనులు శరవేగంగా జరుగుతున్న తీరును, ప్రతినిధుల వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా, విజయవంతంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.ఈ పరిశీలన కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ యాండ్రప్రగడ శ్రీనివాసరావు, ఐటీడీపి జిల్లా అధ్యక్షుడు సావిల సుభాష్ చంద్రబోస్, తెలుగు యువత మొగపర్తి పవన్, యూనిట్ ఇంచార్జ్ మడకం కన్నపరాజు, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ మనెల్లి బాలు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## భూ సమస్యల పరిష్కారాలపై ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



ఏలూరు జిల్లాలో 22ఏ భూ సమస్యల కింద అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమిషనర్ జి.జయలక్ష్మి కి తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుండి 22ఏ భూ సమస్యల పరిష్కారం, రీ సర్వే, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, రెవిన్యూ రికార్డుల డిజిటలైజేషన్, ఐవిఆర్ఎస్ సర్వే , తదితర అంశాలపై సిసిఎల్ఏ జయలక్ష్మి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, రెవిన్యూ అధికారులతో మంగళవారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ జయలక్ష్మి మాట్లాడుతూ 22ఏ భూ సమస్యల పరిష్కారంలో నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూములకు సంబంధించి ఉన్న మార్గదర్శకాలను, కాలానుగుణంగా జారీచేసిన ప్రభుత్వ ఉత్తర్వులను క్షుణ్ణంగా పరిశీలించి అర్జీలను పరిష్కరించాలన్నారు. పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి సంబంధించి మే నెలలో నిర్దేశించిన మేర పంపిణీ చేయాలనీ, జూన్, నెలలో పంపిణీ చేయవలసిన పట్టాదార్ పాస్ పుస్తకాలకు సంబంధించి రైతుల వివరాలు, విస్తీర్ణం, తదితర అంశాలపై సమాచారం సిద్ధం చేసుకుని, పట్టాదార్ పాస్ పుస్తకాల ప్రచురణకు ముందు వివరాలను సరిచూసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో మే నెలలో 7701 పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ లక్ష్యానికి గాను, 7701 కు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ చేసి నూరు శాతం లక్ష్యాలను సాధించామన్నారు. 22 ఏ భూ సమస్యలకు సంబంధించి 341 దరఖా స్తులు అందాయని వాటిని క్షేత్రస్థాయిలో పరిశీ లించి 75 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని, నిబంధనల మేరకు లేని 75 దరఖాస్తులను తిరస్కరించామని, 191 పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల మేరకు ఉన్న ధరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, ఇంచార్జ్ డిఆర్ఓ దేవకీదేవి, నూజివీడు సబ్ కలెక్టర్, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్డీఓ లు కిషోర్, రమణ, తహసీల్దార్లు, ప్రభృతులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి 5

బుధవారం 27, మే 2026


# పాఠశాల, కాలేజీల యాజమాన్యాలతో జిల్లా ఎస్పీ, ఆర్టీఏ అధికారుల అవగాహన సదస్సు

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

విద్యాసంస్థల పునః ప్రారంభాన్ని పురస్కరించుకుని విద్యార్థుల సురక్షిత ప్రయాణమే ధ్యేయంగా ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఆధ్వర్యంలో, ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు స్కూల్, కాలేజీ బస్సుల నిర్వహణ, భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా రవాణా అధికారి ఎస్.కె. కరీం, ఏఆర్ అదనపు ఎస్పీ జి. మునిరాజా, ఆర్టీఏ పోలీస్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొని విద్యాసంస్థల యాజమాన్యాలకు, డ్రైవర్లకు కీలక దిశానిర్దేశం చేశారు. సదస్సులో జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, మాట్లాడుతూ చిన్నారుల ప్రాణాలు గాలిలో కలవ కూడదు స్కూల్ బస్సు ప్రమాదానికి గురైతే చిన్నారుల బంగారు భవిష్యత్తు, వారి కుటుంబాలు నాశనమవుతాయి. విద్యార్థులను సురక్షితంగా ఇళ్లకు చేర్చాల్సిన బాధ్యత యాజమాన్యాలు, డ్రైవర్లపై ఉంది. డ్రైవర్లు మంచి తర్ఫీదు పొంది




ఉండాలి, వారికి ఎలాంటి చెడు అలవాట్లు (మద్యం, ధూమపానం) ఉన్న వ్యక్తులు పట్ల యాజమాన్యం తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రతి స్కూల్ బస్సులో విధిగా డ్యాష్ బోర్డు కెమెరాలను ఏర్పాటు చేయాలి. వీటి ద్వారా బస్సు లోపల విద్యార్థుల ప్రవర్తనను గమనించవచ్చు. ఈ కెమెరాల సమాచారాన్ని పోలీస్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేసి నిరంతరం పర్యవేక్షించేందుకు వెసులుబాటు ఉంటుందన్నారు. ప్రమాదాలు లేదా అవాంఛనీయ సంఘట నలు జరిగితే దర్యాప్తుకు ఇవి కీలక ఆధారాలుగా మారుతాయని కాలేజీ యాజమాన్యానికి తెలియపరిచారు. విద్యాసంస్థల్లో డ్రైవర్లు, సిబ్బందిని ఉద్యోగాల్లోకి తీసుకునే ముందు వారి గత నేర చరిత్రను తనిఖీ చేయడానికి పోలీస్ శాఖ తరపున ఉచితంగా వెరిఫికేషన్ చేయనున్నట్లు తెలిపారు. యాజమాన్యాలు సొంతంగా బ్రీత్ కొనుగోలు చేసి, ప్రతిరోజు ఉదయం డ్రైవర్లను తనిఖీ చేయాలి. ఎవరైనా మద్యానికి బానిసలైతే పోలీస్ శాఖ తరపున డీ-అడిక్షన్ సెంటర్ ద్వారా ఉచిత వైద్య సదుపాయం అందించనున్నామన్నారు. ప్రతి స్కూల్ బస్సు ముందు, వెనుక భాగాలలో క్యూఆర్ కోడ్ కలిగిన పోస్టర్లను తప్పనిసరిగా ఉపయోగించాలని ఆదేశించారు. జిల్లా రవాణా అధికారి ఎస్.కె. కరీం మాట్లాడుతూ ప్రతి స్కూల్ బస్సుకు సంవత్సరానికి ఒకసారి విధిగా ఫిట్‌నెస్ సర్టిఫికేట్ నవీకరించుకోవాలి. నిబంధనలు పాటించినప్పుడే యాజమాన్యా లపై తల్లిదండ్రులకు నమ్మకం కలుగుతుందన్నారు. ఏఆర్ అదనపు ఎస్పీ జి. మునిరాజా బస్సుల నిర్వహణలో ఎలాంటి సాంకేతిక లోపాలు ఉండ కూడదు. ప్రతి ఒక్కరూ సెల్ఫ్ రెగ్యులేషన్ స్వీయ నియంత్రణ అలవాటు చేసుకుంటే ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ ఎస్.బి. శేఖర్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు, ఏఎంవీఐ ఎస్. జగదీష్ బాబు, రవాణా శాఖ సిబ్బంది, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు, డీటీఆర్‌బీ ఎస్ఐ కె రాంబాబు, మధు జిల్లాలోని వివిధ స్కూల్, కాలేజీల ప్రతినిధులు, ప్రిన్సిపాల్స్, రవాణా ఇన్‌ఛార్జ్‌లు పాల్గొన్నారు.

## ఎండల ఎఫెక్ట్.. ఆగిరిపల్లిలో ఉదయం 11 గంటలకే వెలవెలబోతున్న బజార్లు



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

రోహిణి కార్తె ప్రభావంతో ఆగిరిపల్లి మండలంలో ఎండలు రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతున్నాయి. మంగళవారం ఆగిరిపల్లి గ్రామంలో పగటి ఉష్ణోగ్రత సుమారు 44 డిగ్రీలకు చేరుకోగా, సాయంత్రం 6 గంటల వరకు కూడా 40 డిగ్రీలకంటే తగ్గకపోవడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యారు. ముఖ్యంగా వయోవృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం 11 గంటలకే ప్రధాన రహదారులు వెలవెలబోయి కనిపించగా, వ్యాపారస్తులు కూడా కొనుగోలుదారులు లేక ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితిపై మండల తహసీల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్ స్పందిస్తూ ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న వేళల్లో బయటకు రావొద్దని సూచించారు. బయటకు వెళ్లాల్సి వస్తే తలపై గుడ్డ లేదా టోపీ ధరించడంతో పాటు తరచూ నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటి ద్రవపదార్థాలు తీసుకోవాలని తెలిపారు. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప వైద్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రజలకు సూచించారు.

## ఏలూరు ఆర్‌డీఓగా కె. లక్ష్మీ ప్రసన్న బాధ్యతల స్వీకారం



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**

ఏలూరు రెవెన్యూ డివిజనల్ అధికారిణి (ఆర్‌డీఓ)గా కె. లక్ష్మీ ప్రసన్న బి.టెక్ మంగళవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఆమెకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జి ఆర్‌డీఓగా విధులు నిర్వహించిన కె.ఆర్.పురం స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ కిషోర్ తిరిగి తన స్వస్థానమైన కె.ఆర్.పురం కార్యాలయానికి వెళ్లారు. తాత్కాలిక బాధ్యతల సమయంలో ఆయన రెవెన్యూ పరిపాలనను సమర్థవంతంగా నిర్వహించినట్లు అధికారులు పేర్కొన్నారు. కొత్త ఆర్‌డీఓగా బాధ్యతలు చేపట్టిన కె. లక్ష్మీ ప్రసన్న ప్రజలకు పారదర్శకంగా, వేగవంతమైన సేవలు అందించే దిశగా పనిచేస్తామని తెలిపారు. రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో సమన్వయంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ పెన్షన్లు మంజూరు చేయాలి

**సిరికొండ రామారావు**

**ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు**

అర్హులైన వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్లు మంజూరు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా నాయకుడు సిరికొండ రామారావు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మేడేపల్లిలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు అర్హుల అందరితో కలిసి నిరసన వ్యక్తం చేసి, కార్యదర్శికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ 60




సంవత్సరాలు దాటిన వృద్ధులు భర్తలు చనిపోయి వితంతువులుగా మారిన ఎందరో వికలాంగులు సైతం పెన్షన్లు అందక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి ఎన్ని జపాలు దరఖాస్తులు చేసుకున్న సంబంధిత మండల అధికారి పట్టించుకోకపోవడం వల్ల వీరంతా పదేపదే ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొందని ఆరోపించారు. కనీసం వీరికి దరఖాస్తు ఏ విధంగా పెట్టుకోవాలో కూడా తెలపలేని పరిస్థితిలో మండల యంత్రాంగం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మానవతా దృక్పథంతో అభాగ్యులైన వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు గ్రామాల్లో తిరిగి పెన్షన్లు అందేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# తెలంగాణలో మొక్కజొన్నలు కొనుగోలు

- ఆంధ్ర షుగర్ ఫ్యాక్టరీ వద్ద వందలాది లారీలు నిలుపుదల
- లారీ డ్రైవర్లు 45 డిగ్రీలు ఉష్ణోగ్రతలో పడికాపులు
- సరియైన పత్రాలు లేక ఫ్యాక్టరీలో కనుమతి లేదంటూ నిలుపుదల

**ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**

తెలంగాణ ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన జొన్నవారి గూడెం లో ఉన్న ఆంధ్ర షుగర్ ఫ్యాక్టరీలో మొక్కజొన్నలు నిలవబెట్టడం కోసం వందలాది లారీలు వేచి ఉన్నాయి. సరి అయిన పత్రాలు లేక నిలుపుదల చేశామంటూ ఫ్యాక్టరీ యాజమాన్యం. తెలంగాణలో కొనుగోలు చేసిన మొక్కజొన్నలు ఆంధ్రలో నిలవ పెట్టడం కోసం ఫ్యాక్టరీ వద్ద అద్దెకు తీసుకొని నిలవబెట్టడం కోసం అన్ని సరి చూసుకోకు పోకుండా లారీ డ్రైవర్లకు తీవ్ర ఇబ్బంది కలుగ చేస్తున్నారు. చేయకమునుపే లారీల్లో కొనుగోలు చేసి ఆంధ్రకు పంపించడంతో అవి రోడ్ల పైన ఉండడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఒక పక్కన ఇటుక బట్టీలు, మరో పక్కన పామాయిల్ కొనుగోలు కాట ఉండడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. గత మూడు రోజుల నుండి తెలంగాణతో పాటు ఆంధ్ర సరిహద్దు ప్రాంతాలలో కనీసం 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతూ ఉంది. ఈ నేపథ్యంలోనే లారీ డ్రైవర్లకు తీవ్ర అసహ్యంతోపాటు, వడదెబ్బలు కూడా తగిలాయని వాపోతున్నారు. ఏది ఏమైనా తెలంగాణ ప్రాంతంలో కొనుగోలు చేసిన మొక్కజొన్నలు ఆంధ్ర ప్రాంతంలో నిలవంచు కొనడం కోసం సరి అయిన పత్రాలు సమర్పించకపోవడం చేతనే ఇటువంటి పరిస్థితి నెలకొందని లారీ డ్రైవర్లు వాపోతున్నారు. ఎన్నో ఏళ్ల నుండి వాహనాలు నడుపుతున్నప్పటికీ ఇటువంటి పరిస్థితి చూడలేదని వాపోతున్నారు.

# దెందులూరులో మహానాడు సందడి.. 11 క్లస్టర్లలో భారీ ఏర్పాట్లు

**ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు**

తెలుగుదేశం పార్టీ నిర్వహించనున్న హైబ్రిడ్ రాష్ట్ర మహానాడు కార్యక్రమానికి దెందులూరు నియోజకవర్గం సిద్ధమైంది. నియోజకవర్గంలోని 11 క్లస్టర్ల పరిధిలో ఏర్పాటు చేసిన మహానాడు లైవ్ టెలికాస్ట్ కేంద్రాలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మంగళవారం సాయంత్రం పరిశీలించారు. కార్యకర్తలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చల్లని తాగునీరు,



మజ్జిగ, భోజన వసతులు సమృద్ధిగా ఏర్పాటు చేయాలని క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లకు సూచించారు. ప్రతి కేంద్రంలో భారీ ఎల్ఈడీ స్క్రీన్లు, సౌండ్ సిస్టమ్స్, షేడ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. "మహానాడు కార్యకర్తల పండుగ. డిజిటల్ వేదికల ద్వారా దెందులూరు శ్రేణులంతా ఏకతాటిపైకి వచ్చి పసుపు జెండా సత్తా చాటాలి" అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పరిశీలనలో స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పసుపు పండగలా మహానాడు... విజయవంతం చేయాలని మంత్రి నిమ్మల పిలుపు

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

నేటి నుంచి రెండు రోజులు పాటు. తెలుగు దేశం పార్టీ మహానాడు ఉత్సవాలను పసుపు పండగలా ఘనంగా నిర్వహించేందుకు పాలకొల్లు నియోజకవర్గం సిద్ధమైంది. ఈనెల 27, 28 తేదీల్లో రెండు రోజులపాటు చరిత్రలో తొలిసారిగా క్లస్టర్ల వారీగా అత్యంత వైభవంగా మహానాడు నిర్వహించనున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ పిలుపునందుకొని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు సారథ్యంలో ఏర్పాట్లు పూర్తి స్థాయిలో ముస్తాబయ్యాయి. నియోజకవర్గంలోని పలు మండలాల్లో క్లస్టర్ల వారీగా మహానాడు కార్యక్రమాలు జరగనున్నాయి. పోడూరు మండలం పరిధిలో క్లస్టర్-1లోని ఏడు గ్రామాలకు కవిటం గ్రామంలో కెనాల్ రోడ్డు



పక్కనున్న ఖాళీ స్థలంలో ఏర్పాట్లు చేశారు. యలమంచిలి మండలంలో క్లస్టర్-2లోని 18 గ్రామాలకు దొడ్డిపట్ల గ్రామ కళ్యాణమండపంలో, క్లస్టర్-3లోని 14 గ్రామాలకు యలమంచిలి గ్రామంలోని తమ్మినేడి నరసింహారావు లేఔట్‌లో వేదికలు సిద్ధం చేశారు. పాలకొల్లు పట్టణంలో క్లస్టర్-4లో 1 నుంచి 16 వార్డుల వరకు బ్రాడీపేట బైపాస్‌లోని రామచంద్ర గార్డెన్‌లో, క్లస్టర్--5లో 17 నుంచి 31 వార్డులు, టిడ్కో వార్డులకు లైన్స్ కమిటీ హాల్‌లో కార్యక్రమాలు జరుగనున్నాయి. పాలకొల్లు మండలంలో క్లస్టర్-6లో ఏడు గ్రామాలకు బగేశ్వరం సూర్య తేజ కళ్యాణ మండపంలో, మరో 12 గ్రామాలకు చందపరు రోడ్డులోని ఎస్ఎస్ఎస్ కళ్యాణ మండపంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగే ఈ మహానాడు కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొననున్నారు. ఇప్పటికే కార్యక్రమ స్థలాలు పసుపు జెండాలు, పసుపు తోరణాలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ, రెండు రోజులపాటు జరిగే మహానాడు కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ పండుగలకన్నా మహానాడు మరింత పెద్ద పండుగగా నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు.

### కొర్రాజుల జాతర ఫ్లెక్సీని ఆవిష్కరించిన

# ఐ.టి.డి.ఏ. పీవో శుభం నోక్వాల్

**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.**

మండలంలోని రేఖపల్లి గ్రామానికి సంబంధించిన శ్రీకొర్రాజులస్వామివారి కొలుపులు ఈనెల 30 నుంచి జూన్ 9 వరకు జరగనున్నాయి, ఈ జాతరకు సంబంధించిన ఫ్లెక్సీ వాల్ పోస్టర్లను మంగళవారం చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ శుభం నొక్వాల్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నాయపోడు సంఘం నాయకులు మరియు రాజులస్వామి, పూజారి మరియు జాతర కమిటి సభ్యులు కొలుపు కార్యక్రమాల గురించి ప్రాజెక్టు అధికారి, శుభం నోక్వాల్,కి వివరించి జాతర కొలుపులుకు రావాలని కోరారు. దీనికి స్పందించిన పీవో తప్పకుండా జాతరజరిగే ఏదో ఒకరోజు వస్తానని అన్నారు. అలాగే జరగనున్న జాతరలో ఆదివాసీ నాయకపోడు సాంస్కృతీ సాంప్రదాయాలు ఉట్టిపడేలా శ్రీరాజుల స్వామి మహాజాతర మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాజులస్వామి పూజారి, రేఖపల్లి గ్రామ కులపెద్దలు, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మహానాడు ఏర్పాట్లను పర్యవేక్షించిన పరిశీలకుడు కన్నబాబు

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**


తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహానాడు-2026 కార్యక్రమం విజయవంతానికి చేపట్టిన ఏర్పాట్లను పార్టీ పరిశీలకుడు ప్రశాంత్ కుమార్ (కన్నబాబు) మంగళవారం సాయంత్రం పరిశీలించారు. కొత్తపేట నియోజకవర్గంలోని కొత్తపేట మండలం వానపల్లి, మోడేకూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన 7, 8 క్లస్టర్ల సమావేశ వేదికలను సందర్శించి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ మండపాల వద్ద ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడి స్క్రీన్లు, డయాస్, సౌండ్ సిస్టమ్, కూర్చొనే సదుపాయాలు తదితర ఏర్పాట్ల గురించి స్థానిక పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. మహానాడు కార్యక్రమానికి హాజరయ్యే పార్టీ శ్రేణులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మహానాడును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్, క్లస్టర్ ఇంచార్జులు పల్లి ఏసు, కముజు గంగాధర్ రావు, రెడ్డి తాతాజీ, యూనిట్ ఇంచార్జ్ బండారు వీరబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కడలి భీమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ మండపం నిర్మాణానికి రూ. 2.5 లక్షల విరాళం అందించిన ఆలపాటి దుర్గారావు దంపతులు.

**బుట్టాయగూడెం**

మండలంలోని బుట్టాయిగూడెం శివారు కుమ్మరి గట్టు వద్ద నిర్మిస్తున్న శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయ అనుబంధ కళ్యాణ మండపం నిర్మాణానికి ఆలపాటి దుర్గారావు దంపతులు రూ.2.5 లక్షల విరాళం అందించినట్లు ఆలయ నిర్మాణకమిటీ సభ్యులు తెలిపారు. శరవేగంతో నిర్మాణం జరుపుకుంటున్న శ్రీ స్వామివారి ఆలయం వద్ద మంగళవారం నిర్మాణ కమిటీ సభ్యులకు దాతలు విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ బుట్టాయగూడెం, కొమ్ముగూ డెం గ్రామాల నడుమ కుమ్మరి గట్టు వద్ద నూతనంగా నిర్మాణం జరుగుచున్న శ్రీ రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయం ప్రక్కన ఉన్న స్థలాన్ని కొమ్ముగూడెంకు చెంది న ఆలపాటి దుర్గారావు, అనంత కోటి సత్యవాణి దంపతులు కళ్యాణ మండపం నిర్మించడానికి విరాళంగా అందించారు. ప్రస్తుతం అదే స్థలాన్ని మట్టితో మెరక చేసి, కళ్యాణమండపాన్ని నిర్మాణం చేయుట కొరకు మట్టి నింపడానికి నిమిత్తం రెండు లక్షల 50వేల రూపాయలు మొత్తాన్ని మంగళవారం ఆలపాటి దుర్గారావు, అనంత కోటి సత్యవాణి దంపతులు ఆలయ నిర్మాణ కమిటీకి అందించారు. కళ్యాణ మండపం నిర్మాణానికి స్థలం విరాళంగా ఇవ్వడమే కాకుండా స్థల అభివృద్ధికి కూడా నిధులు అందించిన దుర్గారావు దంపతులను పలువురు భక్తు లు, పరిసర గ్రామాల ప్రజలు అభినందించారు.




## "పుస్తక పఠనం-నేటి అవసరం"




**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మంగళవారం విద్యార్థులకు పుస్తక పఠనం, సమూహ చర్చలు, వాదోపవాద కార్యక్రమాలు నిర్వహించారు. "పుస్తక పఠనం-నేటి అవసరం" అనే అంశంపై విద్యార్థులు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. విద్యార్థుల్లో పఠన అలవాటు పెంపొందించడమే శిబిరం లక్ష్యమని గ్రంథాలయ అధికారి కుమార్ తెలిపారు.

## వడదెబ్బ నివారణతో పాటు అగ్నిప్రమాదాలపై అవగాహన



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

తీవ్ర ఎండల నేపథ్యంలో ఆగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బయటి రోగులకు వైద్యాధికారి డాక్టర్ జె. జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేసవిలో వడదెబ్బ తగిలితే శరీరంలో నీరసం, తలనొప్పి, వాంతులు, అధిక జ్వరం వంటి సమస్యలు ఏర్పడి ప్రాణాపాయం కూడా సంభవించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ప్రజలు తప్పనిసరిగా ఎక్కువగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి ద్రవాలు తీసుకోవాలని, మధ్యాహ్న సమయంలో అత్యవసరం అయితే తప్ప బయట తిరగవద్దని సూచించారు. చిన్నపిల్లలు, వృద్ధులు ఎండలో ఎక్కువసేపు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. అనంతరం నూజివీడు అగ్నిమాపక శాఖ అధికారి జి. నాగరాజు సిబ్బందితో కలిసి ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అగ్నిప్రమాదాల నివారణ, అగ్నిమాపక పరికరాల వినియోగంపై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ద్వితీయ ప్రదర్శన బహుమతి పొందిన అనూహ్యం నాటిక



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

ప్రకాశం జిల్లాలో దర్శి పట్టణం లోని దర్శనపురి కళా పరిషత్ ఈనెల22.23.24.తేదీల్లో జాతీయ స్థాయి నాటిక పోటీలలో పాల్గొన్న పాలకొల్లు నటీ నట సంక్షేమ సమాఖ్య వారి అనూహ్యం నాటిక ఉత్తమ ద్వితీయ ప్రదర్శన బహుమతి మరియు ఉత్తమ రచన తాలాబత్తుల వెంకటేశ్వరరావు, ఉత్తమ నటుడు అవార్డు ఎం .వి .రాజర్షి, జ్యూరీ బహుమతి శ్రీమతి మాధవి అందుకున్నారు.. కుటుంబ బంధాల విలువల్ని మానవీయ కోణంలో ఆవిష్కరించిన గొప్ప సందేశాత్మక నాటికగా ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది.. హృదయాలను హత్తు కునే సంభాషణలు ఆకట్టుకున్నాయి.. ఈ ఈ నాటిక కు దర్శకత్వం కత్తుల రామ మోహనరావు, నిర్వహణ గుడాల హరిబాబు.. ఈ నాటికలో ఇంకా బి . శ్యామ్ శేఖర్ , శ్రీమతి జ్యోతి రాణి, గుడాల హరిబాబు, మాధిరెడ్డి శ్రీనివాసరావు వివిధ పాత్రలను పోషించారు.. సంగీతం కె. రాజ భూషణం , ఆహార్యం,రంగాలంకరణ పి . శ్రీధర్.. ఉత్తమ ప్రదర్శన బహుమతులు అందుకున్న అనూహ్యం నాటిక బృందాన్ని పాలకొల్లు పట్టణం లోని నటీ నట సంక్షేమ సమాఖ్య సభ్యులు, పాలకొల్ కళా పరిషత్తు నిర్వాహకులు, రసాధుని, హరివిల్లు సంస్థల ప్రముఖులు, కలాపోషకులు తమ అభినందనలు తెలియ చేసారు.

## నేటి నుండి మహానాడు కార్యక్రమం ప్రారంభం

**ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట**

నేటి నుండి రెండు రోజులు పాటు కామవరపుకోట ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వర్చువల్ మహానాడు కార్యక్రమం నిర్వహించబడనని తెలుగుదేశం పార్టీ శ్రేణులు తెలిపారు. ఈ కార్యక్ర మంలో చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్, ఏలూరు పార్లమెంట్ సభ్యులకు పుట్టా మహేష్ కుమార్ యాదవ్, మంత్రి కొలుసు పార్థసారథి విచ్చేస్తారని తెలిపారు. తెలుగు దేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు తరలిరావాలని మండల టిడిపి అధ్యక్షులు కిలారు సత్యనారాయణ కామవరపుకోట క్లస్టర్ బొబ్బిలి డాన్ దివాకర్, తడికలపూడి క్లస్టర్ సిరిగిబత్తుల నాగరాజు కోరారు.



# రైతులకు 90 శాతం సబ్సిడీతో వేరుశెనగ విత్తనాలు అందించాలి

## తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటీ రామాంజనేయులు.



ప్రజాభూమి, పుట్లూరు.
90 శాతం సబ్సిడీతో వేరుశనగ విత్తనాలతో పాటు అన్ని రకాల విత్తనాలను ప్రభుత్వం అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి. రామాంజనేయులు మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వర్షాభావ పరిస్థితులు మరియు పెరిగిన సాగు ఖర్చులతో రైతులు నష్టపోతున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం రైతులకు నాణ్యమైన వేరుశెనగ విత్తనాలతో పాటు ఇతర పంటల విత్తనాలను 90 శాతం సబ్సిడీపై అందించి ఆదుకోవాలని కోరారు. కౌలు రైతులకు కూడా ఎటువంటి వివక్ష లేకుండా విత్తనాలు, ఎరువులు, రుణాలు, పంట బీమా సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు సరైన సమయంలో విత్తనాలు అందించకపోతే సాగు దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు సబ్సిడీ విత్తనాల పంపిణీ చేపట్టాలని, లేనిపక్షంలో రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు ఎన్ గోపాలకృష్ణ మండల కార్యదర్శి సత్తార్ గోపాల్ యాదవ్ గౌరవ అధ్యక్షులు బోసగాని చిన్ని కృష్ణుడు యాదవ్ మండల నాయకులు ఓబుల్ రెడ్డి పూలరంగడు చిన్న ఉసేను రైతులు చితంబర్ రెడ్డి అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి పనులను జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీం భాష ఆకస్మిక తనిఖీ



ప్రజాభూమి, పుట్లూరు.
పుట్లూరు మండలం లోని సూరేపల్లి గ్రామపంచాయతీ నందు మంగళవారం క్షేత్రస్థాయి పరిశీలన లో భాగంగా కూలీలు హాజరు, మస్టర్ తనిఖీ మరియు పని నాణ్యత ను గౌరవ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీం భాష ఆకస్మిక తనిఖీ చేయడం జరిగినది. అదేవిధంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయము నందు ఉపాధి హామీ సిబ్బంది ఏపీవో, ఈసీ సాంకేతిక సహాయకులు, బిఎఫ్టి లు కంప్యూటర్ ఆపరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది.



# పెట్రోల్ బంకులను తనిఖీ చేసిన అధికారులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం పట్టణంలోని పెట్రోల్ బంకులను సివిల్ సప్లై అధికారులు తనిఖీ చేశారు. పట్టణంలోని పలు పెట్రోల్ బంకులలో వినియోగదారులకు తప్పుడు రీడింగ్ ద్వారా దోపిడీ చేస్తున్నారని నాలుగు రోజుల క్రితం డిప్యూటీ తహసిల్దార్ మహేష్ కు భగత్ సింగ్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఇందుకు రెవెన్యూ శాఖ స్పందించి మంగళవారం పెట్రోల్ బంకుల వద్దకు వెళ్లి తప్పుడు రీడింగ్ చూపించే బంకు యజమానులను గట్టిగా మందలించి రీడింగ్ వెంటనే సరి చేసుకోకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ హారతి హెచ్చరించారు. దోపిడీ నుండి వినియోగదారులకు విముక్తి కల్పించడం పట్ల భగత్ సింగ్ ఆటో యూనియన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు అత్తర్ బాబా, ఆటో నాయకులు. లక్ష్మీపతి, గోవింద్, మూర్తి, రమేష్, బాబు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఉరవకొండ నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న 32 రైతు సేవ కేంద్రాల భవనాల నిర్మాణం పూర్తి చేసేందుకోసం రూ.6.33 కోట్ల రూపాయల నిధులు మంజూరు



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం
రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్ ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా కొద్దిరోజుల కిందట గత ప్రభుత్వంలో అసంపూర్తిగా ఉన్న సచివాలయ భవన నిర్మాణాలకు నిధులు తీసుకువచ్చేం దుకు కృషి చేయడం జరగగా, తాజాగా మంగళవారం మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక కృషి చేయడంతో ఉరవకొండ నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న రైతు సేవ కేంద్రాల భవనాల నిర్మాణం పూర్తి చేసేందుకోసం రూ.6.33 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ మంగళవారం ప్రత్యేక జీవో విడుదల కావడం జరిగింది. వ్యవసాయ, సహకార శాఖ బడ్జెట్ అంచనాలు మేరకు 2026-27 లో రైతు సేవ కేంద్రాలకి రూ. 6.33 కోట్ల (ఆరు కోట్ల ముప్పై మూడు లక్షల రూపాయలు) నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు ప్రత్యేక జీవో విడుదల చేస్తూ ప్రభుత్వ ఎక్స్ అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్ ఉత్తర్వులను జారీ చేశారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గత ప్రభుత్వంలో అసంపూర్తిగా ఉన్న 32 రైతు సేవ కేంద్రాల భవనాల నిర్మాణం కోసం నిధులను విడుదల చేయాలని కోరడం జరగగా, జీవో ఆర్టీ నంబర్ 452 ను ఉరవకొండ నియోజకవర్గంలోని 32 రైతు సేవ కేంద్రాల భవనాల పనులను పూర్తి చేయడానికి రూ.6.33 కోట్ల నిధులను విడుదల చేస్తూ మంగళవారం జీవోను విడుదల చేయడం జరిగింది. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక దృష్టి సారించడం వల్ల ఉరవకొండ నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న సచివాలయ, రైతు సేవ కేంద్రాల భవనాల నిర్మాణం వేగవంతంగా కొనసాగనుంది.

# మహానాడు పోస్టర్ విడుదల చేస్తున్న ఎంపీ అంబిక



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం
అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ జిల్లా టీడీపీ పార్టీ కార్యాలయంలో నేడు నిర్వహించనున్న డిజిటల్ మహానాడు కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా పార్టీ అధ్యక్షుడు నాగరాజు, జోనల్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి గుండరపు శ్రీధర్ చౌదరి, ఉపాధ్యక్షుడు కృష్ణ కుమార్, ఎస్సీ సెల్ స్వామి దాస్, తదితర నాయకులతో కలిసి పరిశీలించాను. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వంపై అదనపు భారం లేకుండా, తక్కువ ఖర్చుతోనే కానీ అత్యంత సమర్థవంతంగా మహానాడు నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము. సాధారణంగా మహానాడు ఏ స్థాయిలో జరుగుతుందో అదే ఉత్సాహం, అదే స్థాయిలో ఈసారి క్లస్టర్ లెవెల్‌లో నిర్వహించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేస్తున్నారు. పార్టీ కార్యకర్తల నుంచి నాయకత్వ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ మహానాడులో భాగస్వాములై విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను. ఈ సందర్భంగా మహానాడు పోస్టర్‌ను విడుదల చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మహానేత నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని నిర్వహించే మహానాడు తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక అని ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఈసారి మహానాడు హైబ్రిడ్ విధానంలో నిర్వహించడం జరుగుతోందన్నారు. 'స్త్రీ శక్తి' థీమ్‌తో జరుగుతున్న ఈ మహానాడును "నా తెలుగుదేశం – నా బాధ్యత" అనే భావంతో ప్రతి కార్యకర్త విజయవంతం చేయాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.

# వృత్తిలో నైపుణ్యత కనబర్చాలి

## -జాబ్ మేళలో 48 మందికి ఉద్యోగావకాశాలు



ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు తమ తమ వృత్తుల్లో నైపుణ్యత చూపించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఎస్.డి.జి.ఎస్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో జాబ్ మేళా నిర్వహించారు. హాజరైన వివిధ కంపెనీల ప్రతినిధులు అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించి అర్హత పత్రాలను పరిశీలించి ఉద్యోగాలకు ఎంపిక చేశారు. జాబ్ మేళాకి 10 కంపెనీ ప్రతినిధులు హాజరు కాగా 48 మందికి వివిధ కంపెనీల్లో ఉద్యోగాల కోసం ఎంపిక చేశారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు వృత్తిలో నైపుణ్యత ప్రదర్శించి మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ ప్రాంత నిరుద్యోగ సమస్య పరిష్కారానికి జాబ్ మేళా ఏర్పాటు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కమిటీ కార్యదర్శి బైసాని రాంప్రసాద్, ఎంబీఏ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. నాగేంద్ర కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. పోలయ్య, నైపుణ్యాభివృద్ధి ప్లేస్ మెంట్ అధికారి తేజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే సుందరీకరణ సాధ్యం

## -గుడ్డం కోనేరు వద్ద క్లీన్ స్వీప్



ప్రజాభూమి, హిందూపురం టౌన్
ప్రజలందరూ ఐకమత్యంతో పట్టణాన్ని శుభ్రంగా ఉంచడం ద్వారా సుందరీ కరణ మరింత సాధ్యమవుతుందని మాజీ మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. క్లీన్ స్వీప్, క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా మంగళవారం పట్టణంలోని గుడ్డం కోనేరు వద్ద పరిశుభ్రత కార్యక్ర మాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్లీన్ స్వీప్ ఆంధ్ర ప్రదేశ్ లో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. పట్టణం పరిశుభ్రంగా ఉంటే మరింత పెద్ద ఎత్తున నిధులు మంజూరు అవుతాయని, ఇందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. అనంతరం గుడ్డం కోనేరు చుట్టుపక్కల ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తా, చెదారాన్ని తొలగిస్తూ పరిసర ప్రాంతాలను శుభ్రపరుస్తూ రహదారులను ఊడ్చి శుభ్రం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణలో అందరూ భాగస్వామ్యం అయినప్పుడే సంపూర్ణంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దిశగా ముందుకు సాగే అవకాశం ఉంటుందన్నారు. జూన్ 23వ తేదీ వరకు జరిగే కార్యక్రమంలో క్లీన్ హిందూపురంగా తీర్చిదిద్దాలని, అందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛత వైపు ఒక అడుగు ముందుకు వేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ శ్రీకాంత్, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ, తెలుగు యువత యుగంధర్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోవధ నిషేధ చట్టం అమలు చేయండి

## -వంగల శశిభూషణ్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల
బక్రీద్ పండుగ సందర్భంగా పట్టణంలో గోవధ జరగకుండా గోవధ నిషేధ చట్టాన్ని అమలు చేయాలని వంగల శశిభూషణ్ రెడ్డి, జేఏసీ కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, నవీన్, తిరుపాల్రెడ్డి, శ్రీరాములు, అనిల్ కుమార్ , వాజ్పాయ్, విష్ణు, అరుణ్ లు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం అర్బన్ స్టేషన్ లో సీఐ శ్రీరామ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోవులలో సకల దేవతలు కొలువై ఉన్నాయని ధర్మ శాస్త్రాలు చెబుతున్నాయని అన్నారు.అలాంటి శాస్త్రాలను హిందూ సమాజం పాటిస్తూ వస్తోందని అన్నారు. గో హత్య మహా పాతకం అని, గోవుల అక్రమ రవాణా, గోవధ పశు సంరక్షణ చట్టం 1977 ప్రకారం ఏ ప్రాంతంలో కూడా గోవులను వదించడం అక్రమంగా తరలించడం వంటి పనులు చేయకూడ దనే ఆదేశాలు ఉన్నాయని తెలిపారు.సదరు ఆదేశాలు పట్టణంలో అమలు పరిచేలా అధికా రులు చర్యలు తీసుకోవాలని అన్నారు. హిందువు ల మనోభావాలను గౌరవించాలని కోరామన్నారు. గోవధ లాంటి చర్యలకు ఎవరూ పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నియంత్రణ సామాజిక బాధ్యత"

## -- డీఎస్పీ శ్రీనివాసరావు



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట
తిరుపతి జిల్లా రేణిగుంట మండలం గాజులమండ్యం పోలీస్ స్టేషన్ పరిధి లో మంగళవారం "డ్రగ్స్ పై దండ యాత్ర 2.0" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డ్రగ్ డిటెక్షన్ పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించడంలో సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు పర్యవేక్షణలో డ్రగ్స్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సీఐ మంజునాథ రెడ్డి, ఎస్సై హరీష ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గంజాయి వినియోగం, సరఫరాపై కఠిన నిఘా కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో గంజాయి కేసుల్లో పట్టుబడిన వారు, పెడ్లర్ల చరిత్రను సేకరించి గుర్తిస్తున్నామని తెలిపారు. డ్రగ్ డిటెక్షన్ కిట్ల ద్వారా అనుమానితులకు పరీక్షలు నిర్వహిస్తున్నామని, పాజిటివ్ వచ్చిన వారిని డీ-అడిక్షన్ సెంటర్లకు పంపించి పునరావాసం కల్పించే చర్యలు చేపడుతున్నామని డీఎస్పీ వివరించారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డిని సంబంధం లేని కేసులో అక్రమ అరెస్ట్



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం
రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డిని మంగళవారం రూరల్ పోలీస్ స్టేషన్ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసిన తీరు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఎలాంటి ప్రత్యక్ష సంబంధం లేని కేసును ఆధారంగా చూపిస్తూ, దాదాపు ఒక్కటిన్నర సంవత్సరం తర్వాత అకస్మాత్తుగా అరెస్ట్ చేసి అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్కు తరలించడం పూర్తిగా కక్షపూరిత చర్యగా కనిపిస్తోంది. కోర్టు సెలవులను కూడా అనుకూలంగా ఉపయోగించుకుంటూ ముందుగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గన్మెన్లను తొలగించడం, ఇప్పుడు ఆయన సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డిని సంబంధం లేని కేసులో అక్రమంగా అరెస్ట్ చేయడం చూస్తుంటే, ఇది పూర్తిగా రాజకీయ వేధింపుల భాగమేనని స్పష్టమవుతోంది. తోపుదుర్తి సోదరులను రాజకీయంగా వేధించడం, ఇబ్బందులకు గురిచేయడం లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం ఇలాంటి దురుద్దేశపూరిత చర్యలకు పాల్పడుతోందనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ప్రజల తరపున నిరంతరం పోరాడుతున్న నాయకుల గొంతు నొక్కేందుకు అక్రమ కేసులు, అరెస్టులు ఆయుధాలుగా ఉపయోగించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం అని అన్నారు.

# ఘనంగా దేవాలయ వార్షికోత్సవం

## -జ్యోతులతో మహిళల ఊరేగింపు



ప్రజాభూమి, హిందూపురం టౌన్
మున్సిపల్ పరిధిలోని శ్రీకంఠపురం వడ్డెర్ల ఆరాధ్య దైవం పెద్దమ్మ, దుర్గమ్మ, సుంకులమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. వడ్డెర కులస్తులు మంగళవారం ఉదయం నుండే పూజలు ప్రారంభించారు. ఆలయంలో వెలసిన మూలవిరాట్ ను వివిధ రకాల పుష్పాలు, అలంకరణ సామాగ్రితో ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు బియ్యం పిండి, బెల్లంతో తయారు చేసిన సిలిమిడిని ప్రత్యేకంగా అలంకరించుకుని జ్యోతులతో ఊరేగింపుగా దేవాలయం చేరుకున్నారు. అమ్మవారికి జ్యోతులతో నైవేద్యం అర్పించి పూజలు నిర్వహించారు. మహా మంగళారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, మాజీ మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ తదితరులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో ఆయా నాయకులను ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వడ్డేర సంఘం అధ్యక్షులు రంగప్ప, ప్రసాద్, పట్టణ టిడిపి అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి దుర్గా నవీన్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి దుర్గా నాని, నాయకులు సునీల్ కుమార్ర శివ, గోవిందా, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల దీక్షలు

## -ఎనిమిది రోజులుగా నిరసన



ప్రజాభూమి, హిందూపురం టౌన్
మున్సిపాలిటీ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన దీక్షలు కొనసాగుతున్నాయి. కార్మికుల దీక్షలు మంగళవారం నాటికి ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి విఆర్ రాము, సిఐటియు సీనియర్ నాయకులు కల్లూరు రాజప్ప దీక్షా శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. కార్మికుల న్యాయమైన సమస్యలపై అధికారులు స్పందించి విశ్రాంతి పొందిన, మరణించిన 20 కుటుంబాల సభ్యులకు వెంటనే పని కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులు 25 సంవత్సరాలుగా రిటైర్డ్ అయ్యే వరకు ఎలాంటి ప్రయోజనాలు, పెన్షన్, ఇతర సౌకర్యాలు ఏమీ లేదని, కనీసం ఆయా కుటుంబ సభ్యులకు పని కల్పించి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం, అధికారులపై ఉందన్నారు. కార్మికులకు న్యాయం జరగని పక్షంలో కార్మికులంతా సమ్మెలోకి వెళ్లి జిల్లా వ్యాప్త పోరాటం నిర్వహిస్తామని, ఇందుకు మునిసిపల్ కమిషనరే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు మురళి, నరసింహమూర్తి, కోశాధికారి మల్లయ్య, సహాయ కార్యదర్శి చంద్రశేఖర్ కుమార్, ఉపాధ్యక్షులు రామాంజనప్ప, ప్రదీప్, వినోద్, అనిల్, మహిళా నాయకురాలు కవిత, ఈశ్వరమ్మ, సుబ్బలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నాయుడుపేటలోని ఆపరేషన్ క్లీన్ స్వీప్



ప్రజా భూమి ప్రతినిధి : నాయుడుపేట..
తిరుపతి జిల్లా నాయుడుపేటలోని ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా ఈరోజు ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాలలోని బ్లాక్ స్పాట్స్ మరియు కల్వెర్ట్ ల వద్ద క్లీనింగ్ కార్యక్రమం చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎన్ జి ఓ లు, అసోసియేషన్ ల వారు మరియు ప్రజలు అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మునిసిపల్ కమీషనర్ షేక్ ఫజులుల్ల పిలుపునివ్వడం జరిగింది.

# సూళ్లూరుపేటలో విషాదం.. చెట్టుకు ఉరేసుకుని గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య !



ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట
తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో విషాద ఘటన చోటుచేసుకుంది. అయ్యప్ప గుడి వెనుక యశోద టవర్స్ -- నెర్రికాలువ మధ్య ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి వివరాల కోసం పోలీసులు ఆరా తీస్తున్నారు.

# పిడుగుపాటుకు యువకుడి మృతి.. కారుమంచివారి కండ్రిగలో విషాదం !



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట
నాయుడుపేట మండలంలోని కారుమంచివారి కండ్రిగ గ్రామంలో పిడుగుపాటుకు తోప్పని యశ్వంత్ (22) మృతి చెందాడు. గ్రామ సమీపంలోని పంట పొలాల వద్ద స్నేహితులతో కలిసి క్రికెట్ ఆడుతుండగా ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. పిడుగుపాటుతో తీవ్రంగా గాయపడిన యశ్వంత్‌ను వెంటనే నాయుడుపేటలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అయితే పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. యువకుడి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకోగా కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

బుధవారం 27 మే 2026

# పులివెందులలో పందుల దొంగల బీభత్సం

## పందుల యజమానిపై బీర్ బాటిళ్లు, రాళ్లతో దొంగల దాడి

### -ఒకరికి గాయాలు, పలు వాహనాలు ధ్వంసం -బత్తలపల్లి వద్ద దొంగను పట్టుకున్న సీఐ శ్రీరామ్

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణములో మంగళవారం తెల్లవా రు జామున ఏడు మంది పందుల దొంగలు బీభత్సం సృష్టించారు. సినిమా తరహాలో వెంబడిస్తున్న వాహనాలపై రాళ్లు, బీరు సీసాలు విసురుతూ, అడ్డు వచ్చిన వాహనాలను ఢీ కొట్టుకుంటా పోతూ అటు పోలీసులను, ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు. ఈ దాడులలో మూడు వాహనాలు ఒక ద్విచక్ర వాహనం ధ్వంసం అయ్యాయి. ఇరువురికి గాయాలయ్యాయి. బాధితుడు అంజనప్ప కథనం మేరకు పట్టణంలోని చందమామ డాబా సమీపంలో మంగళవారం తెల్లవారుజామున కొంతమంది వ్యక్తులు బొలెరో వాహనంలో పందులు పడుతూ ఉ ండడంతో స్థానికంగా ఉన్న ఒక వ్యక్తి ఎవరు మీరు అని ప్రశ్నించగా దుండగులు ఆయనపై బీరు సీసాలతో దాడికి పాల్పడ్డారు దీంతో ఆ వ్యక్తి పందుల యజమాని అంజనప్పకు సమాచారం ఇవ్వడంతో ఈ విషయం తెలుసుకున్న అంజన్నప్ప ముందుగా పోలీసులకు సమాచారం అందించి తన కుమారు లతో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఇది గమనించిన పందుల దొంగలు వారిపై రాళ్లు, బీరు సీసాలు విసురుకుంటూ వెళుతూ గట్టిగా కేకలు వేస్తూ అధిక వేగంతో వాహనం నడుపుకుంటూ పరారయ్యారు. పందుల దొంగలను పట్టుకునేందు కు పోలీసుల సహాయంతో దొంగల వాహనాన్ని అంజనప్ప మరొక వాహనం,ద్విచక్ర వాహనాలతో వెంబడించారు. ముదిగుబ్బ వైపు వెళ్తున్నారని సమాచారం రావడంతో దొంగల వాహనాన్ని పట్టుకునేందుకు పోలీసులు నల్లగొండ వారి పల్లెలో ఒక వ్యక్తికి తెలియజేశారు. ఆ వ్యక్తి వారిని నిలిపేందుకు వెళ్లడంతో దొంగల వాహనం ఆయన కారును ఢీ కొట్టి పరారయ్యారు.అనంతరం పోలీసు లు అంబకపల్లి ప్రజలకు సమాచారం అందించారు. అక్కడ ఉన్న ప్రజలు రోడ్డుకు అడ్డంగా పెద్ద పెద్ద రాళ్లను అడ్డుపెట్టారు అయినా వాటిని కూడా ఢీ కొట్టి వాహనంలో పరారయ్యారు. మరొక గ్రామం





వద్ద ట్రాక్టర్ ట్రాలీని అడ్డు పెట్టడంతో ట్రాలీని ఢీ కొట్టి ముదిగుబ్బ వైపు వెళ్లారు. ఆ దొంగల వాహనం వెంటే వారిని పట్టుకునేందుకు పోలీసు వాహనం మరో వాహనం వెంటపడ్డారు. పోలీసుల ను చూసి కూడా భయపడకుండా రాళ్లు సీసాలు రువ్వుతూ బీభత్సం సృష్టించారు.అయినా కూడా వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని సీఐ శ్రీరామ్ వారిని వెంబడిస్తూ వెళ్లారు. పోలీసు వాహనానికి పందుల యజమాని వాహనానికి దొరక్కుండా దొంగలు వాహనంపైరాళ్లు, సీసాలు విసురుకుం టూ వెళ్లారు. బత్తలపల్లి సమీపంలో పందుల యజమాని అంజనప్ప వాహనాన్ని వారి వాహనంతో ఢీకొట్టడంతో పూర్తిగా ధ్వంసం అయింది. ఈ సంఘటనతో దొంగల వాహనం కూడా పూర్తిగా ధ్వంసం అయి రోడ్డు పక్కన ఆగిపోయింది. పందుల దొంగలు ఇక రండిరా మా బార్డర్ లోకి వచ్చారు మీ కథ చూస్తామం టూ వారిపై రాళ్ళు రువ్వడం మొదలుపెట్టారు. పందుల యజమాను లు వాటిని లెక్కచేయ కుండా వారిపైకి వెళ్లడంతో కొంతమంది పరుగులు తీశారు. వారిని పోలీసులు వెంబ డించారు. కొంతమంది వ్యక్తులు బహిర్భూమికి పోయిన వ్యక్తి బండిని తీసుకొని ఉడా యించే ప్రయత్నం చేశాడు. పారిపోతున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని మిగతా వ్యక్తులను పట్టుకునేందుకు సీఐ శ్రీరాం అనంతపురం చేరుకొని విచారణ చేపట్టారు. ఏది ఏమైనా పటికి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఇలాంటి దొంగలను కఠినంగా శిక్షించాలని ప్రజల కోరుతున్నారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు పులివెందులలో రెండు మూడు జరిగినట్లు కూడా సమాచారం.

# బీటెక్ రవిని కొనే దమ్ము మీకుందా

- ఎంపిటిసి ఏ విధంగా టిడిపికి ఏకగ్రీవం ఇచ్చారు సమాధానంచెప్పాలి
- వైఎస్సార్సీపీ బ్లాంక్ చెక్ ఆఫర్‌ను తిరస్కరించా -బీటెక్ రవి

ప్రజాభూమి,-పులివెందుల

పులివెందుల ప్రాంతంలో బీటెక్ రవిని కొనే మొగోడు పుట్టలేదని, దమ్ముంటే ఉలిమెల్ల తోటలో ఏం జరిగిందో జగన్ అవినాష్ రెడ్డిలు సమాధానం చెప్పాలని గత ఎన్నికల్లో తన ఓటమికి సొంత పార్టీ వారే వెన్నుపోటు పొడిచారని,వైఎస్సార్సీపీ నేతలు కోట్లు ఆఫర్ చేసినా లొంగకుండా ధర్మబద్ధంగా నిలబడ్డానని పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి అన్నారు.మంగళవారం పులివెందుల పట్టణంలోని టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014 ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల సమయంలో పులివెందుల నియోజకవర్గానికి సంబంధించి ఉలిమెళ్ల తోటలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డిలతో తాను స్వయంగా సమావేశమయ్యానని ఆయన అన్నారు.ఆ రోజు మీరు ఏ డబ్బులకు లాలూచీ పడి కసనూరు ఎంపీటీసీని టిడిపి బ్యానర్‌పై ఏకగ్రీవంగా చేశారో జగన్ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఉలిమెళ్ల తోటలో ఎలాంటి చర్చలు జరగలేదని జగన్ ప్రమాణం చేసి చెప్తే తాను రాజకీయాల నుండి తప్పుకోవడానికి సిద్ధమని సవాల్ విసిరారు. అమరావతి రాజధాని తీర్మానం సమయంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయాలని,లేదా ఓటింగ్‌కు దూరంగా ఉండాలని వైఎస్సార్సీపీ పెద్దలు తనకు రూ 12 కోట్లు కాదు,ఏకంగా రూ 15 కోట్లు ఆఫర్ చేశారని ఆయన అన్నారు. అప్పట్లోనే చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లానని,చివరకు ఆ ప్రలోభాలకు లొంగకుండా అమరావతికి అనుకూలంగా, వైఎస్సా ర్సీపీ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేసి నిలబడ్డా నని ఆయన స్పష్టం చేశారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో మొదటిసారి సీబీఐ విచారణ కోరుతూ కోర్టుకు వెళ్ళింది తానేనని రవి గుర్తు చేశారు. కేసు అడ్మిట్ అయిన తర్వాత భయపడిపోయిన వైఎస్సార్సీపీ ముఖ్య నేతలు తనతో పాటు ఆది నారాయణ రెడ్డి వద్దకు వచ్చి,కేసు వెనక్కి తీసుకుంటే బ్లాంక్ చెక్ ఇస్తామని,రూ 20 కోట్లు లేదా రూ 30 కోట్లు ఎంతైనా రాసుకోవచ్చని ఆఫర్ చేశారని ఆయన అన్నారు.ఆ ఆఫర్‌ను తిరస్క రించి కోర్టులో పోరాడడం వల్ల ఈరోజు జగన్ మోహన్ రెడ్డి,అవినాష్ రెడ్డిలు ముద్దాయిలుగా నిలబడ్డారన్నారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి అయినప్పుడు బ్రాహ్మణి స్టీల్స్‌కు సంబంధించిన ఎలక్ట్రికల్ వర్క్ కాంట్రాక్టును ఎల్ అండ్ టీ కంపెనీకి ఇప్పించినందుకు గాను వైఎస్సార్సీపీ నేతలు 5% కమిషన్ కింద రూ 15 కోట్లు మాట్లాడారని,అందులో అడ్వాన్స్‌గా వచ్చిన రూ 6 కోట్లతోనే ఇల్లు కట్టుకున్నారని ఆయన అన్నారు.తొమ్మిది నెలలు కష్టపడి అరటి పంట పండించే పులివెందుల అరటి రైతుల నుండి టన్నుకు ఇంత అని కమిషన్లు వసూలు చేసి




వ్యాపారులతో చేతులు కలిపి రైతులను దోచుకున్న నీచమైన చరిత్ర జగన్మోహన్ రెడ్డి ది అవినాష్ రెడ్డి అన్నారు.వైఎస్ వివేకా హత్య కేసులో సునీతమ్మ ఒత్తిడి పెంచడంతో,కేసు నుండి తప్పించుకోవడా నికి, షెల్టర్ పొందడానికి తాను బీజేపీలోకి వెళ్తానని సాక్షాత్తు జగన్మోహన్ రెడ్డి తన చెల్లెలు సునీతతో అన్న విషయం వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు.గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో తనను రెండు సార్లు అక్రమంగా జైలుకు పంపినా,ప్రైవేట్ వ్యక్తులతో కిడ్నాప్ చేయించి ముసుగులు వేసి పిస్టల్స్ పెట్టి చంపుతామని బెదిరించినా తాను ఎక్కడా లొంగలేదని రవి గుర్తుచేశారు. జగన్ మోహన్ రెడ్డి లాగా తాను గోల్డెన్ స్పూన్‌తో పుట్టలేదని,ఒక సాధారణ టీచరు కొడుకుగా కష్టపడి పైకొచ్చానని ఆయన అన్నారు.దమ్ముంటే తన సవాళ్లకు జగన్ నేరుగా సమాధానం చెప్పాలని బీటెక్ రవి సవాల్ విసిరారు.

# కడప-చెన్నై జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

## - ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు -- పార్సిల్ లారీ ఢీ

### -20 మందికి గాయాలు, ఐదుగురి పరిస్థితి విషమం

ప్రజాభూమి, సిద్ధవటం:



కడప-చెన్నై జాతీయ రహదారిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. సిద్ధవటం మండలంలోని కనుమలోపల్లి వద్ద నీలకంఠేశ్వర స్వామి ఆలయం సమీపంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, పార్సిల్ లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, శ్రీకాళహస్తి నుండి హైదరాబాద్‌కు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, ముంబై నుండి చెన్నైకి వెళ్తున్న పార్సిల్ లారీని ఢీకొట్టింది. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 34 మంది ప్రయాణికులు ఉన్నారు. ఒక్కసారిగా భారీ శబ్దం రావడంతో గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. ఘటనలో సుమారు 20 మంది ప్రయాణికులకు గాయాలు కాగా, వారిని 108 అంబులెన్స్‌ల ద్వారా కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించిచికిత్స అందిస్తున్నారు. వీరిలో ఐదుగురికి తీవ్ర గాయాలైనట్లు వైద్యులు తెలిపారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే రాజంపేట అర్బన్ సీఐ నాగార్జున, కడప తాలూకా సీఐ నరసింహారాజు, టిటిఆర్‌పి సీఐ మహమ్మద్ బాబి, ఎస్సైలు హారిక, శ్రీనివాసులు, తులసి నాగప్రసాద్ తదితరులుసంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. హైవేపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనపై సిద్ధవటం మండల ఎస్సై హారిక ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కడపలో స్వచ్ఛ సర్వేక్షన్ పర్యటన

## మునిసిపల్ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర

ప్రజా భూమి, కడప సిటీ :



సోమవారం కడప నగరపాల క సంస్థ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర మార్నింగ్ విజిట్ లో భాగంగా నేడు కడప నగర శీలో స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగ శీగా విస్తృత పర్యటన నిర్వ హించారు.ఈ సందర్భంగా నగర పరిధిలోని ఉక్కాయిపల్లి, పుట్లంపల్లి, ప్రాంతాలలో ఉన్న మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్లను సందర్శించి అక్కడ జరుగుతున్న తడి,పొడి వ్యర్థ ల వేరు చేయడం రీసైక్లింగ్ ప్ర క్రియలను పరిశీలించారు.వ్య ర్థాలను సమర్థవంతంగా వర్గీ కరించి పునర్వినియోగానికి పంపించే విధానంపై అధికారు లకు సూచనలు ఇచ్చారు.సెశీ టర్లలో శుభ్రత,నిర్వహణ,య శీత్రాల పనితీరు అంశాలను సమీక్షించి,పనితీరును మరింత మెరుగుపరచాలని ఆదేశిశీ చారు.జి.టి.ఎస్ స్టేషన్‌ను త నిఖీ చేసి నగరంలోని వివిధ ప్రాంతాల నుండి సేకరించిన చెత్తను సమయానికి తరలిం చడం,నిల్వ విధానం,వాహన ల రాకపోకలు,శుభ్రత ప్రమా ణాలను పరిశీలించారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఉన్న ఎం ఆర్ ఎఫ్సెంటర్,సి.డివ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్‌ను కూడా అ యనపరిశీలించారు. నిర్మాణ వ్యర్థాలను సేకరించడం, వేరు చేయడం,తిరిగి ఉపయోగించ కునే విధానాలను సమీక్షించా రు.సి,డి వ్యర్థాల సరైన నిర్వా హణ ద్వారా పర్యావరణానికి కలిగే నష్టాన్ని తగ్గించవచ్చని పేర్కొంటూ,ప్లాంట్ పనితీరు ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారుల కు దిశానిర్దేశం చేశారు.ఈ ప ర్యటనలో పబ్లిక్ హెల్త్ అధికా రులు,ఇంజనీరింగ్ అధికారు లు పాల్గొన్నారు.

# సర్ నిర్వహణ సన్నాహక ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి..!

## - ఈఆర్వోలను ఆదేశించిన జిల్లా కలెక్టర్

## డా. శ్రీధర్ చెరుకూరి

ప్రజాభూమి ప్రతినిధి,కడప:



ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం నిర్వహణకు సంబంధించి సన్నాహక ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం విజయవాడ నుండి సర్ నిర్వహణ, సన్నాహక చర్యలపై.. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జి. సాయి ప్రసాద్, రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ తో కలిసి.. అన్ని జిల్లాల కలెక్టర్లతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కలెక్టరేట్ లోని తన ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, డిఆర్వో, ఆర్డీవోలు, ఈఆర్వోలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రక్రియ అమలు, చేపట్టాల్సిన సన్నాహక కార్యక్రమాలపై వారు అన్ని జిల్లాల కాలెక్టర్లతో సమగ్రంగా సమీక్షించారు. విసి ముగిసిన అనంతరం ఈఆర్వోలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, ఎన్నికల కమిషన్ వారి ఆదేశాల మేరకు.. ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓల నియామకం, వారి విధుల నిర్వహణ, శిక్షణ కార్యక్రమాలు, రాజకీయ పార్టీలతో సమావేశాల నిర్వహణ, ఎన్యూమరేషన్ ఫారమ్‌ల తయారీ మరియు ముద్రణ, బీఎల్ఓలకు ఫారమ్‌లు మరియు కిట్ల పంపిణీ, గౌరవ వేతనాల చెల్లింపు తదితర ప్రక్రియలను పక్కాగా చేపట్టాలని సూచిస్తూ దిశానిర్దేశం చేశారు.అదేవిధంగా వాలంటీర్ల నియామకం, సహాయ కేంద్రాల ఏర్పాటు, మీడియాతో సమన్వయం, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్, బీఎల్ఓ వివరాల నవీకరణ, ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలను కూడా పటిష్టంగా చేపట్టాలని.. సర్ కార్యక్రమం పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు

# క్షయ వ్యాధి పట్ల జాగ్రత్తలు వహించాలి

ప్రజాభూమి,పులివెందుల

క్షయ వ్యాధి పట్ల జాగ్రత్తలు వహించాలి అని డిప్యూటీ డిఎం హెచ్ ఓ ఖాజా మొహిద్దిన్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు జేషిత లు అన్నా రు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీవీ ముక్తభారత్- అభియాన్ కార్యక్రమంలో భాగంగా నూరు రోజుల టీబీ వ్యాధిపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో ఖాజా మొహిద్దిన్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు జిషిత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శాంత కుమార్ ప్రత్యూష, డి పి హెచ్ ఓ సుబ్బారెడ్డి, ఎం పి హెచ్ ఎస్ సతీష్ కుమార్, టిబి సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, పిపిఎం శివ శంకర్ ల్యాబ్ సూపర్వైజర్ కుమార్ లు హాజరై వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు. టీబీ వ్యాధి పట్ల జాగ్రత్త వహిస్తూ మందులను సకాలంలో వేసుకోవాలన్నారు. ముఖ్యంగా పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని వారికి సూచించారు.దగ్గు, సాయంత్రం వేళల్లో జ్వరం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే ఆసుపత్రులలో టీబీ పరీక్షలు చేయించుకోవాలన్నారు. అనంతరం60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, టీబి నయమైన వ్యాధిగ్రస్తులకు, వారి కుటుంబ సభ్యులకు 128 మందికి ఎక్స్రేలు తీయించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




# బీసీ కుటుంబాలకు పథకాల అమలుపై ఇంటింటా సర్వే




ప్రజాభూమి, సిద్ధవటం: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు బీసీ సామాజిక వర్గ ప్రజలకు అందుతున్నాయా లేదా అనే అంశంపై మండలంలోని ఉప్పరపల్లె, సాయి నగర్ గ్రామాల్లో మంగళవారం ఇంటింటా సర్వే నిర్వహించారు. బీసీ కమిషన్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ సర్వేలో చేనేత కార్మికుల కుటుంబాలకు పథకాల అమలు పరిస్థితిని పరిశీలించినట్లు పంచాయతీ కార్యదర్శి సునీల్ తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లార్వా నివారణపై ఇంటింటి సర్వే



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని పి.కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విద్యాధికారి రంగ లక్ష్మి ఆధ్వర్యంలో సిద్ధవటం రెడ్డివారి వీధి, పోలీస్ లైన్ ప్రాంతాల్లో మంగళవారం వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించారు. లార్వా ఉత్పత్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనరసమ్మ మాట్లాడుతూ కూలర్లు, పూల కుండీలు, కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ గ్లాసుల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. వారానికి ఒకసారి పాత నీటిని పూర్తిగా తొలగించాలని తెలిపారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని, అనారోగ్య సమస్యలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శారద, హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య, ఏఎన్ఎం అంజనమ్మ, ఆశా వర్కర్ ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలకు అవగాహన



ప్రజాభూమి, ఒంటిమిట్ట: బడి పండగ కార్యక్రమంలో భాగంగా ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారులు వీరశేఖర్, బ్రహ్మయ్య లు మంగళవారం హరిజనవాడ, నరసన్నగారి పల్లె ప్రాంతాల్లో పర్యటించి ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. విద్యార్థుల సౌకర్యాలు, బోధన విధానాలను పరిశీలించి తల్లిదండ్రులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరుతూ ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ విద్య, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బోధన వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

# రాబోయే బక్రీద్ పండగను పురస్కరించుకొని ముస్లిం మత పెద్దలతో శాంతి భద్రత గురించి చర్చ

## - టూ టౌన్ సీఐ శ్రీహరి



ప్రజా భూమి, కడప సిటీ:

సోమవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ముందు వస్తున్న బక్రీద్ పండగ గురించి ముస్లిం మత పెద్దలతో సి ఐ శ్రీహరి స మావేశం నిర్వహించారు. బక్రీద్ పండుగ నేపథ్యంలో ఎలాం టి ఇబ్బందులు లేకుండాముశీ దస్తు చర్యలలో భాగంగా స మావేశం ఏర్పాటులో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సం ఘటనలు జరగకుండా చూడా లని,సంతోషంగా, ప్రశాంతంగ పండుగ జరుపుకోవాలని సూ చించారు.జంతుబలి, గోవధ చేయడం వంటివి చేయకూడ దు అని,అలాంటి సమాచారం ఉన్నా వెంటనే తెలియజేయా లని అన్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిశీచ్చారు. ఈ సమావేశంలో ఎస్ ఐ ఎన్ ఎం డి రఫిక్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

## - మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో పెద్దరంగాపు రం గ్రామంలో మునిసిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి , గ్రామస్థులతో కలిసి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామం లో నెలకొన్న సమస్యలను వైయస్ మనోహర్ రెడ్డి దృష్టికి గ్రామ ప్రజలు తీసుకొచ్చారు. పెండింగ్ లో ఉన్న యూజీడి పనులను , సి సి రోడ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని సమస్యను ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డితో మాట్లాడి పూర్తి చేయించేందుకు కృషి చేస్తానని గ్రామ ప్రజలకుహామీఇచ్చారు. త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు వల్లెపు వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, వైసీపీ నాయకులు రాజుల పురుషోత్తం రెడ్డి, డీలర్ వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు వెన్నపూస రామకృష్ణా రెడ్డి, చంద్ర, అంకాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ తరగతులు

ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని వైయస్సార్ ఇస్తాలో నిరుద్యోగ యువతీ యువకులకు రాష్ట్ర ప్రభుత్వం, ఏపీ ఎస్ ఎస్ డి సి- పి ఎం కె వి వై ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు వైఎస్ఆర్ ఇస్తా ఇంచార్జ్ దివాకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.డిజిటల్ మిత్ర, ఎలక్ట్రిక్ వెహికల్ సర్వీస్ టెక్నీషియన్లకు సంబంధిం చి ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నా రు. డిజిటల్ మిత్ర శిక్షణ కొరకు పదవ తరగతి, ఇంటర్మీడియట్ పాసై ఉండాలన్నారు. ఆన్లైన్ ప్రభుత్వ సేవలు,మీసేవ,ప్రైవేట్ కంపెనీలలో జాబ్స్,నెట్ బ్యాంకింగ్ సేవలకు ఈ శిక్షణ ఎంత గానో ఉపయోగపడు తుందన్నారు.ఎలక్ట్రిక్ వెహికల్ సర్వీస్ టెక్నీషియన్ శిక్షణ కొరకు పదవ తరగతి ఇంటర్మీడియట్ ఐటిఐ డిప్లమో చదివిన వారై ఉండాలన్నారు. ఈ శిక్షణలో ఖర్చు లేకుండా ఉండడంతో పాటు ఉచిత ప్రభుత్వ స్టడీ మెటీరి యల్, లైవ్ ప్రాక్టికల్స్,కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన పిఎంకెవివై సర్టిఫికేట్ అందజేయడం జరుగుతుందన్నారు శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు, ప్లేస్మెంట్స్ నిర్వహిస్తామని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 9640015507 నంబర్ ను సంప్రదించా లని ఆయన కోరారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ, డ్రగ్స్ నియంత్రణపై సమన్వయంతో చర్యలు చేపట్టాలి -: జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్.

- ● బ్లాక్ స్పాట్ల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు అమలు చేయాలి.
- ● మాదక ద్రవ్యాల నిర్మూలనకు అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలి.



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

జిల్లాలో ఇటీవల నిర్వహించిన బస్సు యాత్ర అనంతరం రహదారి భద్రత, బ్లాక్ స్పాట్ల గుర్తింపు, మాదక ద్రవ్యాల నియంత్రణకు సంబంధించి చేపట్టిన చర్యలపై జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు తో కలిసి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, ఎన్‌సీఓఆర్‌డీ జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించి అధికారులకు దిశానిర్దేశం చేశారు.మంగళవారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన ఈ సమావేశంలో నేషనల్ హైవే అధికారులు, రవాణా శాఖ అధికారులు, పోలీస్ శాఖ, డ్రగ్స్ నియంత్రణ విభాగం తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా జాతీయ రహదారులపై ప్రమాదాలకు కారణమవుతున్న బ్లాక్ స్పాట్లను గుర్తించి అక్కడ తక్షణమే హెచ్చరిక బోర్డులు, రోడ్డు మార్కింగ్‌లు, రిఫ్లెక్టర్లు, వీధి దీపాలు, స్పీడ్ నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఇదివరకే రహదారి భద్రతకు సంబంధించి చేపట్టిన బస్సు యాత్రలో గుర్తించిన బ్లాక్ స్పాట్ల వద్ద రహదారి ప్రమాద నివారణ చర్యలకు సంబంధించి జాతీయ రహదారి అధికారులను తక్షణమే వారి నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 60 రోజుల నిర్దిష్టకాల పరిమితితో రహదారి ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉన్న ప్రదేశాలను గుర్తించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ రహదారులలో ముఖ్యంగా మరమ్మత్తునకు గురయ్యన వాహనాలు మరియు నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నిలుపకుండా తొలగించవలసింది తొలగించ తొలగించాల్సిందిగా జాతీయ రహదారి అధికారులను మరియు పోలీసు అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించేందుకు రహదారుల ప్రయాణించే డ్రైవర్లకు, వాహన యజమానులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు సంబంధించి జిల్లాలో కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. యువతను డ్రగ్స్ బారిన పడకుండా రక్షించేందుకు విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అనుమానాస్పద ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనలో పోలీస్ శాఖ అప్రమత్తంగా పనిచేస్తోందని తెలిపారు. అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల సహకారంతో డ్రగ్స్ నియంత్రణలో మరింత ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో చేపట్టిన చర్యలను వివరించారు. రహదారి భద్రత, మాదక ద్రవ్యాల నియంత్రణ అంశాలలో శాఖల మధ్య సమన్వయం పెంచి సమర్థవంతంగా పనిచేయాలన్నారు.ఈ సమావేశంలో నేషనల్ హైవే అధికారులు, రవాణా శాఖ అధికారులు, పోలీస్ అధికారులు, డ్రగ్స్ నియంత్రణ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ పి సచివాలయం కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న తిరుపతి జిల్లా కలెక్టర్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.




ఏపీ సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలపైన సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేసిన ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ మరియు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (స్పెషల్ సీఎస్) జి. జయలక్ష్మి .ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుండి 22 ఏ, భూపరిపాలనకు రిసర్వే,పట్టాదారు పాస్ బుక్, మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్,వి ఆర్ ఎస్‌కు సంబందించిన తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు లతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ మరియు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (స్పెషల్ సీఎస్) జి. జయలక్ష్మి... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుండి భూపరిపాలన, రెవెన్యూలకు సంబందించి 22 ఏ, వెబ్ ల్యాండ్, పట్టాదారు పాసు బుక్స్ పంపిణి, రీ సర్వే, మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్, ఐవిఆర్ఎస్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ మరియు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (స్పెషల్ సీఎస్) జి. జయలక్ష్మి. నిర్వహించగా జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డా, ఎస్. వెంకటేశ్వర్ పాల్గొన్నారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 22 ఏ,వెబ్ ల్యాండ్, పట్టాదారు పాసు బుక్స్ పంపిణి, రీ సర్వే, మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్,ఐవిఆర్ఎస్ తదితర అంశాలపై ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ సి సి ఎల్ మరియు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (స్పెషల్ సీఎస్) జి. జయలక్ష్మి దిశా నిర్దేశం చేసారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు. తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్ డి ఓ లు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్. భరత్ నాయక్, రోజ్ మాండ్ , ల్యాండ్ అండ్ సర్వే అధికారి అరుణ్ కుమార్, సెక్షన్ సూపరింటెండెంట్స్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సురుటుపల్లి ఆలయంలో ఘనంగా గురుగ్రహ రాశి ప్రవేశ పరిహారపు పూజలు

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి అరుణానది తీరాన ప్రసిద్ధిగాంచిన శ్రీపల్లికొండేశ్వరస్వామి ఆలయంలో గురుగ్రహ రాశి ప్రవేశ పరిహారపు పూజలు ఘనంగా నిర్వహించారు. గురుగ్రహం మిధున రాశి నుండి కర్కాటరాశిలోకి మంగళవారం ప్రవేశించిన నేపథ్యంలో గురు పరిహారపు పూజలను విశేషంగా జరిపారు.సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పద్మనాభరాజు ఆధ్వర్యంలో కార్యనిర్వహణ అధికారిని లత పర్యవేక్షణలో పరిహారపు పూజలు నిర్వహించారు.ఇందులో భాగంగానే తిరుపతి టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు,తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు శ్రీమతి పనబాక.లక్ష్మి, సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీ కూరపాటి శంకర్ రెడ్డి కుటుంబ సభ్యులు,టీటీడీ పాలకమండలి సభ్యులు శ్రీనరేష్ తదితరులు ముఖ్య అతిథులుగా గురుపరిహార పూజలకు హాజరయ్యారు.పరిహారపు పూజలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేసన్,రుద్ర మూర్తి బృందం దేవస్థానం ప్రదోష మండపం నందు 9 అడుగుల పొడవుతో వృషభవాహనంపై చందనకాపు అలంకార సోభితుడైన దక్షిణామూర్తిస్వామి ప్రతిమను ఏర్పాటుచేసి పరిహార సంకల్పంములు నిర్వహించారు. అనంతరం ఆలయం నందు గల శ్రీదంపతి సమేత దక్షిణామూర్తిస్వామి వారికి ప్రత్యేక అలంకారం చేసి వివిధ పుష్పాలు ఆవరణములతో సుందరంగా అలంకరించి గురుసంచార పూజలో పాల్గొన్న భక్తులకు పరిహార అర్చనలు జరపడం జరిగినది. మధ్యాహ్నం 11:00 గం.లకు నవగ్రహంలోని గురుభగవాన్ స్వామికి, నవగ్రహములకు వివిధ పంచామృతములతో,సుగంధద్రవ్యాలతో మహాభిషేకం నిర్వహించి ధూప దీప నైవేద్యములు సమర్పించడం జరిగినది. గురురాశి ప్రవేశాన్ని పురస్కరించుకొని ప్రత్యేకంగా యాగశాలలో కలశాలు ఏర్పాటు చేసి హోమం నిర్వహించారు.అనంతరం కలసజలాలతో నవగ్రహాలలో గురు భగవాన్కు అభిషేకం నిర్వహించి వివిధ పుష్పాలతో అలంకరించి మహాహారతి ఇచ్చారు. ముఖ్యంగా గురు మిధున రాశి నుంచి కర్కాటక రాశిలోకి మారిన నేపథ్యంలో మేషం,కుంభం,తులా, సింహం,కర్కాటకం,ధనుస్సు,వృషభం తదితర రాశులకు సంబంధించిన వారు పెద్ద ఎత్తున గురు పరిహార పూజలో పాల్గొని పరిహార సంకల్ప అర్చనలు చేయించుకుని స్వామి వారి ప్రసాదములు స్వీకరించడం జరిగినది.కాగా గురు రాశి ప్రవేశ పూజలకు సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీ కూరపాటి శంకర్ రెడ్డి చందన కాపు అలంకారం, పుష్పాలంకరణకు ఉబయదారులుగా వ్యవహరించగా,తమిళనాడు పొన్నేరికి చెందిన శ్రీమనోహర్ రెడ్డి ప్రసాదం,హోమం ఉభయదాతలుగా, శ్రీసిటీ ఎండి శ్రీరవీంద్ర సన్నా రెడ్డి అన్నదానం ఉభయదాతలుగా వ్యవహరించడం జరిగింది. వీరందరికీ ఆలయ చైర్మన్ పద్మనాభ రాజు, కార్యనిర్వహణాధికారిణి లత స్వామి వారి దర్శనం పరిహార సంకల్పం చేయించి ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదములు అందజేశారు.ఈ కార్యక్రమంలో పిచ్చాటూరుకు చెందిన వ్యాపారవేత్త మునిశేఖర్ నాయుడు, సతీష్ నాయుడు,చంద్రశేఖర్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జాన్సన్,మోహన్ రెడ్డి,ఆలయ పాలక మండల సభ్యులు హంసరుద్రయ్య, శ్రీనివాసులు,కృష్ణయ్య యాదవ్,జయంతి మునికుమార్,దేవిధనశేఖర్ అర్చకులు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

## ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

ప్రజాభూమి ప్రతినిధి సత్యవేడు



ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు.మంగళవారం ఉదయం నాగలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బడి పిలుస్తోంది కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉండటం వల్ల వారు బోధించే విద్య శ్రేష్టమైనదిగా ఉంటోందని ఎమ్మెల్యే అభివర్ణించారు.అలాగే విద్యార్థులకు నాణ్యమైన భోజనం, పాఠ్యపుస్తకాలు, ఆట వస్తువులు వంటి అనేక రకాల సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని ఎమ్మెల్యే వివరించారు. తల్లికి వందనం పేరిట ప్రతి పేద విద్యార్థికి ప్రభుత్వం ఏటా ?15 వేలు చొప్పున అందించి ఆర్థికంగా ఆదుకుంటుందని ఎమ్మెల్యే అన్నారు. ఇన్ని అవకాశాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించి వారి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దాలని తల్లిదండ్రులకు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.అనంతరం పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రం అందించి ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. తదుపరి బడి పిలుస్తుంది వాహనాన్ని ఎమ్మెల్యే పచ్చజెండా ఊపి ప్రారంభించి ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ బడులలో తమ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, ఎంఇఓ, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# చిత్తూరు జెడ్పీ సీఈఓ రవికుమార్ నాయుడు వరదయ్యపాలెంలో ఆకస్మిక తనిఖీ

### త్రాగునీటి సమస్యలు లేకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలి

ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం.



చిత్తూరు జిల్లా పరిషత్ సీఈఓ రవికుమార్ నాయుడు మంగళవారం వరదయ్యపాలెం మండలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సదుపాయాలపై సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని ఎంపీడీఓ కార్యాలయ అధికారులకు సూచించారు. మోటార్ల మరమ్మత్తులు ఎప్పటికప్పుడు చేపట్టడంతో పాటు హ్యాండ్ పంపుల రిపేర్లకు అవసరమైన స్పేర్ పార్ట్స్‌ను మండల పరిషత్ నిధులతో కొనుగోలు చేసి త్రాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుం డా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం వెలుగు కార్యాలయ భవనాన్ని పరిశీలించిన ఆయన, ఏపీఎం స్వర్ణలత విజ్ఞప్తి మేరకు పాడైన ఫ్లోరింగ్ మరమ్మత్తులకు వీలైనంత త్వరగా నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. స్వచ్ఛ రథాన్ని తనిఖీ చేసిన సీఈఓ, పారిశుధ్య నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే ప్రధాన రహదారుల ఇరువైపులా పేరుకుపోయిన చెత్తను గమనించి, చెత్తను తగులబెట్టవద్దని స్పష్టం చేశారు. వెంటనే చెత్తను తొలగించి, వ్యర్థాలను సంపదగా మార్చే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయమ్మ, పరిపాలన అధికారి ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీఓ (పీఆర్), డిప్యూటీ ఎంపీడీఓ (మండల స్వర్ణ గ్రామ అధికారి) బసిరెడ్డి, ఏపీఓ గణేష్, ఇరిగేషన్ ఏఈ బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నీలిమ, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి లో పండుగ వాతావరణంలో మహానాడు

## - కోట చంద్రశేఖర్ టిడిపి నాయకులు



ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు-2026 ఈనెల 27,28 తేదీల్లో పండుగ వాతావరణంలో జరగనుంది. 'స్త్రీ శక్తి' థీమ్‌తో ఈసారి మహానాడును రాష్ట్రవ్యా ప్తంగా 1875 క్లస్టర్ వేదికల ద్వారా హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహిస్తు న్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.తెలుగుజాతి ప్రగతి,తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం ఏర్పడిన తెలుగుదేశం పార్టీకి మహానాడు బలం, త్యాగం, క్రమశిక్షణ, సంస్థాగత స్ఫూర్తికి ప్రతిబింబమని నేతలు పేర్కొన్నారు. ఏడాదికోసారి అంగరంగ వైభవంగా, ఆత్మీయ వాతావరణంలో జరిగే మహానాడుకు పసుపు సైన్యం సిద్ధమైందని తెలిపారు.మహిళలను పెద్దఎత్తున ప్రోత్సహించడమే లక్ష్యంగా 2026 మహానాడును 'స్త్రీ శక్తి మహానాడు' థీమ్‌తో నిర్వహిస్తున్నట్లు పార్టీ ప్రకటించింది.మునుపెన్నడూ లేని విధంగా ఈసారి మహానాడును 1875 క్లస్టర్ల వేదికగా నిర్వహించడం విశేషం.ఈ మహానాడులో ప్రతీ ఒక్క కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని తిరుపతి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణ సాధికార సమితి సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ కోరారు.

# ముని రామిరెడ్డి మరణంతో శోకసంద్రంలో కుటుంబ సభ్యులు



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



మంగళవారం ఏర్పేడు మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు హంస భర్త గ్రామ పార్టీ అధ్యక్షులు ముని రామిరెడ్డి.బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించడం జరిగింది వారి పార్థీవ దేహానికి తెలుగు దేశం పార్టీ జెండా కప్పి నివాళులర్పించి మండలమహిళా అధ్యక్షురాలు హంస కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాల పార్టీఅండగా ఉంటుందని ధైర్యం చెప్పిన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి సీనియర్ పార్టీ నాయకులు ఎన్ పున్నారావు పార్లమెంటు పార్టీ కార్య నిర్వాహ కార్యదర్శి కృష్ణవేణి మండల ప్రధాన కార్యదర్శి మునేయ్య తదితరులు పాల్గొన్నారు.

# హైబ్రిడ్ మహానాడు కార్యక్రమాన్ని పరిశీలించిన రెడ్డి వారి గురువారెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

మంగళవారం ఏర్పేడు మండల క్లస్టర్ 9 నందు ఇసుక తాగాలి వద్ద ఉన్న మల్లారెడ్డి కాలేజీ నందు జరుగు హైబ్రిడ్ మహానాడు కార్యక్రమాన్ని నాయకులతో కలిసి పరిశీలించిన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు నాయుడు సీనియర్ నాయకులు ధనంజలనాయుడు శివశంకర్ రెడ్డి పున్నారావు పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి కృష్ణవేణి గుడిమల్లం దేవస్థానం చైర్మన్ గిరినాయుడు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మునయ్య క్లస్టర్ ఇంచార్జ్ రాఘవేంద్ర యూనిట్ ఇంచార్జ్ కేశినేని సుబ్రహ్మణ్యం శివాజీ రెడ్డి చంద్రశేఖర్ నాయుడు పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి మనోహర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రేణిగుంట అర్బన్, డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 'డ్రగ్స్ పై దండయాత్ర 2.0'

ప్రజా భూమి ప్రతినిధి రేణుగుంట.



తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రేణిగుంట సబ్ డివిజన్, గాజులమాండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రేతలు, వినియోగదారుల కదలికలపై నిఘా ఉంచామని రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. 'డ్రగ్స్ పై దండయాత్ర 2.0' కార్యక్రమంలో భాగంగా మంగళవారం గాజులమాండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అలవాటు ఉన్న అనుమానితులకు ప్రత్యేక కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ... గతంలో గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్నవారు, గంజాయి విక్రయించే పెడ్లర్స్, అలాగే వినియోగదారుల కన్స్యూమర్స్ వివరాలను సేకరించి, వారిని పిలిపించి గాజులమాండ్యం ఇండస్ట్రియల్ ఎస్టేట్ పరిసరాలలో 'బయో-చెక్' కిట్ల ద్వారా పరీక్షలు చేస్తున్నట్లు వెల్లడించారు. అనుమానితుల నుంచి సేకరించిన నమూనాలను ఈ కిట్ ద్వారా పరీక్షించి గంజాయి వాడుతున్నారా లేదా అనేది నిర్ధారిస్తారు.ఈ పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వారి ద్వారా గంజాయి నెట్‌వర్క్‌కు సంబంధించిన ఫార్వర్డ్, బ్యాక్ వర్డ్ లింకులను ఐడెంటిఫై చేసి అదుపులోకి తీసుకుంటామన్నారు.గంజాయికి బానిసలైన వారిని ఆ అలవాటు నుంచి దూరం చేసేందుకు వారి తల్లిదండ్రుల అంగీకారంతో కౌన్సిలింగ్ ఇస్తామని చెప్పారు.పాపానాయుడుపేటలోని 'రాస్' సంస్థ పునరావాస కేంద్రం, అలాగే స్విమ్స్,రుయా ఆసుపత్రిలోని డీ-అడిక్షన్ సెంటర్ల ద్వారా వారికి విముక్తి కలిగించేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. సమాజంలో గంజాయి మహమ్మారిని నిర్మూలించేందుకు ఈ తనిఖీలు మరియు పరీక్షలు నిరంతరం కొనసాగుతాయని, గంజాయి రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తోందని డీఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట రూరల్ సీఐ వీ. మంజునాథ రెడ్డి, గాజులమాండ్యం హరీష, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా గురు సంక్రమణ పరిహార పూజలు

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్




పట్టణంలోని తేరు వీధిలో మంగళవారం గురు సంక్రమణ పరిహార హోమ పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. బృహస్పతి మిధున రాశి నుండి కర్కట రాశిలోకి లోకి ప్రవేశించిన సందర్భంగా ఈ పూజలు శాస్రోకంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శివశక్తి సేవా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజల్లో తొలుత గణపతి పూజ నిర్వహించి కలశ స్థాపన చేశారు. కలశ పూజ అనంతరం హోమ గుండం వెలిగించి లక్ష్మీగణపతి, గురు సంక్రమణ పరిహారం హోమం తదితర పూజలు చేశారు. ఈ హోమ పూజలు చేస్తున్న సమయంలో శ్రీ గురు బృహస్పతి ప్రతిమకు వివిధ సుగంధ ద్రవ్యాలతో సర్వాభిషేకాలు నిర్వహించారు. తర్వాత కలశ జలంతో అభిషేకించి స్వామి వారి ప్రతిమను విశేషంగా అలంకరించి భక్తాదులకు దర్శన భాగ్యం కల్పించారు. వేదపండితుల వేదమంత్రాలు పవిత్రమై సాగగా గురు సంక్రమణ పరిహార హోమ పూజలు దిగ్విజయంగా జరిగాయి. తర్వాత పశ్చిమ ఆసియా నెలకొన్న ఉద్రిక్తతలు తగ్గి శాంతి నెలకొలాలని అఖండ భారత దేశంలోని ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని సుదర్శన హోమ పూజలు నిర్వహించారు. ఈ హోమ పూజల్లో విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ గురు బృహస్పతి దర్శనం చేసుకుని పరవశించిపోయారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. తర్వాత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివశక్తి సేవ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు జయసుధ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ కొళాయిలు కొనసాగించాలి - సిపిఎం డిమాండు

ప్రజాభూమి ప్రతినిధి:

శ్రీకాళహస్తి టౌన్




శ్రీకాళహస్తి మున్సిపాలిటీ పరిధిలో పేదల మంచినీటి అవసరాలు తీరుస్తున్న పబ్లిక్ కొళాయిలను కొనసాగించాలని సీపీఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం నిరసన తెలిపారు. పేదల పట్ల మున్సిపల్ కమిషనర్ తీరు ఆక్షేపనీయమన్నారు. మొన్న పన్నుల వసూళ్ల పేరిట పేదల నివాస ప్రాంతాలకు మంచినీటి సరఫరాను నిలేపేసిన కమిషనర్, తాజాగా వృధా పేరిట పబ్లిక్ కొళాయిలను తొలగించడం సహేతుకం కాదన్నారు. పట్టణంలో 20 శాతం ప్రజలు పబ్లిక్ కొళాయిల ద్వారా తమ నిత్యావసరాలు తీర్చుకుంటున్నారని గుర్తు చేశారు. తక్షణమే పబ్లిక్ కొళాయిలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. నాయకులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, గురునాథం, రమణయ్య, ఈశ్వరయ్య, కుమార్, రాజా, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల హక్కులు - చిన్నారుల భద్రత, పోక్సో చట్టం, సైబర్ భద్రతపై ప్రత్యేక అవగాహన


- పిల్లలతో ముఖాముఖి నిర్వహించి సందేహాలకు సమాధానాలు ఇచ్చిన జిల్లా ఎస్పీ .
- శక్తి టీమ్స్, టోల్ ఫ్రీ నంబర్లు, భద్రతా యాప్‌లపై అవగాహన.
- శక్తి టీమ్స్ ద్వారా వేలాది మహిళలకు భద్రతా యాప్‌లు, టోల్ ఫ్రీ సేవలపై సమాచారం.
- పోక్సో, ఈవ్‌టీజింగ్, సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం.
- చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడేవారిపై రౌడీషీట్లు నమోదు
- మహిళల భద్రతే తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని స్పష్టం.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి తుడా కచ్చపి ఆడిటోరియంలో మహిళలు మరియు చిన్నారుల భద్రత, సాధికారత, చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ హాజరై మహిళలు, విద్యార్థినులు మరియు చిన్నారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ అత్యంత కట్టుబాటుతో పనిచేస్తోందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్, సర్కిల్, సబ్ డివిజన్ పరిధిలో మహిళల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ వేలాది మంది మహిళలను ప్రత్యక్షంగా కలుసుకుని భద్రత, చట్టపరమైన హక్కులు, అత్యవసర సేవలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.



మహిళలు మరియు పురుషులు సమాన అవకాశాలతో ముందుకు సాగినప్పుడే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. చిన్ననాటి నుంచే పిల్లల్లో మంచి నడవడిక, పరస్పర భావన,



బాధ్యతాయుతమైన ఆలోచనలు పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు కేవలం విద్య మాత్రమే కాకుండా మంచి వ్యక్తిత్వాన్ని కూడా అందించాల్సిన బాధ్యత ఉందని సూచించారు. ప్రస్తుతం సైబర్ యుగంలో సెల్ ఫోన్లు, సోషల్ మీడియా దుర్వినియోగం కారణంగా మహిళలు, చిన్నారులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు పిల్లల మొబైల్ వినియోగంపై పర్యవేక్షణ కల్పించాలని, టెక్నాలజీని అవసరానికి మించి వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో శక్తి టీమ్స్ ద్వారా మహిళలకు భద్రతా యాప్‌లు, టోల్ ఫ్రీ నంబర్లు, అత్యవసర సమయంలో పోలీసుల సహాయం ఎలా పొందాలి అనే అంశాలపై విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళలు పనిచేసే ప్రాంతాల్లో కమిటీలు ఏర్పాటు చేసి, సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే స్పందించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడే వారిపై పోక్సో చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. మహిళలు, చిన్నారులపై నేరాలకు పాల్పడిన వారిపై రౌడీషీట్లు నమోదు చేయడం, కౌన్సెలింగ్ నిర్వహించడం వంటి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ చిన్నారులతో ప్రత్యేకంగా ముఖాముఖి మాట్లాడి వారి సందేహాలను అడిగి తెలుసుకుని సమగ్ర సమాధానాలు ఇచ్చారు. చిన్నారులు కూడా మిక్కిలి ఉత్సాహంతో జిల్లా ఎస్పీ గారిని వివిధ ప్రశ్నలు అడిగి సంతృప్తికరమైన సమాధానాలు పొందారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భద్రత, చట్ట అవగాహన, సైబర్ జాగ్రత్తలపై విలువైన సూచనలు చేశారు. మీడియా ద్వారా జిల్లా ప్రజలకు సందేశమిస్తూ, మహిళలు మరియు చిన్నారుల భద్రత విషయంలో తిరుపతి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు. ఎవరైనా ఇబ్బందులకు గురైతే వెంటనే డయల్-112 లేదా ఇతర టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. మహిళల భద్రతే తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, విద్యార్థినులు, చిన్నారులు అశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రవి మనోహరచారి (శాంతి భద్రతలు) డీఎస్పీలో భక్తవత్సలం (తిరుపతి), శ్రీమతి శ్రీలత (మహిళా పోలీస్ స్టేషన్( డాక్టర్ శ్రీమతి దుర్గాదేవి (పోలీస్ డిపార్ట్మెంట్) మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఫిజీషియన్ అలాగే సిఐలు శ్రీ విక్రమ్ (ఎస్బి )రామకృష్ణ (వేస్ట్) తమిమ్ అహ్మద్ (మహిళా పోలీస్ స్టేషన్)పాల్గొన్నారు.

# ఎన్‌సీసీ విద్యార్థులకు మే 21 నుండి 31 వరకు ఏ టి సి 4 వ క్యాంప్

## ఎన్‌సీసీ విద్యార్థులు దేశానికి గొప్ప ఆస్తి కావాలి: జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,

ఎన్‌సీసీ విద్యార్థులు క్రమశిక్షణ, సేవాభావం, ఆత్మవిశ్వాసంతో దేశానికి గొప్ప ఆస్తి కావాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం ఎన్‌సీసీ గర్ల్స్ బెటాలియన్‌లో నిర్వహించిన ఏటిసి 4 వ క్యాంప్ కార్యక్రమంలో కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అనూజ్ వాద్వా, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో ఎన్‌సీసీ విద్యార్థులకు మే 21 నుండి 31 వరకు ఏటిసి 4వ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని, ఈ క్యాంప్ లో ఆంధ్రప్రదేశ్ లోని 5 జిల్లాలకు సంబంధించి దాదాపు 600 మంది ఎన్ సి సి విద్యార్థులు పాల్గొంటున్నారన్నారు. ఎన్‌సీసీ గర్ల్స్ బెటాలియన్ క్యాంపస్‌కు రావడం ఆనందంగా ఉందని, రాష్ట్రంలోనే ఉత్తమ క్యాంపస్‌లలో ఒకటిగా ఈ క్యాంపస్ ను తీర్చిదిద్దేందుకు నిర్వాహకులు ఎంతో కృషి చేస్తున్నారని అభినందించారు. తాను కూడా పాఠశాల దశలో ఎన్‌సీసీలో చేరానని, మొదట యూనిఫామ్ ఆకర్షణతో చేరినా, తర్వాత ఎన్‌సీసీ అసలు లక్ష్యం ఏమిటో అర్థమైందన్నారు. ఎన్‌సీసీ శిక్షణ ద్వారా క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ఎన్‌సీసీ కేవలం సర్టిఫికెట్ల కోసం మాత్రమే కాదని, దేశానికి అవసరమైన సమయంలో ముందుండి సేవ చేయాలనే భావనను పెంచుతుందని పేర్కొన్నారు. వరదలు, భూకంపాలు, విపత్తులు, వీఐపీ పర్యటనలు వంటి సందర్భాల్లో ఎన్‌సీసీ కేడెట్లు ముందుండి సేవలందిస్తారని తెలిపారు. ఎన్‌సీసీ చేరడం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడుతుందని, కెరీర్ పరంగా అదనపు



అవకాశాలు కల్పిస్తుందని చెప్పారు. ఎన్‌సీసీ చేసిన తర్వాత విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, లక్ష్యసాధనపై దృష్టి, నాయకత్వ లక్షణాలు మరింత పెరుగుతాయన్నారు. "సర్వీస్ టు నేషన్, సర్వీస్ టు హ్యూమానిటీ" అనే భావన ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. మహాత్మా గాంధీ చెప్పినట్లు సమాజంలోని అత్యంత పేదవారికి ఉపయోగపడే పనులు చేయాలనే దృక్పథం కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులు చిన్న వయస్సులోనే తమ భవిష్యత్తుపై స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని సూచించారు. "ఎయిమ్ లేకపోతే జీవితంలో దిశ ఉండదు. పెద్ద కలలు కనండి, ఉన్నత లక్ష్యాలను పెట్టుకోండి" అని పిలుపునిచ్చారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సూచించినట్లు "నిద్రపోనివ్వని కలలే నిజమైన కలలు" అని పేర్కొన్నారు. కష్టపడి పనిచేస్తే సాధారణ కుటుంబం నుంచి వచ్చిన వారూ అత్యున్నత స్థానాలకు చేరుకోవచ్చని, డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం అందరికీ ఆదర్శమని తెలిపారు. కమాండింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రజాసేవా భావన, పట్టుదల మరియు కష్టపడి సాధించిన విజయాలకు ప్రతిరూపంగా నిలిచిన జిల్లా కలెక్టర్ వంటి ఉన్నతాధికారి సందర్శన క్యాడెట్లకు గొప్ప స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. దేశానికి సేవ చేయడానికి సిద్ధంగా ఉండే బాధ్యతగల, క్రమశిక్షణ కలిగిన యువతను తీర్చిదిద్దడంలో బెటాలియన్ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బౌలింగ్ ప్రతిభను ప్రోత్సహించడమే ఏసీఏ లక్ష్యం

**-మే 30న తిరుపతిలో బౌలింగ్ హంట్ ద్వారా బౌలర్ల ఎంపిక**

**-18 నుండి 25 సంవత్సరాల క్రికెట్ క్రీడాకారులకు అవకాశం**

**-జోన్, స్టేట్ ఆడిన క్రీడాకారులు ఈ పోటీలకు అర్హులు కారు**

**-ఏసీఏ జాయింట్ సెక్రటరీ విజయ్ కుమార్(క్రికెట్ విజయ్)**

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ)ఆధ్వర్యంలో కొత్త బౌలగ్ టాలెంట్ ని గుర్తించడానికి రాష్ట్ర వ్యాప్తంగా బౌలింగ్ టాలెంట్ హంట్ ను నిర్వహిస్తున్నామని ఏసిఏ జాయింట్ సెక్రటరీ విజయ్ కుమార్ (క్రికెట్ విజయ్) తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని బౌలర్ల ప్రతిభను వెలికి తీయాలనే ఉద్దేశంతో ఎసిఏ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ టాలెంట్ హంట్ లో 18 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల (1.9.2001 తరువాత 1.9.2008 కంటే ముందు జన్మించిన వారు మాత్రమే)లోపు క్రికెట్ క్రీడాకారులలో బౌలింగ్ స్పీడ్, స్వింగ్, రివర్స్ స్వింగ్, స్పిన్ చెక్ చేయడం జరుగుతుందన్నారు. దీన్ని ఫ్రెష్ టాలెంట్ కోసం నిర్వహించడం జరుగుతుందని జోన్, స్టేట్ లెవెల్ ఆడిన ప్లేయర్లు దీనికి అర్హులు కాదని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పలుచోట్ల సెలక్షన్స్ ముగిశాయని మే 30వ తేదీ నుంచి రెండు రోజుల పాటు తిరుపతి కరకంబాడి రోడ్డు లోని సీవీ క్రికెట్ అకాడమీ, సీడీసీఏ నెట్స్ లో ఈ సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. బౌలర్ వేసే కొత్త బంతులలో బౌలర్ల స్పీడ్, స్వింగ్, పాతబంతులలో రివర్స్ స్వింగ్, స్పిన్ గమనించి వారిని ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ బౌలింగ్ హంట్ లో ఎంపికైన బౌలర్లకు ఏసీఏ ప్రత్యేక శిక్షణను ఇవ్వడమే కాక వారి బౌలింగ్ మరింత మెరుగుపడేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. తద్వారా వారు బౌలింగ్ లో మరిన్ని మెలకువలు నేర్చుకొని ఉత్తమ బౌలర్లుగా ఎదిగేందుకు అవకాశం ఉందన్నారు. కావున బౌలింగ్ పైన ఆసక్తి కలిగిన క్రికెట్ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్రికెట్ విజయ్ తెలియజేశారు. ఏ కారణం చేతైనా



ఇప్పటివరకు రాష్ట్రంలో జరిగిన సెలక్షన్స్ లో పాల్గొనలేక పోయిన క్రీడాకారులు కూడా తిరుపతిలో జరిగే బౌలింగ్ హంట్ సెలెక్షన్స్ లో పాల్గొనవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు విజయ్ కుమార్ 90000 77099, సతీష్ యాదవ్ 8886185559 లను చరవాణి ద్వారా సంప్రదించవలసిందిగా కోరారు.

## మహానాడు జరిగే ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

ఈనెల 27, 28 తేదీల్లో పీ.వీ.ఆర్ కల్యాణ మండపంలో జరిగే మహానాడు పండుగను అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. గూడూరు పట్టణం లోని సాయి నగర్ లో ఉన్న పీ.వీ.ఆర్ కల్యాణ మండపంలో



ఆయన నాయకులతో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు. పట్టణంలోని సాయినగర్ లో ఏర్పాటై ఉన్న పీ.వీ.ఆర్ కల్యాణ మండపంలో మహానాడు ఏర్పాట్లను ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ నాయకులతో కలిసి పరిశీలించారు.ఏర్పాట్ల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. వివిధ క్లస్టర్ల నుండి వచ్చే నాయకులు,కార్యకర్తలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ..స్దానిక పీ.వీ.ఆర్ కల్యాణ మండపంలో బుధ, గురువారాల్లో మహానాడు పండుగ జరుగుతుందన్నారు.నియోజకవర్గ స్దాయిలో జరిగే ఈ పండుగకు 11 క్లస్టర్ల నుండి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు హాజరవుతారని తెలిపారు.మహానాడు పండుగకు నాయకులు,కార్యకర్తలు ప్రతి ఒక్కరూ తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ స్దాపించిన తెలుగుదేశం పార్టీలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీలకు అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు.ఈ సందర్భంగా పారిశ్రామిక వేత్త పొణకా శివకుమార్ రెడ్డి, శాంతికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అన్నారు. ఇంకా పలువురు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శీలం కిరణ్ కుమార్,పులిమి శ్రీనివాసులు,రహీమ్,ఇశ్రాయిల్ కుమార్, ప్రణీత్ యాదవ్,వేముల సునీల్, పిల్లెళ్ళ శ్రీనివాసులు,శాంతి, తదితరులు పాల్గొన్నారు.

# పశు బీమా లబ్ధిదారుని మృతి చెందిన పశువుకు పోస్ట్‌మార్టం

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

అనారోగ్యంతో మృతి చెందిన పశు బీమా లబ్ధిదారుని పశువును పశు వైద్యాధికారి దయాకర్ రెడ్డి పోస్టుమార్టం నిర్వహించారు.సత్యవేడు మండలం ఆరూరు గ్రామానికి చెందిన పశు బీమా లబ్ధిదారుడు టి. నింజంతన్ కి చెందిన బీమా చేయబడిన పశువు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. లబ్ధిదారుడు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన నింజంతన్ తన పశువుకు పశు బీమా పథకం (పాలసీ నంబర్: 0516004724గా121279211) కింద బీమా చేయించుకున్నారు. ఈ క్రమంలో (26/05/2026) ఉదయం 6:30 గంటల సమయంలో ఆ పశువు తీవ్ర అనారోగ్యానికి గురై అకస్మాత్తుగా మరణించింది. మృతి చెందిన పశువుకు 105702 877041 నంబర్ గల ట్యాగ్ ఉన్నట్లు లబ్ధిదారుడు తెలిపారు.బాధిత పశుపోషకుడు నింజంతన్ తన పశువు మృతి చెందిన విషయాన్ని సంబంధిత పశు వైద్యాధికారి దయాకర్ రెడ్డి కి, వెటర్నరీ అసిస్టెంట్ కోదండన్ కు సమాచారం అందించారు. అధికారులు త్వరితగతిన స్పందించి, పశు భీమా క్లైమ్ ప్రక్రియలో భాగంగా మరణించిన పశువుకు పోస్ట్‌మార్టం నిర్వహించారు.తనకు రావలసిన పశు బీమా పరిహారాన్ని సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని పాడి రైతు నింజంతన్ విజ్ఞప్తి చేశారు.



# జనగణన కార్యక్రమాన్ని నెలాఖరులోపు పూర్తి చేయాలి

## - తహసీల్దార్లు, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేయాలి

## - జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



జనగణన కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు తో కలిసి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జనగణన ప్రక్రియపై వర్చువల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2011 నుండి ఇప్పటి వరకు జనగణన వివరాలతో పోలిస్తే ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా ఖచ్చితత్వంతో డేటా నమోదు చేయాలని సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు తదితర అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఇంటి వివరాలు సమగ్రంగా నమోదు చేయడంతో పాటు ఎవరూ మిగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. తహసీల్దార్లు, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు పరస్పర సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోపు కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించి సర్వే ప్రక్రియలో ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు. జనగణన ద్వారా ప్రభుత్వ ప్రణాళికలు, సంక్షేమ కార్యక్రమాల అమలుకు అవసరమైన కీలక సమాచారం సిద్ధమవుతుందని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీఓలు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, రోజ్‌మాండ్, ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ అరుణ్ కుమార్, సంబంధిత తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోలు ధరల పెంపు అన్యాయం వెంటనే తగ్గించాలి: సిపిఎం

ప్రజా భూమి ప్రతినిధి,:
శ్రీకాళహస్తి టౌన్




పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలను వరుసగా పెంచుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సామాన్యులు, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తోందని సిపిఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి విమర్శించారు. పెంచిన ధరలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలిపారు. నాలుగోసారి మళ్లీ లీటరుపై రూ.2.86 చొప్పున చమురు ధరలను పెంచి పేద, మధ్య తరగతి ప్రజానీకంపై పెనుభారం వేయడం గర్హనీయమన్నారు. దఫదఫాలుగా భారాలు వేస్తుండడంతో నిత్య జీవితావసరాల ధరలు పెరిగి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. మరోవైపు చమురుపై రాష్ట్ర ప్రభుత్వం టాక్స్‌లు తగ్గించడం లేదని చెప్పారు. ఇష్టానుసారం ధరలు పెంచి దోచుకుంటున్న ప్రైవేట్ ఆయిల్ కంపెనీలకు ముకుతాడు వేయాలే కానీ అదానీ, అంబానీలకు, అమెరికా ఆయిల్ కంపెనీలకు లొంగిపోయిన ప్రభుత్వం ఆ భారాన్ని ప్రజలపై వేస్తున్నదని మండిపడ్డారు. ఇరాన్, రష్యా మన దేశ కరెన్సీలోనే ముడి చమురును తక్కువకే ఇస్తామని చెబుతున్నా మోడీ ట్రంప్ కు సాగిలపడటం అన్యాయమన్నారు. పరిస్థితి ఇలానే కొనసాగితే దేశంలో పెట్రో ఉద్యమం తప్పదన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, రమణయ్య, గురునాథం, రాధమ్మ, వెలివేంద్రం, రాజా తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు కుటుంబానికి అండగా జిల్లా పోలీస్ శాఖ

ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు



చిత్తూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈరోజు ఫండ్ ద్వారా బాధిత పోలీసు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. విధి నిర్వహణలో అనారోగ్యంతో మృతి చెందిన సదుం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ పి.టి. గిరిబాబు కుటుంబానికి రూ.1,00,000 చెక్కును, అలాగే రోడ్డు ప్రమాదంలో గాయపడిన సోమల పోలీస్ స్టేషన్ పోలీస్ కానిస్టేబుల్ పి. రమేష్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.30,000 చెక్కును జిల్లా ఎస్పీ తుషార్ దూడి అందజేశారు. సదుం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ పి.టి. గిరిబాబు భార్య శాంతికి ఫండ్ ద్వారా రూ.1 లక్ష చెక్కును అందజేశారు. అలాగే సోమల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఇంటికి వెళుతున్న సమయంలో బైక్ ప్రమాదానికి గురైన పోలీస్ కానిస్టేబుల్ పి. రమేష్‌కు వైద్య చికిత్స ఖర్చుల కోసం రూ.30 వేల చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్) మరియు ఇన్‌చార్జ్ అడ్మిన్ ఎస్.ఆర్. రాజశేఖర రాజు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# వాకాడు ఆర్టీసీ డిపో ను కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రజాభూమి, ప్రతినిధి వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండల కేంద్రంలోని ఆర్టీసీ డిపోని ఎక్సక్యూటివ్ డైరెక్టర్ ఎస్ టి పి రాఘవ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ తనిఖీలో భాగంగా డిపోలోని పరిసరాలని, సర్వీస్ కేంద్రాన్ని పరిశీలించి డిపో మేనేజ్మెంట్ కి సూచనలు ఇచ్చారు. అనంతరం ఉత్తమ ఉద్యోగస్థులకి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చేతుల మీదగా సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకాన్ని విజయవంతం చేశామని,ఆర్టీసీ యాజమాన్యం ప్రయాణికులతో మర్యాద పూర్వకంగా వ్యవహారిచాలని, ప్రయాణికులకి అనుగుణంగా వారు నిర్దేశించిన స్థలాల్లో నీలేపేలా చూడాలని ఆయన సూచించారు. జిల్లాల పునరవిభజనలో భాగంగా వస్తున్న అపోహలపై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ స్పందిస్తూ కోట బస్టాండ్ ని గూడూరు డిపోలో విలీనం చేశారని, వాకాడు డిపో ని తీసేయ్యడం జరగదని, డిపోని అభివృద్ధి చేయబోతున్నామని, త్వరలో ఈ -బస్సు సేవలు వస్తున్న నేపథ్యంలో ఛార్జింగ్ స్టేషన్ లని కూడా ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి జగదీష్ కుమార్,డిప్యూటీ సీటిఎం ఇ.బాలాజీ, విశ్వనాథ్ డిపో మేనేజర్ పెంచలయ్య డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## రాయితీ రైల్వే పాసులను పునరుద్ధరణకు సహకరించండి



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.
పాత్రికేయులకు కేంద్ర ప్రభుత్వం గతంలో అందిస్తున్న రాయితీ రైల్వే పాసుల పునరుద్ధరణకు సహకరించాలని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం (ఏపీజేఎఫ్) తిరుపతి జిల్లా కమిటీ నాయకులుకోరారు . ఈ మేరకు తిరుపతిలోని తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దెల గురుమూర్తిని మంగళవారం ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం (ఏపీజేఎఫ్) నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రాయితీ రైల్వే పాసులను పునరుద్ధరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించారు. జాతీయ రహదారులపై టోల్ గేటుల వద్ద పాత్రికేయుల వాహనాలకు టోల్ రుసుము మినహాయింపు సౌకర్యం కల్పించాలని కోరారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అరవ.జయపాల్ , ప్రధాన కార్యదర్శి నత్తం హరిబాబు ,జిల్లా ఉపాధ్యక్షుడు (కమిటీ సమన్వయకర్త )ఐ.శామ్యూల్ ప్రసాద్ (పీటర్) , కార్యదర్శి డి. ప్రసాద్ బాబు , సంయుక్త కార్యదర్శి బి.మనోహర్ ,ఎం.వెంకయ్య, ఉపాధ్యక్షుడు పి.శేఖర్ బాబు, ఈసీ మెంబర్లు సి. హరిబాబు, ఎస్. పూర్ణచంద్ర కుమార్ పాల్గొన్నారు.

## దివ్యాంగ యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు శిక్షణ - శ్రీసిటీ ఎండీ



ప్రజా భూమి ప్రతినిధి శ్రీ సిటీ.
దివ్యాంగ యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని శ్రీసిటీలో త్వరలో ప్రారంభించనున్నట్లు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తెలిపారు. విజయవాడలో ఈ నెల 25న నిర్వహించిన ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్--2026లో ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో ఈ మేరకు శ్రీసిటీ ఎండీ అవగాహన ఒప్పందంపై సంతకం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. గ్రోత్ సమ్మిట్ లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దివ్యాంగ యువతకు వ్యవస్థాపక శిక్షణ అందించేందుకు శ్రీసిటీ చొరవను అభినందించారు. సమర్థవంతమైన ప్రణాళిక, పనితీరు, నిరంతర కృషి వల్లే శ్రీసిటీ దేశంలోని అగ్రశ్రేణి పారిశ్రామిక పార్కులలో ఒకటిగా ఎదిగిందని ప్రశంసించారు. పారిశ్రామిక రంగ అభివృద్ధికి మరిన్ని ప్రైవేట్ సంస్థలు ముందుకు రావాల్సిన అవసరాన్ని శ్రీసిటీ ప్రయాణం, అనుభవం స్పష్టం చేస్తోందన్నారు. డా. రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ, శ్రీసిటీ ఎప్పుడూ సమగ్ర అభివృద్ధికే ప్రాధాన్యత ఇస్తోంది. దివ్యాంగ యువతకు వ్యవస్థాపక శిక్షణ, ఇతర నైపుణ్యాలు అందించడం ద్వారా వారికి స్వయం ఉపాధి మార్గాలను సృష్టించడమే కాకుండా, సామాజిక సమానత్వం మరియు పారిశ్రామిక పురోగతిపట్ల మా కట్టుబాటును మరింత బలపరుస్తున్నాం అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ "ఒక కుటుంబం -- ఒక వ్యాపారవేత్త" లక్ష్యానికి అనుగుణంగా, ఆంధ్రప్రదేశ్‌లో 1 కోటి మంది వ్యాపారవేత్తలను తయారు చేయాలనే సంకల్పానికి దివ్యాంగ యువత శిక్షణ కార్యక్రమం తోడ్పాటు అందించనుందని ఆయన పేర్కొన్నారు. 01 - పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ సమక్షంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవగాహన ఒప్పంద పత్రాన్ని అందుకుంటున్న శ్రీసిటీ ఎండీ.

## కబ్జాకు గురైన నక్కల కాలవను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి: సిపిఐ మించల శివకుమార్ డిమాండ్



ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి రూరల్
శ్రీకాళహస్తి మండలం లో ఉన్న అమ్మపాలెం బుగ్గ వస్తున్నటువంటి నక్కల కాలవ ప్రభుత్వం మిగల భూమి సుమారు 10 ఎకరాల పైచిలుకు భూములు కబ్జాకు గురి అయినయని ఆ భూములను ప్రభుత్వం అధికారులు మీ సర్వే తెలిపి స్వాధీనం చేసుకొని స్థానికంగా ఉన్నటువంటి ఎస్సీ ఎస్ బీసీ మైనారిటీ నిరుపేదలకు ఇంటి స్థలాల ఇవ్వాలని సిపిఐ నాయకులు మించల శివకుమార్ ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం లో ఉన్నటువంటి పంట కాలవలు వాగులు కబ్జాకి గురవుతున్న పట్టించుకోవలసిన అధికారులు నీ మ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు వ్యవసాయ కూలీపై ఆధారపడుతున్నటువంటి నిరుపేద ప్రభుత్వ భూములను వి చ్చలవిడిగా కబ్జా చేసి అనుభవిస్తున్న వారిని చూసి చూడనట్టు ఉన్నారని మండిపడ్డారు నక్కల కాలవ సుమారు పది ఎకరాలు పైగా ప్రభుత్వ భూమి మిగిలి ఉన్నదని ఆ భూమిని స్వాధీనం చేసుకుని స్థానికంగా ఉన్నటువంటి నిరుపేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో స్థానికంగా స్థానికులను సమీకరించి సంబంధిత అధికారుల సంబంధిత కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు

## సరిహద్దుల్లో అసాంఘిక శక్తులపై పోలీసుల ఉక్కుపాదం

**గంజాయి, పేకాట, కోడివందాలపై కఠిన చర్యలు**

**పీడీ యాక్ట్ కింద జైలుకు పంపిస్తాం సీఐ ఎం.మురళీకృష్ణ హెచ్చరిక**



ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట.
సూళ్ళూరుపేట, తడ ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఇకపై ఎలాంటి ఉపేక్ష ఉండదని సూళ్ళూరుపేట సీఐ ఎం.మురళీకృష్ణ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్--తమిళనాడు అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతంగా ఉండటంతో భద్రతా పరంగా ఈ ప్రాంతం అత్యంత సున్నితమైనదని పేర్కొంటూ, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాలు, నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు పర్యవేక్షణలో ప్రత్యేక నిఘా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సూళ్ళూరుపేట, తడ మండలాల పరిధిలోని సుమారు 30 మంది పాత నేరస్థులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కఠిన హెచ్చరికలు జారీ చేసినట్లు వెల్లడించారు. గతంలో నేరాలకు పాల్పడిన వారే కాకుండా, కొత్తగా ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా వారిపై కూడా తీవ్రమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సీఐ ఎం.మురళీకృష్ణ మాట్లాడుతూ.. గంజాయి అమ్మకాలు, రవాణా, మహిళలపై అఘాయిత్యాలు, పేకాట స్థావరాలు, కోడిపందాలు, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలు ఎక్కడ జరిగినా ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చే వారి పేర్లు, వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ప్రజలు ధైర్యంగా ముందుకు వచ్చి పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. చట్టాన్ని అతిక్రమించి నేరాలకు పాల్పడే వారిపై "పీడీ యాక్ట్" కింద కేసులు నమోదు చేసి నేరుగా జైలుకు పంపిస్తామని సీఐ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా బృందాలు పనిచేస్తున్నాయని, ప్రతి అనుమానాస్పద కదలికపై పోలీసులు కన్నేసి ఉంచినట్లు తెలిపారు. అదే సమయంలో యువతకు కూడా సీఐ కీలక సూచనలు చేశారు. క్షణికావేశంలో చెడు మార్గాల్లోకి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని, ప్రతి యువకుడి వెనుక వారిని నమ్ముకున్న కుటుంబాలు, తల్లిదండ్రులు ఉన్నారనే విషయం గుర్తుంచుకోవాలని సూచించారు. సూళ్ళూరుపేట, తడ పరిసర ప్రాంతాల్లో అనేక జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమలు ఉన్నాయని, యువత చెడు సావాసాలు వీడి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల ద్వారా కుటుంబాలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఇక ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై కూడా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, అతివేగం, రాంగ్ రూట్ ప్రయాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ఎం.మురళీకృష్ణ తెలిపారు.సమాచారం అందించేందుకు పోలీస్ అధికారుల ఫోన్ నంబర్లు:సూళ్ళూరుపేట సీఐ ఎం.మురళీకృష్ణ -- 9440796360 సూళ్ళూరుపేట ఎస్సై -- 9440796361 తడ ఎస్సై -- 9440796362

# శ్రీ కాళహస్తి జనసేన అభివృద్ధి కార్యాచరణపై పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరితో నరేంద్ర దండి కీలక భేటీ

- పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన శ్రీకాళహస్తి జనసైనికులను పరిచయం చేసిన నరేంద్ర దండి
- జనసేనను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా కీలక చర్చలు
- ఉద్యమి మెంబర్‌షిప్ 2026 అమలు విధానం, టెక్నాలజీ వినియోగంపై సమగ్ర వివరణ
- శ్రీకాళహస్తి నియోజకవర్గ కీలక సమస్యలపై చర్చ -- స్పష్టమైన దిశానిర్దేశం చేసిన రామ్ తాళ్లూరి
- పార్లమెంట్, నియోజకవర్గ కమిటీల ఏర్పాటు, తదుపరి కార్యాచరణపై మార్గనిర్దేశం



ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్
జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి ని శ్రీకాళహస్తి జనసేన నాయకుడు నరేంద్ర దండి మర్యాదపూర్వకంగా కలిసి పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా, జనసేన పార్టీ ఆవిర్భావం నుంచే పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తూ, ఇటీవల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో విశేష ఫలితాలు సాధించడంలో కీలక పాత్ర పోషించిన శ్రీకాళహస్తి జనసైనికులను నరేంద్ర దండి రామ్ తాళ్లూరి కి పరిచయం చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణ, క్షేత్రస్థాయి బలోపేతంపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. ముఖ్యంగా ఉద్యమి మెంబర్‌షిప్ 2026 కార్యక్రమంలో అనుసరించిన విధానం, సాంకేతిక వినియోగం, సభ్యత్వ నమోదు విస్తరణలో చేపట్టిన వినూత్న చర్యలను వివరించారు. అలాగే ఉద్యమి ప్రక్రియలో ఎదురైన అంశాలు, నిర్మాణాత్మక సూచనలు మరియు పార్టీకి మరింత ప్రయోజనం చేకూరేలా చేపట్టాల్సిన మెరుగుదలలపై సమగ్ర నివేదికను సమర్పించారు. టెక్నాలజీ వినియోగంతో సభ్యత్వ కార్యక్రమాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్లిన విధానాన్ని రామ్ తాళ్లూరి ప్రత్యేకంగా అభినందించడంతో పాటు, గుర్తించిన సమస్యల పరిష్కారం కోసం ఐటీ బృందంతో ప్రత్యేక సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక సమస్యలను బృందం రామ్ తాళ్లూరి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్పష్టమైన మార్గదర్శకత్వం, అర్థవంతమైన సూచనలు అందించారు. అలాగే పార్లమెంట్ మరియు నియోజకవర్గ స్థాయి కమిటీల ఏర్పాటు, అనుసరించాల్సిన విధివిధానాలపై సమగ్రంగా మార్గనిర్దేశనం చేశారు. తదుపరి కార్యాచరణ అమలుకు అవసరమైన ప్రెజెంటేషన్ డెక్‌ను పరిశీలనార్థం పంపించాలని సూచించారు. మొత్తంగా ఈ సమావేశం ఎంతో సానుకూలంగా, ఫలప్రదంగా మరియు భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేసే విధంగా సాగింది. ఈ సమావేశంలో దీన్‌దయాళ్, లక్ష్మణ్, తిలక్, ధన, నవీన్, చంద్ర, చందు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# దారిదోపిడి నిందితులు ఇద్దరూ యువకులు,ఒక బాలుడు అరెస్టు


### -మూడు గ్రాముల బంగారు ఉంగరం, ఇనుప చూర కత్తి స్వాధీనం



ప్రజా భూమి ప్రతినిధి దొరవారి సత్రం.
దారిదోపిడి కేసుకు సంబంధించి సత్యవేడు పట్టణానికి చెందిన సంతోష్,నితీష్తో పాటు మరో బాలుడును స్థానిక పోలీసులు అరెస్ట్ చేశారు.వీరి వద్ద నుంచి మూడు గ్రాముల బంగారం ఉంగరం, ఇనుపచూర కత్తి స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న ఇనుప చూర కత్తిని ఎస్సై సాయినాథ్ చౌదరి మీడియా ముందు ప్రవేశ పెట్టారు.ఎస్సై సాయినాథ్ చౌదరి కథనం మేరకు వివరాలు ఇలా. తమిళనాడు చెదులుపాకం గ్రామానికి చెందిన నాగరాజు 24వ తేదీన ద్విచక్ర వాహనంపై ఇంటి నుంచి సత్యవేడు వైపు వస్తున్నారు. మార్గమధ్యలో మాదర్పాకం మలుపు వద్ద యువకుడు ఒకరు ద్విచక్ర వాహనాన్ని ఆపి చేయిబాగాలేదు లిఫ్ట్ అడిగారు.మానవతా దృక్పథంతో నాగరాజు యువకుడు సంతోష్ను ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని శ్రీకాళహస్తి బస్టాప్ వద్దకు తీసుకెళ్లాడు. అయితే అక్కడ సంతోష్ దిగకుండా బీసీ కాలనీకి తీసుకెళ్లాలని కోరారు.దీంతో నాగరాజు ద్విచక్ర వాహనంపైనే సంతోష్ను బీసీ కాలనీ వద్దకు తీసుకెళ్లారు. అయితే అక్కడికి వెళ్ళగానే నాగరాజు వెనుక వైపు నుంచి కత్తి చూపించి నేను చెప్పిన చోటకు తీసుకెళ్లాలని బెదిరించారు. భయభ్రాంతులకు గురైన నాగరాజు ఎదురు తిరగకుండా పాలిటెక్నికల్ కళాశాల వెనుక వైయస్సార్ కాలనీ వద్దకు సంతోష్ను తీసుకెళ్లగానే అప్పటికే అక్కడ వేచి ఉన్న సంతోష్ స్నేహితులు ఒక్కసారిగా నాగరాజు వైపుకు కత్తి చూపించి చేతిలో ఉన్న ఉంగరాన్ని లాక్కున్నారు. దీంతోపాటు జేబులో డబ్బులు ఉంటే ఇవ్వాలంటూ అణువణువు గాలించారు. కానీ డబ్బులు లేకపోవడంతో బంగారపు ఉంగరంతో ముగ్గురు నిందితులు పరారయ్యారు. దీనిపై బాధితుడు నాగరాజు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడంతో వెంటనే కేసు నమోదు చేసి స్థానిక ఎస్సై సాయినాథ్ చౌదరి రంగంలోకి దిగారు. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం చెన్నై మార్గంలో ఆంధ్ర సరిహద్దు తనిఖీలు నిర్వహిస్తుండగా ముగ్గురు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించి విచారించారు. దీంతో నాగరాజుకు కత్తి చూపించి బంగారు ఉంగరాన్ని లాక్కొని వెళ్ళింది నిజమేనని అంగీకరించడంతో సత్యవేడు పట్టణం బీసీ కాలనీకి చెందిన నిందితుడు సంతోష్(18)నితీష్ కుమార్(18), రాజీవ్ నగర్కు చెందిన మరో బాలుడిని అరెస్టు చేసి చిత్తూరు కోర్టులో హాజరుపరచామని ఈ సందర్భంగా ఎస్ఐ సాయినాథ్ వివరించారు.కేసు నమోదు చేసిన 24 గంటల్లో నిందితులను గుర్తించి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం పట్ల పోలీసు ఉన్నతాధికారులు సిబ్బందిని అభినందించారు.

## ఉన్న వాడికి భూమి- లేనోడికి ఆకలి బతుకు

### పుత్తేరి గ్రామంలో జరుగుతున్న తంతు చోద్యం చూస్తున్న అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి
:బి ఎన్ కండ్రిగ
మండల కేంద్రంలోని పుత్తేరి పంచాయతీలోని దశాబ్దాల కాలంగా నివాసముంటున్న స్థానికులుకు ప్రభుత్వం ఒకరికి ఎన్ని ఎకరాలు ఇచ్చింది ఎన్ని ఎకరాలు ఆక్రమించుకున్నారు అనే కోణం పైన డొంక లాగితే ఒక్కొక్కరికి పది ఎకరాలు 15 ఎకరాలు చొప్పున ఉన్నాయి. అయితే లేని వాళ్ళ పరిస్థితి ఏమిటి లేనోడు లేనట్టుగా ఉన్నాడు. ఉన్నవాళ్లు రాజకీయ బలముతో ఇంకా సంపాదించుకుంటూ భూమి ఇంటి స్థలాలు ఆక్రమించుకుంటున్నారు. భారత రాజ్యాంగం అందరకు ఒకేలాగా వర్తిస్తుందని ఆరోజు రాజ్యాంగం రాసిన నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలియజేశారు. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో రాజకీయం అడ్డం పెట్టుకొని వేలాది ఎకరాలు సంపాదించుకుంటున్నారు ఇది ఏమని ప్రశ్నిస్తే వాళ్ళ పైన తిరగబడుతూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. మండలంలోని అధికారులు రాజకీయ అండ దండాలు చూసుకొని ఎవరు డబ్బు ఇస్తే వాళ్లకు పని చేస్తున్నారు. గవర్నమెంట్ ఉద్యోగాలు చేసుకుంటూ కూడా ఆ జీతాలు సరిపోక లంచాల కోసం పలు అక్రమాలకు పాల్పడుతున్నారు. జిల్లా స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు మండలాలకు నియోజకవర్గాలకు వచ్చి ప్రతి ఒక్క రికార్డును చెక్ చేస్తే ఒక్కొక్కరు బట్టబయలు బయట పడుతుంది. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు ప్రతి మండలంలో తనిఖీలు నిర్వహించాలని స్థానికులు ప్రజలు కోరుతున్నారు

## సత్యవేడు సబ్ జైలును తరలించవద్దు -: సిపిఎం డిమాండ్.




ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.
సత్యవేడు ప్రాంతంలో దశాబ్దాలుగా సేవలందిస్తున్న సబ్ జైలును ఇక్కడి నుంచి వేరే ప్రాంతానికి తరలించే ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు స్థానిక నాయకులు మెలుగు రమేష్ జైలు తరలింపునకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ.. సత్యవేడు నియోజకవర్గ కేంద్రం నుండి ఇప్పటికే పలు కీలక ప్రభుత్వ కార్యాలయాలు ఒక్కొక్కటిగా ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఉన్న సబ్ జైలును కూడా తరలిస్తే స్థానిక ప్రజలకు, లీగల్ వ్యవహారాల కోసం వచ్చేవారికి తీవ్ర అసౌకర్యం కలుగుతుందని హెచ్చరించారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను మరియు అవసరాలను పరిగణనలోకి తీసుకోకుండా, అభివృద్ధి పేరుతో ఇబ్బందులకు గురిచేసే నిర్ణయాలు తీసుకోవడం తగదని విమర్శించారు.ప్రస్తుతం ఉన్న సబ్ జైలు ప్రదేశం అందరికీ సౌకర్యవంతంగా ఉందని, దీనిని తరలించడం వల్ల ప్రజల సమయం, ధనం వృధా అవుతాయని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి జైలు తరలింపు ఆలోచనను విరమించుకోవాలని, ప్రస్తుత భవనానికి అవసరమైన మరమ్మతులు చేపట్టి, మౌలిక వసతులు కల్పించి ఇక్కడే కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## ఈ ట్రాఫిక్ సమస్యలను త్వరగా పూర్తి చేయాలని ప్రజలు విజ్ఞప్తి.



ప్రజా భూమి ప్రతినిధి కె వి బి పురం.
ట్రాఫిక్ సమస్య తీర్చండి నిత్యం 45 నిమిషాలు గంటసేపు ట్రాఫిక్ లో ఉండి ఇబ్బంది పడుతున్నామని వాహనాల్లో ఉండాలి మండల ప్రజలు ఆవేద చెందుతున్నారు. వివరాలకు వస్తే చెక్ పోస్ట్ దగ్గర ఇప్పుడు వెనకాల పిచ్చాటూరు మార్గంలో డిగ్రీ కాలేజీ బంగారమ్మ గుడి వద్ద సిమెంట్ రోడ్ వేస్తున్నారు ఒక సైడ్ సిమెంట్ రోడ్డు పూర్తయింది రెండవ సైడ్ సిమెంట్ రోడ్డు పూర్తి చేసేందుకు సన్నాహాలు జరుగుతుంటే మధ్యలో ఎదురుగా ఏ వాహనం వస్తే ఇరుక్కుంటే గంటల తరబడి వాహనాల్లో బస్సుల్లోనే జనాలు ఉండిపోతున్నారు. మొదలే వేసవికాలం ఉదయం 10 నుంచి 12 గంటల మధ్య పది రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. పోలీసులు సాయంత్రం వేళలైతే వస్తారు రికార్డ్ లేకపోతే డబ్బులు ఫైన్ కట్టమని చెప్తారు ఆ లైసెన్స్ లేదు ఈ లైసెన్స్ లేదని ఈ ట్రాఫిక్ సమస్య వారికి పట్టదా అని పలువురు ప్రయాణికులు విమర్శిస్తున్నారు పోలీసులనే కాదు ప్రభుత్వాన్ని సైతం కూడా ఏంది రోడ్డు వేస్తున్నప్పుడు అటువైపు ఇటువైపు పోలీసులుంటే వాహనాలను ట్రాఫిక్ వెతుక్కోకుండా చేస్తారు కదా అని పలువురు విమర్శించుకుంటున్నారు ఇప్పటికైనా పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మాణం జరిగేంత వరకు సంబంధిత పోలీస్ వారు ట్రాఫిక్ నియంత్రణ జరిపితే ప్రయాణాలు సాఫీగా ఉంటాయని మంగళవారం ఉదయం 10:30 11 గంటల ప్రాంతంలో ట్రాఫిక్కులు అటువైపు ఇటువైపు వాహనాలు ఇటు ఇచ్చి టౌన్ వైపు వాహనార్ బార్లు గాని నిలిచిపోయాయి కారును భారీ వాహనం వచ్చేసింది దీంతో ఆగిపోయాయి దీనిపై ఏ ఒక్కరూ స్పందించలేదు నీకు పోలీసులను ఇప్పటికైనా కాకుండా చూడాలి దీనికి తోడు కూడా సమయానికి చేరుకోలేకపోతున్నారు దీనిపైన అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలందించండి.... ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురండి

### - ఎంపీడీవో పులిరాం సింగ్




ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం
రామచంద్రపురం మండలంలోని స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల సిబ్బంది ప్రజలకు పారదర్శకంగా మెరుగైన సేవలందించి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా పనిచేయాలని ఎంపీడీవో పులిరాంసింగ్ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశపు మందిరంలో స్వర్ణ గ్రామ, వార్డ్ కార్యాలయాల సిబ్బంది, వీఆర్వోలతో సంక్షేమ పథకాల అమలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పి4 కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో విజయవంతం చేయాలని, ప్రజలలో ప్రభుత్వంపై



సానుకూల అభిప్రాయం ఏర్పడేలా ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రజలకు అందుతున్న సేవలపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి దరఖాస్తు మరియు సమస్యను నిర్ణీత సమయానికి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. స్వర్ణ గ్రామ వార్డు డిప్యూటీ ఎంపీడీవో తేజోవతి మాట్లాడుతూ మండలంలో 11 స్వర్ణ గ్రామ వార్డు కార్యాలయాల పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను సక్రమంగా పంపిణీ చేయాలని, గ్రామాలలో స్వర్ణాంధ్ర... స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో చెత్త సేకరణ చేసి పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేటట్లు చూడాలన్నారు. గ్రామాలలో పెండింగ్ లో ఉన్న సిటిజన్ ఈకేవైసీని తురతి గతంలో పూర్తి చేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ అమృత, పంచాయతీ కార్యదర్శులు సురేష్, వెన్నెల, సతీష్, ఝాన్సీ, శివకుమార్, వీఆర్వోలు ఝాన్సీ రాణి, శ్రీనివాసులు, రాజశేఖర్, మల్లికార్జున్ రెడ్డి, నరసింహులు, ప్రదీప్ నాయుడు, వెంకటరమణ స్వర్ణ గ్రామ వార్డు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వాకాడు లో స్వచ్ఛభారత్ కార్యక్రమాల పై శిక్షణ




ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు
తిరుపతి జిల్లా వాకాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సౌజన్యమతో స్వచ్ఛభారత్ కార్యక్రమాలపై పంచాయతీ కార్యదర్శిలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. మొదటగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి ఎంపీడీవో సాయి ప్రసాద్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్వచ్ఛభారత్ కార్యక్రమాలపై ఎంపీడీవో శిక్షణ ఇవ్వడంతో పాటు అవగాహన కల్పించారు.

# కౌమార బాలికలకు పోషకాహార లోపం లేకుండా చూడాలి

## -: బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పైన అవగాహన కల్పించాలి



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం

కౌమార బాలికలకు పోషకాహార లోపం లేకుండా చూడాలని డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ కృష్ణ మంజరి అన్నారు మండలం లోని కుప్పం బాదూరు, సి రామపురం అంగన్వాడి కేంద్రంలో కిషోర్ వికాసంపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని కిషోర్ బాలికలపై ప్రాథమిక సమాచారం,కౌమార బాలికలలో పోషకాహార



లోపాలు,అధిక బరువు మరియు ఊబకాయం నివారణ,సూక్ష్మ పోషకాల లోపాలు,ఐరన్ లోపం మరియు రక్తహీనత వంటి అంశాలపై కిషోర్ బాలికలకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాల వలన జరిగే అనర్థాలను వివరించారు బాలల అక్రమ రవాణా నివారించాల్సిన అవసరం ఉందన్నారు.చైల్డ్ హెల్ప్ లైన్-1098,గుడ్ టచ్-బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. వ్యక్తిగత ఆరోగ్యం, 18 సంవత్సరాల లోపు గర్భధారణ వలన జరిగే అనర్థాలను గురించి తెలియజేశారు. అంగనవాడి పర్యవేక్షకురాలు రేవతి మాట్లాడుతూ ఐ సి డి ఎస్ అందిస్తున్న పౌష్టికాహారం గురించి వివరించారు.బాలబాలికలు ఫిజికల్ డెవలప్మెంట్ కొరకు ఆటల పోటీలు నిర్వహించారు.పోటీలలో గెలిచిన వారికి బహుమతులు కృష్ణ మంజరి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమాలలో డిసిపి యూనిట్ ముని కోకిల.సరస్వతి,డి జాహ్నవి,ఏఎన్ఎం డి సుజిత, ఆశా వర్కర్. సరస్వతి .అంగన్వాడి కార్యకర్తలు బి మాలతి. జి శాంతి .జమున పాల్గొన్నారు.ఈ క్రమంలోనే సి రామాపురం పంచాయతీ లోని లోకమాతాపురం అంగనవాడి కేంద్రంలో సూపర్ వైజర్ మనీల ఆధ్వర్యంలో కిశోర బాలికల వికాసంపై అవగాహన కల్పించారు బాలికల విద్య,ఆరోగ్యం, భద్రత, ఆత్మవిశ్వాసం వంటి పలు విషయాలపై కూలంకషంగా వివరించారు.చదువుతో విజ్ఞానం జీవితానికి వెలుగు వస్తుందని,పౌష్టికాహారంతో ఆరోగ్యం,శరీరానికి బలం చేకూరుతుందని, ఆటలు వ్యాయామం యోగాతో ఆత్మవిశ్వాసం కలగటమే కాక భవిష్యత్తుకు బంగారు బాట ఏర్పడుతుందని అంశాలను పలు ఉదాహరణలతో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సహాయకురాలు రుక్మిణి దేవి కిశోర బాలికలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తాతయ్యగుంట గంగమ్మకు రూ.50 లక్షల కరెన్సీ నోట్ల అలంకారం -- భక్తిశ్రద్ధల మధ్య ప్రత్యేక పూజలు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతి పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానంలో 2026 గంగజాతర అనంతరం నిర్వహిస్తున్న వారాల ఉత్సవాల్లో భాగంగా రెండవ వారమైన మంగళవారం అమ్మవారికి విశేష అభిషేకం, ప్రత్యేక అలంకార పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి ఆర్యవైశ్య సంఘం సహకారంతో సుమారు రూ.50 లక్షల విలువైన కరెన్సీ నోట్లతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. రూ.10, రూ.20, రూ.50, రూ.100, రూ.200 మరియు రూ.500 నోట్లతో చేసిన ఈ విశిష్ట అలంకారం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆలయంలో భక్తిశ్రద్ధల నడుమ ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ కుటుంబ సమేతంగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ సంప్రదాయాలు, గంగమ్మ జాతర వైభవం మరియు భక్తుల విశ్వాసం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందుతున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు, అధికారులు, ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ మరియు కార్యనిర్వహణాధికారి ఎ. జయకుమార్ ఈ వివరాలను ఒక ప్రకటనలో తెలిపారు.

# మహానాడుకు భారీగా తరలి రండి

## - భాస్కర్ ముదిరాజ్, చిల్లకూరు మణి

ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు



తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడు కార్యక్రమానికి కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని తొట్టంబేడు మండల టీడీపీ నేతలు పిలుపునిచ్చారు.మండల తంగేళ్లపాలెం సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ ముదిరాజ్,టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి సంయుక్తంగా మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, రాష్ట్ర భవిష్యత్తుకు మహానాడు వేదిక కానుంది. సిసిఎన్, యశస్ ఫంక్షన్ హాల్ లో జరిగే మహానాడు ప్రోగ్రాంకు ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు కదలిరావాలి.చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని బలపరుద్దాం అని కోరారు.మండలంలోని అన్ని పంచాయతీల నుంచి బస్సులు, వాహనాల ద్వారా భారీగా తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు.తొట్టంబేడు మండల పరిధిలోని గ్రామ కమిటీలతో సమావేశాలు నిర్వహించి బాధ్యతలు అప్పగించినట్టు వెల్లడించారు. యువత,మహిళలురైతులను పెద్ద సంఖ్యలో మహానాడుకు తీసుకెళ్లి పార్టీ పథకాలు,భవిష్యత్ కార్యాచరణను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యమని భాస్కర్ ముదిరాజ్ పేర్కొన్నారు.గత 40 ఏళ్లుగా టీడీపీ ప్రజల పార్టీగా నిలిచింది. మహానాడు ద్వారా మళ్లీ ఆ సత్తా చాటుదాం అని చిల్లకూరు మణి అన్నారు.

# కల్పవృక్ష వాహనంపై కోనేటిరాయుడి దివ్య దర్శనం

### వాంఛిత ఫలాల ప్రసాదకుడై భక్తులను కటాక్షించిన శ్రీ గోవిందరాజస్వామి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన మంగళవారం ఉదయం శ్రీ గోవిందరాజస్వామివారు కల్పవృక్ష వాహనంపై భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఉదయం 7 గంటల నుండి వైభవంగా సాగిన వాహనసేవలో గజరాజులు ముందుండగా, మంగళవాయిద్యాలు, కోలాటాలు, గోవింద నామస్మరణల నడుమ మాడవీధులు ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడాయి. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారి అనుగ్రహం పొందారు. ప్రకృతికి ప్రాణాధారమైన వృక్షాలలో కల్పవృక్షం అత్యున్నతమైనదిగా పురాణాలు వర్ణిస్తాయి. సముద్ర మథనంలో ఆవిర్భవించిన ఈ దేవతా వృక్షం భక్తుల వాంఛిత ఫలాలను ప్రసాదించేదిగా ప్రసిద్ధి చెందింది. అలాంటి కల్పవృక్షాన్ని అధిరోహించిన కోనేటిరాయుడు భక్తుల కోరికలను తీర్చే దేవదేవుడిగా దర్శనమిచ్చి భక్తజనులను పరవశింపజేశారు.

### స్నపన తిరుమంజనంలో భక్తి పరవశం

ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం, సుగంధ ద్రవ్యాలు, పండ్ల రసాలతో అభిషేకం చేసి వేదమంత్రోచ్చారణల నడుమ విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు ఊంజల్‌సేవ నిర్వహించనున్నారు.

### సర్వభూపాల వాహనంపై రాత్రి దివ్య దర్శనం

ధర్మపాలనకు దివ్య సందేశమిచ్చే గోవిందుడు : రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు శ్రీ గోవిందరాజస్వామివారు సర్వభూపాల వాహనంపై భక్తులకు దర్శనమివ్వనున్నారు. "రాజా ప్రజారంజనాత్" అన్న సూక్తికి అనుగుణంగా ప్రజలను రక్షించి ధర్మాన్ని స్థాపించేవారే నిజమైన పాలకులని ఈ వాహనసేవ ద్వారా స్వామివారు సందేశమిస్తారు. కలియుగంలో దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం సర్వలోకాల అధిపతిగా సర్వభూపాల వాహనాన్ని అధిరోహించి భక్తులను అనుగ్రహిస్తారని ఆగమశాస్త్రాలు పేర్కొంటాయి.

మే 27న వైభవంగా గరుడసేవ : తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి బ్రహ్మోత్సవాల్లో అత్యంత వైభవంగా జరిగే గరుడసేవ బుధవారం రాత్రి 7 గంటల నుండి 10 గంటల వరకు నిర్వహించనున్నారు. గరుడవాహనంపై స్వామివారి దివ్య దర్శనాన్ని తిలకించేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, టిటిడి డిప్యూటీ ఈవో వి.ఆర్. శాంతి, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, ఏవీఎస్వో ఆర్. శ్రీనివాసరావు, సూపరింటెండెంట్లు శేషగిరి, చిరంజీవి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయరావు, రంజిత్, పలువురు అధికారులు, శ్రీవారి సేవకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పి సుబ్బమ్మ ఆకస్మక మృతి

## పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి : శ్రీ కాళహస్తి రూరల్..

శ్రీకాళహస్తి మండలం, సుబ్బానాయుడు కండ్రిగా గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేణు రెడ్డి వాళ్ళ పెద్దమ్మ పి సుబ్బమ్మ ఆకస్మిక మృతి చెందారు.కావున నేడు శ్రీకాళహస్తి పట్టణం 9వ వార్డులో ఉంటున్న వారి నివాసం వద్ద ఆమె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి . అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో గఫూర్, శ్రీవారి సురేష్, పఠాన్ ఫరీద్, మున్నా రాయల్, శేఖర్ రెడ్డి, రమణారెడ్డి, బాబు తదితరులు ఉన్నారు.

# రైతులకు 90 శాతం సబ్సిడీతో వేరుశెనగ విత్తనాలు అందించాలి

## తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించిన

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటీ రామాంజనేయులు

ప్రజాభూమి, పుట్లూరు



90 శాతం సబ్సిడీతో వేరుశనగ విత్తనాలతో పాటు అన్ని రకాల విత్తనాలను ప్రభుత్వం అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగినది ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి. రామాంజనేయులు మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వర్షాభావ పరిస్థితులు మరియు పెరిగిన సాగు ఖర్చులతో రైతులు నష్టపోతున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం రైతులకు నాణ్యమైన వేరుశెనగ విత్తనాలతో పాటు ఇతర పంటల విత్తనాలను 90 శాతం సబ్సిడీపై అందించి ఆదుకోవాలని కోరారు. అలాగే కౌలు రైతులకు కూడా ఎటువంటి వివక్ష లేకుండా విత్తనాలు, ఎరువులు, రుణాలు మరియు పంట బీమా సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు సరైన సమయంలో విత్తనాలు అందించకపోతే సాగు దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు సబ్సిడీ విత్తనాల పంపిణీ చేపట్టాలని, లేనిపక్షంలో రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు ఎన్ గోపాలకృష్ణ మండల కార్యదర్శి సత్తార్ గోపాల్ యాదవ్ గౌరవ అధ్యక్షులు బోసగాని చిన్ని కృష్ణుడు యాదవ్ మండల నాయకులు ఓబుల్ రెడ్డి పూలరంగడు చిన్న ఉసేను రైతులు చితంబర్ రెడ్డి అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ ఫీజుల భారం నుంచి విముక్తి కావాలి -- ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పిద్దాం: ఏఐఎస్ఎఫ్ పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



ప్రస్తుతం విద్య అనే ప్రాథమిక హక్కును కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు పూర్తిగా వ్యాపారంగా మార్చేశాయని ఆల్ ఇండియన్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు విమర్శించారు. పేద, మధ్యతరగతి కుటుంబాల బలహీనతను ఆసరాగా తీసుకొని లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల భవిష్యత్తు పేరుతో అప్పులు చేయించి, వడ్డీల బారిన పడేలా చేస్తూ అనేక కుటుంబాలను ఆర్థికంగా కుంగదీస్తున్నాయని తెలిపారు. ఒకప్పుడు గ్రామాలకు వెలుగునిచ్చిన ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు నేడు విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడంతో బలహీనపడుతున్నాయని పేర్కొన్నారు. దీనికి ప్రధాన కారణం కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రచారం పేరుతో ప్రజలను మభ్యపెట్టడమేనని ఆరోపించారు. నిజానికి ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, స్కాలర్‌షిప్‌లు వంటి అనేక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వ విద్యపై నమ్మకం తగ్గేలా కొందరు ఉద్దేశపూర్వకంగా పరిస్థితులు సృష్టిస్తున్నారని అన్నారు.కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివించడం వల్ల అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ఫీజులు కట్టలేక అవమానాలు ఎదుర్కొన్న తల్లిదండ్రులు కన్నీళ్లు పెట్టుకున్న ఘటనలు ఉన్నాయని పేర్కొన్నారు. అప్పుల భారంతో కుటుంబాలు చీలిపోయిన సంఘటనలు, తీవ్ర మనస్తాపానికి గురైన విద్యార్థులు, తల్లిదండ్రుల పరిస్థితులు సమాజం ముందున్న చేదు నిజాలని చెప్పారు. విద్య అనేది పిల్లల భవిష్యత్తును నిర్మించాల్సింది గానీ కుటుంబాలను అప్పుల పాలుచేసే వ్యాపారం కాదన్నారు.ప్రభుత్వం వెంటనే కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై నియంత్రణ తీసుకురావాలని కోరారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, "మన పిల్లల భవిష్యత్తుకు ప్రభుత్వ విద్యే బలమైన పునాది" అనే నమ్మకాన్ని ప్రతి తల్లిదండ్రిలో పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వేలాది మంది నేడు డాక్టర్లు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, అధికారులు, శాస్త్రవేత్తలుగా ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తుచేశారు. ప్రభుత్వ విద్య నాణ్యతలేదని చెప్పడం పూర్తిగా తప్పని, సమానత్వం, సామాజిక బాధ్యత, మానవత్వం నేర్పేది ప్రభుత్వ విద్యేనని స్పష్టం చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాల తల్లిదండ్రులు ఒక్కసారి ఆలోచించి లక్షల రూపాయల ఫీజులు కట్టి అప్పుల బారిన పడే బదులు, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి వారి భవిష్యత్తును భద్రపరచాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విద్యను కాపాడటం అంటే పేదల భవిష్యత్తును కాపాడటమేనని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాల బలపడితేనే సమాజం బలపడుతుంది . ప్రభుత్వ విద్యను పరిరక్షిద్దాం -- ప్రతి పిల్లవాడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పిద్దాం!

## ప్రభుత్వ వైద్య సేవల్లో నిమ్మనపల్లి పీహెచ్‌సీకి రాష్ట్ర స్థాయి గుర్తింపు-ఐవిఆర్ఎస్ ర్యాంకింగ్స్‌లో టాప్-30లో స్థానం

ప్రజా భూమి ప్రతినిధి నిమ్మనపల్లి



ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలపై వారి అభిప్రాయాలను స్వచ్ఛందంగా సేకరించే ఐవిఆర్ఎస్ వ్యవస్థలో అన్నమయ్య జిల్లా నిమ్మనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాష్ట్ర స్థాయిలో విశిష్ట గుర్తింపు పొందింది. ప్రభుత్వ వైద్య సేవల నాణ్యత, సిబ్బంది పనితీరు, రోగులకు అందించిన సేవలపై ప్రజల నుంచి వచ్చిన సానుకూల స్పందన ఆధారంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉత్తమ 30 ప్రాథమిక ఆరోగ్య



కేంద్రాల్లో నిమ్మనపల్లి పీహెచ్‌సీ స్థానం సంపాదించింది.ఈ విజయానికి సంబంధించి నిమ్మనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రెడ్డప్ప సేవలను రాష్ట్ర ప్రభుత్వం అభినందించింది. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో చూపిన కృషి, పారదర్శక సేవా విధానం మరియు రోగుల పట్ల చూపిన శ్రద్ధకు గుర్తింపుగా ఈ ర్యాంకింగ్ లభించినట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా అమరావతిలో కమిషనర్ మరియు డైరెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించనుండగా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పనితీరు కనబరిచిన వైద్య సిబ్బందిని అభినందించేందుకు ఆహ్వానించారు. నిమ్మనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సాధించిన ఈ గుర్తింపు జిల్లాకు గర్వకారణమని, ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింతపెంచేలా పనిచేస్తుందని స్థానిక ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## పాండురంగ స్వామి అగ్నిగుండం ప్రవేశ ఆహ్వానం పత్రిక ను అందజేసిన ఆలయ చైర్మన్ కి

## పాండురంగ స్వామి భజన బృంద సభ్యులు

ప్రజా భూమి ప్రతినిధి
:శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు గ్రామంలో నిర్వహించనున్న శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి వార్ల 66వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవములు సందర్భంగా జరగనున్న ఆనంద అగ్నిగుండ ప్రవేశ మహోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ కొట్టే సాయి ప్రసాద్ కి భక్తులు మర్యాదపూర్వకంగా అందజేశారు ఈ సందర్భంగా పాండురంగ స్వామి భజన బృంద సభ్యులు కార్యక్రమ విశేషాలను వివరించి, మహోత్సవానికి విచ్చేసి ఈ కార్యక్రమంలో పాండురంగ స్వామి భజన బృంద సభ్యులు నరసయ్య, నారాయణ, రాఘవుల నాయుడు, మునిరామయ్య తదితర ముచ్చివోలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జలధార...జలహారతితోనే సాగునీటిరంగం అభివృద్ధి

## జల ధార.... జల హారతి పనులు పరిశీలన

ప్రజా భూమి
ప్రతినిధి,రామచంద్రపురం



జలదార...జలహారతితోనే సాగునీటి కాలువలు, చెరువులు, అభివృద్ధి చెందుతాయని తద్వారా వ్యవసాయానికి సాగునీటిని అందించవచ్చని నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ అన్నారు. మంగళవారం మండలంలోని నెనూరు సమీపంలో నక్కల వాగు పూడిక తీత పనులను స్థానిక ఎంపీడీవో పులిరాం సింగ్, ఏఈ ఎత్తి రాజులు, ఏపీవో సుజాతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలధర జల హారతి పనులను నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని కోరారు. ఎంపీడీవో పులిరాం సింగ్ మాట్లాడుతూ మండలంలో జలధార...జలహారతి పథకం ద్వారా గుర్తించిన 54 పనులకు ప్రభుత్వం రూ. 1.37 కోట్ల రూపాయలు మంజూరు చేసిందన్నారు. వంద రోజులలో జలధార జల హారతి పనులను పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎత్తి రాజులు మాట్లాడుతూ 15 సాగునీటి చెరువులకు సంబంధించి 10 జలధార....జలహారతి పనులను పూర్తి చేసినట్లు తెలిపారు. మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఏపీవో సుజాత మాట్లాడుతూ జలదార...జల హారతి పనుల ద్వారా భూగర్భ జలాల నీటిమట్టం పెరుగుతుందన్నారు. జలధార జల హారతి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు.

## క్లస్టర్ వైజ్ మహానాడు ను విజయవంతం చేయండి

## -హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని టిడిపి కార్యాలయంలో బుధవారం, గురువారం జరిగే క్లస్టర్ మినీ మహానాడు ను విజయవంతం చేయాలని అబ్జర్వర్ రామకోటి, హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులు గారి విజయకుమార్ రెడ్డి, టిడిపి సోషల్ మీడియా ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి టిడిపి నాయకులు పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా వారు టిడిపి కార్యాలయ సమీపంలో విలేకరులతో మాట్లాడుతూ క్లస్టర్ 4 పులివెందుల మున్సిపాలిటీ టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు ఈ మినీ మహానాడుకు హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీ సభ్యత్వ కార్డును తీసుకొని రావాలన్నారు. కష్టపడి పని చేసే వారికి పార్టీ గుర్తింపు ఇస్తుందన్నారు. కస్టర్ మినీ మహానాడు విజయవంతం చేయడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరీక్ష చేద్దాం - మత్తును వదిలిద్దాం

### చల్లపాలెంలో మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు, శాంపిల్ టెస్ట్‌లు

ప్రజా భూమి ప్రతినిధి:
శ్రీకాళహస్తి రూరల్..




మండలంలోని చల్లపాలెం బీసీ కాలనీ నందు తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వాడకంపై అవగాహన సదస్సును మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనుమానితుల వద్ద నుండి శాంపిల్స్ సేకరించి టెస్ట్‌లు నిర్వహించారు. గంజాయి, డ్రగ్స్ వాడటం వలన ఆరోగ్యం క్షీణించడమే కాకుండా నేరాలకు పాల్పడేలా చేస్తుందని వారందరికీ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి రూరల్ సీఐ ఇబ్రహీం, ఎస్సై వెంకటేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# నగరంలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ రసవత్తరం

**సైకిల్‌పై క్షేత్రస్థాయిలో పర్యటించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**

**చెత్త వేస్తే సీసీ కెమెరాల నిఘా.. కఠిన చర్యలకు ఆదేశం**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచడం, బందరును సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చేపట్టిన 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి మంగళవారం ఉదయం స్వయంగా పర్యవేక్షించారు. మునుపెన్నడూ లేని విధంగా ఉదయం 7 గంటలకే కలెక్టర్ స్వయంగా సైకిల్‌పై నగర వీధుల్లో పర్యటించి, పారిశుద్ధ్య పనుల తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించడం విశేషం. సైకిల్‌పై కలెక్టర్ రౌండ్స్..తన పర్యటనలో భాగంగా చిలకలపూడి సమీపంలోని ఎఫ్.సి.ఐ గిడ్డంగుల ప్రాంతంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానికులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నగర సుంద రీ కరణలో ప్రతి పౌరుడూ భాగస్వాములు కావాలని, పరిసరాల పరిశుభ్రతకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. బిఫోర్ - ఆఫ్టర్ ఫోటోలు తప్పనిసరిఅనంతరం లక్ష్మీ టాకీస్ సెంటర్ వద్ద ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెనుక ప్రాంతంలో పారిశుద్ధ్య పరిస్థితులను కలెక్టర్ పరిశీలించారు. నిర్లక్ష్యానికి తావు లేకుండా ఉండేందుకు.. నగరంలో చెత్త తొలగింపునకు మునుపు (బిఫోర్), చెత్త తొలగించి శుభ్రం చేసిన తర్వాత (ఆఫ్టర్) తప్పనిసరిగా ఫోటోలు తీసి రికార్డు చేయాలని నగర మున్సిపల్ కమిషనర్‌ను ఫోన్ ద్వారా ఆదేశించారు.కలెక్టర్ గారి కీలక ఆదేశాలు:బల్లల ఏర్పాటు: రైతు బజార్ వద్ద ప్రధాన రహదారి వెంబడి పేరుకుపోయిన చెత్తను, డ్రైనేజీ పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్.. చెత్త తొలగించిన ప్రాంతాల్లో మళ్లీ చెత్త వేయకుండా, అక్కడ ప్రజలు కూర్చునేందుకు వీలుగా బల్లలను ఏర్పాటు చేయాలని సూచించారు.సీసీ కెమెరాల నిఘా నిరంతరం సమస్యగా మారిన 'గార్బేజ్ పాయింట్ల' వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, నిబంధనలు అతిక్రమించి రోడ్లపై చెత్త వేసే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో పారిశుద్ధ్య నిర్వహణ విభాగం కార్యదర్శులు, ఇతర సంబంధిత మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# పచ్చదనం - పరిశుభ్రత ప్రతి పౌరుడి బాధ్యత

**మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్. వి.వి.ఎస్. బాపిరాజు పిలుపు**

**45వ డివిజన్‌లో ఆపరేషన్ క్లీన్ స్వీప్ ముమ్మరం**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి



పచ్చదనం మరియు పరిశుభ్రత మన ఆరోగ్యకరమైన జీవనానికి ఎంతో ముఖ్యమని, పరిసరాలను స్వచ్ఛంగా ఉంచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యతని మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ సిహె చ్. వి.వి.ఎస్. బాపిరాజు అన్నారు. మంగళవారం మచిలీప ట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధి లో సచివాలయ సిబ్బంది, స్వచ్ఛ సైనికులతో కలిసి ఆయన ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఫైర్ స్టేషన్ పక్క రోడ్డు నుంచి ఈడేపల్లి బైపాస్ రోడ్డుకు కలిసే ప్రధాన రహదారి డ్రైనేజీ పక్కన ఉన్న చెత్తను తొలగించి, రోడ్లను ఊడ్పించారు. మేజర్ డ్రైనేజీలో పేరుకుపోయిన వ్యర్థాలను సిబ్బందితో కలిసి దగ్గరుండి తొలగింపజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ స్థానిక ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు.జూన్ 20 వరకు ఆపరేషన్ క్లీన్ స్వీప్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం జూన్ 20వ తేదీ వరకు ప్రతిరోజూ నిరంతరాయంగా కొనసాగుతుంది.చెత్తను వేరు చేయండి ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలోనే తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి, మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి మాత్రమే అందించాలి.డ్రైనేజీల్లో వ్యర్థాలు వేయద్దు మిగిలిపోయిన ఆహార పదార్థాలు, కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ కవర్లను డ్రైనేజీల్లో వేయడం వల్లే నీరు నిలిచిపోయి దోమలు, దుర్వాసన పెరుగుతున్నాయి. ప్రజలు ఈ అలవాటును మానుకోవాలి.ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి సహకరించండిమన చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా, పచ్చ దనంతో ఉంచుకోవడం వల్ల వ్యాధులు దరిచేరవని, ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని కమిష నర్ బాపిరాజు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, పరిసరాలను కాపాడుకుంటేనే అందమైన, ఆరోగ్యకరమైన మచిలీపట్నం నగరాన్ని నిర్మించుకోగలమని ఆయన ఆకాం క్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:ఈ స్వచ్ఛతా కార్యక్రమంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొ రేషన్ డైరెక్టర్ మరియు 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పి. వి. ఫణి కుమార్ పా ల్గొన్నారు. వీరితో పాటు డివిజన్ స్వచ్ఛ సైనికులు గంజాల రవికుమార్, రాయపాటి ఆర్వీఎల్ కిరణ్ కుమార్, మురాల నాగేంద్రం, కేదరాశి నాగేశ్వరరావు, కోమటి వెంకటేశ్వరరావు, డివిజన్ సచివా లయ అడ్మిన్ షేక్ అల్లా బక్షు, శానిటేషన్ సెక్రటరీ మాచవరపు మానస మరియు ఇతర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మైత్రి ఫౌండేషన్

**కిడ్నీ బాధితునికి రూ. 12,000 ఆర్థిక సాయం అందజేత**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి



ఆపదలో ఉన్న ఆపన్నులను ఆదుకోవడమే పరమావధిగా పనిచేస్తున్న స్థానిక ప్రముఖ సామాజిక సేవా సంస్థ మైత్రి ఫౌండేషన్ మరోమారు తన ఉదారతను చాటుకుంది. బందరు చిలకలపూడికి చెందిన కిడ్నీ బాధితుడు బొండాడ ఫణి కుమార్ (43) కుటుంబానికి తక్షణ వైద్య అవసరాల నిమి త్తం ఈరోజు రూ. 12,000 (పన్నెండు వేల రూపాయల) ఆర్థిక సహాయాన్ని చెక్ రూపంలో అందజేశారు.వృద్ధ తల్లి ఆసరాగా దీన స్థితిలో...గత ఐదు సంవత్సరాలుగా రెండు కిడ్నీలు ఫెయిల్ అయి, వారానికి మూడు సార్లు డయాలసిస్ చేయించుకుంటూ ఫణి కుమార్ నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ క్రమంలోనే భార్యాపిల్లలు కూడా దూరమవ్వడంతో, కేవలం వృద్ధ తల్లి ఆసరాగా ఆయన దీన స్థితిలో జీవిస్తున్నారు. నెలకు సుమారు 20 వేల రూపాయల వరకు మందులకే ఖర్చవుతుండటం, ఇటీవల చెవులు కూడా వినిపించని స్థితికి చేరడంతో ఆయన పరిస్థితి అత్యంత దయనీ యంగా మారింది. ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన మైత్రి ఫౌండేషన్ సభ్యులు తక్షణమే స్పందించి ఈ సాయాన్ని అందించారు.బాధితులను ఆదుకోవడమే కేసాని వేణుకుమార్ఈ సందర్భంగా మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు కేసాని వేణుకుమార్ మాట్లాడు తూ... సమాజంలో కటిక పేదరికంలో ఉం టూ, ప్రాణాంతక వ్యాధులతో పోరాడుతున్న నిరుపేదలకు అండగా నిలిచి, వారి కన్నీళ్లను తుడవ డం కంటే మించిన పరమార్థం మరియు దైవకార్యం మరొకటి లేదు. నిస్సహాయ స్థితిలో ఉన్న ఇలాం టి ఆపన్నులను గుర్తించి, మైత్రి ఫౌండేషన్ తన శక్త్యానుసారం నిరంతరం సేవల ను కొనసాగిస ్తుంది అని స్పష్టం చేశారు.పాల్గొన్న ప్రముఖులు అత్యంత మానవతా దృక్పథంతో జరిగిన ఈ సేవా కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్‌రిలాక్స్ ప్రసాద్ (ఉపాధ్యక్షులు)దైవపు రాధాకృష్ణ (కార్యదర్శి)అనిల్, రామకృష్ణ మాస్టారు, మాణిక్యాలరావు (గౌరవ సభ్యులు)తదితరులు పాల్గొని బాధిత కుటుంబానికి ధైర్యాన్ని చెప్పారు. ఫౌండేషన్ చేసిన ఈ సాయంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జలజీవన్ మిషన్, పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**నాణ్యతకు పెద్దపీట వేయాలి జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**

**వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్‌లో ఉన్నత స్థాయి సమీక్ష**





మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

జిల్లాలో జలజీవన్ మిషన్ పథకం కింద చేపడుతున్న వివిధ పనులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు, పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వా లని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరే ట్‌లోని తన ఛాంబర్‌లో గ్రామీణ నీటి సరఫరా విభాగం (RWS), డ్వామా (DWMA), జిల్లా పంచా యతీ, ఐసీడీఎస్ (ICDS) శాఖల అధికారులతో కలెక్టర్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జలజీవన్ మిషన్ పురోగతి, పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం, అంగన్ వాడీ కేంద్రాలలో తాగునీటి సరఫరా, మరుగుదొడ్ల నిర్మాణం, ఇంకుడు గుంతల ఏర్పాటు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.నీటి నాణ్యత పరీక్షలపై ఆరాజలజీవన్ మిషన్ పథకం కింద జిల్లా వ్యాప్తంగా మంజూరైన పనుల వివరాలు, వాటి ప్రస్తుత పురోగతి, మరియు కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపు స్థితిగతులను కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రజలకు సరఫరా అవుతున్న తాగునీటి నాణ్యత పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారా లేదా అనే విషయంపై ఆయన ఆరా తీశారు.కోడూరు మండలంలో పెండింగ్ పనులపై సీరియస్ జిల్లాలోనే కోడూరు మండ లంలో అత్యధికంగా పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణ పనులు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ అసం తృప్తి వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుని, ఆ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. మిగిలిన మండలాల్లోనూ ఇదే తరహాలో ప్రత్యేక శ్రద్ధ వహించి పనులను వేగవంతం చేయాలన్నారు.నిర్మాణాల్లో అధునాతన సౌకర్యాలు:వివిధ మండ లాల్లో పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి అనువైన స్థలాలను త్వరగా గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణాల్లో ఎక్కడా రాజీ పడకుండా నాణ్యమైన సామాగ్రిని మాత్రమే వినియోగించాలని స్పష్టం చేశారు. టాయిలెట్లలో టైల్స్, కమోడ్స్, స్టీల్ కొళాయిలు మరియు సరిపడా గాలి, వెలుతురు వచ్చేలా వెంటిలేషన్ వంటి సౌకర్యాలు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. ఉపాధి హామీ నిధులతో ఇంకుడు గుంతలుజిల్లాలోని సంక్షేమ వసతి గృహాల్లో (హాస్టళ్లలో) విధిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందుకు అవసరమైన నిధులను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGS) నుండి కేటాయించి పనులు చేపడతామని వెల్లడించారు. త్వరలోనే తానే స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి, ఈ పనులన్నింటినీ పరిశీలిస్తానని కలెక్టర్ హెచ్చరించారు.సమావేశంలో పాల్గొన్న ప్రముఖులుఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం కార్యనిర్వహణాధికారి (EE) సోమశేఖర్, మచిలీపట్నం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నటరాజన్, జెడ్పీ డిప్యూటీ సీఈఓ డాక్టర్ ఆనంద్ కుమార్, డ్వామా పీడీ ఎన్. శివప్రసాద్ యాదవ్, ఐసీడీఎస్ పీడీ ఎం.ఎన్. రాణి, డీపీఓ ధనలక్ష్మి, మరియు వివిధ మండలాల ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఆస్తులు పరిరక్షణ కోసం న్యాయపోరాటం

**పెడనలో అగస్తేశ్వర స్వామి దేవాలయ భూములు విషయంలో న్యాయపోరాటంలో పాల్గొన్న హిందూ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు పిన్నం వెంగళరావు**

ప్రజాభూమి పెడన కృష్ణాజిల్లా

పెడనలో శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ అగస్తేశ్వర స్వామి దేవాల యానికి మొగల్తూరు రాజులు ఇనాంగా ఇచ్చిన సుమా రుగా 600 కోట్ల రూపాయల ఆస్తులు పరిరక్షణ కోసం అధికారులకు, ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్న న్యాయం జరగకపోవడంతో తప్పని పరిస్థితులలో న్యాయస్థానాల్లో కేసు నిమిత్తం భక్తుల నుండి ప్రతి కుటుంబానికి ఒక రూపాయి చొప్పున అగస్తేశ్వర స్వామి భక్తుల కుటుం బాల నుండి సమీకరించి న్యాయపోరాటం చేసే కార్యక్రమం లో పాల్గొన్న హిందూ చైతన్య వేదిక ఆంధ్రప్రదే శ్ సంయోజక్ (అధ్యక్షులు ) పిన్నం వెంగళరావు,హిందూ చైతన్య వేదిక సభ్యులు పాల్గొ న్నారు .

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్




ప్రజా భూమి పెడన

బంటుమిల్లిలో పచ్చిరొట్ట విత్తనాల పంపిణీని ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్బంటుమిల్లి వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలువురు రైతులకు ఆయన స్వయంగా విత్తన బస్తాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, భూసారాన్ని పెంచుకోవడంలో పచ్చిరొట్ట ఎరువులైన జనుము, పిల్లిపెసర వంటివి ఎంతో కీలమని తెలిపారు. వీటి సాగు వల్ల భూమికి అవసరమైన నత్రజని లభిస్తుందని, తద్వారా దిగుబడులు పెరుగుతాయని రైతులకు వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తక్కువ ఖర్చుతో నాణ్యమైన పంటలు పండించాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజకవర్గవ్యాప్తంగా అన్ని రైతు సేవ కేంద్రాల్లో (RSK) విత్తనాలు అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ విత్తనాల పంపిణీలో ఎటువంటి జాప్యం కలగకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా ఎస్ఎస్‌సి,పరీక్షలు

**కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి యు.వి. సుబ్బారావు**

కృష్ణాజిల్లా/మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి



కృష్ణా జిల్లాలో రెండవ రోజు ఎస్ఎస్‌సి (SSC) అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షలు (సెకండ్ లాంగ్వేజ్) మరియు ఎపోస్ (APOSS) ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా సాగాయి. ఈ సందర్భంగా జిల్లా విద్యా శాఖ అధికారి యు.వి. సుబ్బారావు మచిలీప ట్నం మండల పరిధిలోని పలు పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించారు.మచిలీపట్నంలోని భాష్యం హైస్కూల్‌లో నిర్వహిస్తున్న ఎస్ఎస్‌సి అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ, ఎపోస్ ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం నిర్మల హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌సి అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ, ఎపోస్ ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలతో పాటు, సెయింట్ జాన్స్ హైస్కూల్‌లోని ఎపోస్ ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని కూడా ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా పరీక్షలు అత్యంత ప్రశాంత వాతావరణంలో, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా నిర్వహించబడుతున్నాయని స్పష్టం చేశారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన తెలిపారు.



# ఎంపీ వల్లభనేని బాలశౌరిపై పేర్ని నాని వ్యాఖ్యలు

**జనసేన శ్రేణుల తీవ్ర ఆగ్రహం**

**కూటమి ధర్మాన్ని విస్మరిస్తే ఊరుకునేది లేదు**

**మచిలీపట్నం జనసేన ఇంచార్జ్ బండి రామకృష్ణ హెచ్చరిక**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరిపై మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు స్థానికంగా తీవ్ర రాజకీయ దుమారం రేపుతున్నాయి. పేర్ని నాని వ్యాఖ్యలను జనసేన పార్టీ నాయకులు, శ్రేణులు అత్యంత తీవ్రంగా ఖండించారు. మచిలీపట్నం జనసేన పార్టీ ముఖ్య నేత బండి రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఒక ప్రకటన విడుదల చేస్తూ తమ నిరసనను, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.రాజకీయ దురుద్దేశమే కారణం..ఈ సందర్భంగా జనసేన నేతలు మాట్లాడుతూ, కూటమి ధర్మాన్ని పూర్తిగా విస్మరించి, ఎంపీ బాలశౌరిపై వ్యక్తిగత విమర్శలకు దిగడం పేర్ని నాని సంస్కారహీనతకు నిదర్శనమని మండిపడ్డారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కట్టుబడి, ప్రజల్లో ఉంటున్న సమర్థుడైన నాయకుడిపై ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలు చేయడం వెనుక కేవలం రాజకీయ దురుద్దేశం మాత్రమే ఉందని వారు హితవు పలికారు.అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఎంపీ బాలశౌరిపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారు. ఇలాంటి తీరును జనసేన శ్రేణులు ఎట్టిపరిస్థితుల్లోనూ సహించవు.— బండి రామకృష్ణ డిసిఎంఎస్ చైర్మన్ తరలివచ్చిన జనసేన శ్రేణులు – బాలశౌరికి సంపూర్ణ మద్దతుఈ ఖండన కార్యక్రమంలో జనసేన పార్టీకి చెందిన పలువురు డివిజన్ ఇంచార్జ్‌లు, వివిధ హోదాల్లో ఉన్న ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఎంపీ బాలశౌరికి తామంతా అండగా ఉంటామని ఏకగ్రీవంగా ప్రకటిస్తూ సంపూర్ణ మద్దతు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులుగడ్డం రాజుకొట్టె వెంకట్రావుపినిశెట్టి వేణుమహమ్మద్ సమీర్‌ఉడుముల బుజ్జిశాయన శివయ్యకొక్కు లక్ష్మణ్‌కర్రీ మహేష్‌వీరితో పాటు జనసేన పార్టీ నియోజకవర్గ, డివిజన్ స్థాయి ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో జనసైనికులు, నాయకులు పాల్గొని పేర్ని నాని వైఖరికి వ్యతిరేకంగా తమ గళాన్ని వినిపించారు.

# మాజీ మంత్రి పేర్ని నానిపై కుంచె నాని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతూ షాకింగ్ కామెంట్స్

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నానిని లక్ష్యంగా చేసుకుని జనసేన నాయకుడు కుంచె నాని తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మచిలీపట్నం రాజకీయాల్లో ఈ వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులను ఉద్దేశించి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై కుంచె నాని తీవ్రంగా మండిపడ్డారు.ఈ సందర్భంగా కుంచె నాని మాట్లాడిన ముఖ్యాంశాలుఆ వ్యవహారమంతా నీ కొడుకు డైరెక్షనే:కొబ్బరి తోట వ్యవహారంలో స్లాబ్ వేయడానికి ముందే నీ కొడుకు ఆ వ్యక్తులతో నిరంతరం టచ్‌లో ఉన్నాడు. ఇదంతా నీ కొడుకు పూర్తి డైరెక్షన్‌లోనే నడిచింది అంటూ కుంచె నాని సంచలన ఆరోపణలు చేశారు.రంగులు వేసుకుని రోడ్డు మీద తిరుగు:రాజకీయ లబ్ధి కోసం నాటకాలు ఆడుతున్నారంటూ మండిపడ్డ ఆయన, బుడబుక్కల వాళ్లలాగా రంగులు వేసుకుని రోడ్డు మీద తిరగడం పేర్ని నానికి అలవాటుగా మారింది అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.పనిపాట లేకుండా పబ్బం గడుపుకుంటున్నారు:అసలు నీకు అంటూ ఒక పని ఉంటే కదా రోజుకో ఒకరిని తిట్టడం, ఆ తిట్లతోనే కాలక్షేపం చేస్తూ పబ్బం గడుపుకోవడం నీకు పరిపాటిగా మారింది" అని దుయ్యబట్టారు. తాట తీస్తాం జాగ్రత్తస్థానిక ఎంపీ, ఎమ్మెల్యేల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరిస్తూ, మా ఎంపీని, ఎమ్మెల్యేను పట్టుకుని ఏమైనా వాగితే తాట తీస్తాం జాగ్రత్త అని కుంచె నాని తీవ్రస్థాయిలో హెచ్చరించారు.మచిలీపట్నంలో వైసిపి, కూటమి నేతల మధ్య మాటల యుద్ధం ఈ వ్యాఖ్యలతో మరింత ముదిరినట్లయింది.



Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677.

# బక్రీదు పండుగ ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- గోవులు అక్రమ రవాణా చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.
- వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కే.రామకృష్ణ.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు పట్టణం లో రానున్న ముస్లింల పవిత్ర పండుగ 'బక్రీద్'ను పురస్కరించుకుని నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, మత సామరస్య పరిరక్షణే ధ్యేయంగా ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ యొక్క ఆదేశాలపై ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కె. రామ కృష్ణ తమ పోలీస్ స్టేషన్ పరిధిలోని మాంస వ్యాపా రస్తులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పండుగ సమయంలో పాటించవలసిన ప్రభుత్వ నిబంధనలు, చట్టపరమైన నిబంధనలపై వ్యాపారస్తులకు అధికారులు క్షుణ్ణంగా దిశానిర్దేశం చేశారు. ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేధ చట్టం ప్రకారం గోవులను (ఆవులు), దూడలను వధించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. పండుగ నిమిత్తం ఎలాంటి చట్టవిరుద్ధమైన వధలకు పాల్పడ కూడదని, నిబంధనలు ఉల్లంఘిస్తే నూతన చట్టాల ప్రకారం కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

పండుగను ఆసరాగా చేసుకుని ఇతర ప్రాంతాల నుండి అనుమతులు లేకుండా లేదా అక్రమంగా గోవులను రవాణా చేయకూడదని, వాహనాలలో మూగ జీవాలను ఇరుకైన పద్ధతుల్లో తరలిస్తూ క్రూరత్వానికి పాల్పడితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఏలూరు నగరంలో దశాబ్దాలుగా ఉన్న మత సామరస్యానికి ఎలాంటి విఘాతం కలగకుండా ప్రతి



ఒక్కరూ సహకరించా లని కోరారు. ఇతరుల మనోభావాలు దెబ్బ తినేలా ప్రవర్తించరా దని, పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పండుగ త్యాగానికి ప్రతీక అని, కాబట్టి వధకు సంబంధించిన ఫోటోలను గానీ, వీడియోలను గానీ సోషల్ మీడియా వేదికల్లో పోస్ట్ చేసి అనవసరమైన ఉద్రిక్తతలకు తావివ్వ కూడదని హితవు పలికారు. సోషల్ మీడియా గ్రూపులపై పోలీస్ ఐటీ కోర్ విభాగం నిరంతర నిఘా ఉంచుతుందని స్పష్టం చేశారు. వ్యాపారస్తులు, ముస్లిం సోదరులు పండుగ ప్రార్థనలు, ఆచారాల అనంతరం పరిసరాల పరిశుభ్రత విషయంలో మున్సిపల్ అధికారు లకు సహకరించాలని, వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో లేదా రోడ్లపై వేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల ని కోరారు. చట్టాన్ని అతిక్రమించి ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా సహించేది లేదు. అందరూ పోలీసులకు సహకరించి బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి అని ఇన్స్పెక్టర్ కె. రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సమావేశంలో వన్ టౌన్ పోలీస్ సిబ్బంది, స్థానిక మాంస వ్యాపారస్తులు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మడికి గ్రామ శివారులో పేకాట స్థావరంపై దాడి: ఎస్సై జి నరేష్

అదుపులో ఆరుగురు రూ.3,750 నగదు స్వాధీనం.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కొనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై ఆలమూరు పోలీస్ స్టేషన్ ఎస్సై జి. నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ. 3,750 నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మడికి గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు అక్రమంగా పేకాట ఆడుతున్నారనే సమాచారం అందడంతో ఎస్సై జి. నరేష్ తన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఘటన స్థలంలో పేకాట ఆడుతున్న ఆరుగురిని పట్టుకుని, వారి వద్ద ఉన్న నగదు, పేకాట సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై 9(1) ఏపీ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఎస్సై జి. నరేష్ హెచ్చరించారు.

# త్వరలో కాకినాడలో మెగా జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన

- రూ.45 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న కేంద్రం
- ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ

జిల్లా కేంద్రం కాకినాడలో త్వరలో జాతీయ స్థాయి చేనేత వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో ఉప్పాడ, పెద్దాపురం, పిఠాపురం పరిసర ప్రాంతాల్లో చేనేత రంగంపై ఆధారపడి వందలాది కుటుంబాలు జీవిస్తున్నాయని, చేనేత ఉత్పత్తులకు స్థానికంగా ఆదరణ ఉన్నప్పటికీ, ఉత్పత్తులను మరింత ప్రోత్సహించి జాతీయ స్థాయిలో మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో కాకినాడ



లో జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం (ఎన్ హెచ్ డి పి) పథకం ద్వారా కాకినాడ లో వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేయాలని గత ఏడాది జూన్ లో కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ కు లేఖ వ్రాయగా, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదన అందిన వెంటనే తప్పక ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు, దీనికి అనుగుణంగా కాకినాడ జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారులు ఈ ఏడాది మార్చిలో రూ.45 లక్షల వ్యయంతో అంచనాల రూపొందించి రాష్ట్ర అధికారులకు పంపించగా, రాష్ట్ర ప్రభుత్వం దాన్ని ఆమోదించి కేంద్రానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిన నేపథ్యంలో వస్త్ర ప్రదర్శన ఏర్పాటుకు అవసరమైన నిధులు త్వరితగతిన మంజూరు చేయాలని ఇప్పటికే కేంద్ర టెక్స్ టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ కు లేఖ రాయగా, సానకూలంగా స్పందించి త్వరలోనే కాకినాడలో మెగా జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, వస్త్ర ప్రదర్శన ఏర్పాటు ద్వారా స్థానిక చేనేత కార్మికులకు గుర్తింపు లభించడంతో పాటు మార్కెటింగ్ స్థాయి పెరిగి ఆర్థికంగా నిలదొక్కుకుంటారని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## పట్టణ పారిశుధ్యంపై స్పెషల్ ఫోకస్.. తునిలో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'

ప్రజా భూమి ప్రతినిధి-తుని

తుని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ వెంకటరావు పర్యవేక్షణలో పారిశుధ్య కార్మికులు 13వ వార్డు జీఎన్టీ రోడ్ పరిసర ప్రాంతాల్లోని రహదారులను పూర్తిస్థాయిలో శుభ్రపరిచారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడు



తూ.. పట్టణంలో ఎక్కడా రోడ్లపై చెత్త పేరుకు పోకుండా నిరంతరం చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అంటువ్యాధులు ప్రబలకుండా వీధులు, మురుగు కాలువల్లో చెత్త నిల్వలు లేకుండా చూడాలన్నారు. పట్టణ పారిశుధ్య పరిరక్షణలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు మాత్రమే అందించాలని, రోడ్లపై చెత్త వేయరాదని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## విజిబుల్ పోలీసింగ్‌తో రోడ్డు భద్రతపై అవగాహన




ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

నూజివీడు డీఎస్పీ ప్రసాద్ ఆదేశాల మేరకు, నూజివీడు గ్రామీణ సీఐ వి నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఆగిరిపల్లి ఎస్ఐ శుభశేఖర్ పోలీసు సిబ్బందితో కలిసి మంగళవారం ఆగిరిపల్లి ప్రధాన వీధుల్లో విజిబుల్ పోలీసింగ్, ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. గ్రామ ప్రధాన రహదారిపై ప్రతిరోజూ సాయంత్రం ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండటంతో ట్రాఫిక్ నియంత్రణతో పాటు రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగం ప్రమాదాలకు దారితీస్తుందని సూచిస్తూ "వేగం వద్దు--ప్రాణం ముద్దు" నినాదాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ, ప్రతి వాహనదారుడు సురక్షితంగా ప్రయాణించి క్షేమంగా గమ్యస్థానానికి చేరుకోవాలని ఎస్ఐ శుభశేఖర్ తెలిపారు.

## మహానాడు ఏర్పాట్లు విజయవంతం చేయాలి

-మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు



టీడీపీ మహానాడు పార్టీ బలం, క్రమశిక్షణ, సంస్థాగత స్ఫూర్తికి ప్రతీక అని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. మే 27, 28 తేదీలలో ఎన్టీఆర్ భవన్ నుంచి ప్రత్యక్ష ప్రసారాల ద్వారా హైబ్రిడ్ మహానాడు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూజివీడు నియోజకవర్గంలోని 10 క్లస్టర్ల పరిధిలో నాలుగు మండలాలు, నూజివీడు పట్టణంలో మహానాడు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం, పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు అనుకూల రాష్ట్రంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతోందని, విదేశీ పారిశ్రామికవేత్తలు కూడా రాష్ట్రంపై ఆసక్తి చూపుతున్నారని మంత్రి తెలిపారు.

## మహానాడు ఏర్పాట్లను పర్యవేక్షించిన పరిశీలకుడు కన్నబాబు




ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహానాడు-2026 కార్యక్రమం విజయవంతానికి చేపట్టిన ఏర్పాట్లను పార్టీ పరిశీలకుడు ప్రశాంత్ కుమార్ (కన్నబాబు) మంగళవారం సాయంత్రం పరిశీలించారు. కొత్తపేట నియోజకవర్గంలోని కొత్తపేట మండలం వానపల్లి, మోడేకూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన 7, 8 క్లస్టర్ల సమావేశ వేదికలను సందర్శించి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ మండపాల వద్ద ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడి స్క్రీన్లు, డయాస్, సౌండ్ సిస్టమ్, కూర్చొనే సదుపాయాలు తదితర ఏర్పాట్ల గురించి స్థానిక పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. మహానాడు కార్యక్రమానికి హాజరయ్యే పార్టీ శ్రేణులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మహానాడును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్, క్లస్టర్ ఇంచార్జులు పల్లి ఏసు, కముజు గంగాధర్ రావు, రెడ్డి తాతాజీ, యూనిట్ ఇంచార్జ్ బండారు వీరబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కడలి భీమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శృంగేరి శారదా పీఠం భగవద్గీత పోటీల్లో 'రాధాకుమారి' కి ప్రథమ స్థానం

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

శృంగేరి శారదా పీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత మెమరైజేషన్ పోటీల్లో కొత్తపేటకు చెందిన కంచర్ల రాజా భార్య రాధాకుమారి ప్రతిభాపాటవాలు కనబరిచి ప్రథమ స్థానాన్ని సాధించారు. ఆధ్యాత్మిక జ్ఞానం, అంకితభావంతో పోటీల్లో పాల్గొన్న ఆమె విజయం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. కొత్తపేట వాసవీ కన్యకా పరమేశ్వరి మహిళా సంఘంలో ముఖ్య సలహాదారుగా సేవలందిస్తున్న రాధాకుమారి,



పోటీల్లో ప్రారంభ దశ నుంచి ఫైనల్ వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. ప్రపంచ నలుమూలల నుంచి పాల్గొన్న అనేక మంది పోటీదారుల మధ్య ఆమె తన ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. శృంగేరి పీఠంలో నిర్వహించిన ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి పలువురు పాల్గొనగా, ఉమ్మడి జిల్లా పరిధిలో ప్రథమ స్థానం సాధించిన ఏకైక వ్యక్తిగా రాధాకుమారి నిలిచారు. ఆమె సాధించిన ఈ విజయంతో కొత్తపేట ప్రాంతానికి ప్రత్యేక గౌరవం దక్కిందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇటీవల శృంగేరి శారదా పీఠంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పీఠాధిపతి శ్రీ భారతీ తీర్థ మహాస్వామి సమక్షంలో పీఠం నిర్వాహకులు రాధాకుమారిని సత్కరించారు. ఈ సందర్భంగా ప్రశంసాపత్రంతో పాటు రూ.21 వేల నగదు బహుమతిని అందజేశారు. రాధాకుమారి సాధించిన ఈ ఘనతపై మహిళా సంఘాల ప్రతినిధులు, ఆధ్యాత్మిక వర్గాలు, స్థానిక ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# గోదావరి గలగల కాదు... కాలుష్యంతో విలవిల

- రోడ్లు కంటే ముందు గోదావరి జలాల శుద్ధి జరగాలి
- నదిని మురికిగా ఉంచి భక్తులను స్నానాలు చేయమనడం వంచించడమే
- పారిశ్రామికవేత్తల మాటల్లో నియమాలు... చేతల్లో ఉల్లంఘనలు
- ఆంధ్ర పేపర్ మిల్లు సంస్థ నిబంధనలను ఉల్లంఘించింది
- కనీసం పన్ను బకాయిలు కూడా చెల్లించలేదు

ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

మంగళవారం రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయంలో గోదావరి నది కాలుష్యం, పుష్కరాల సన్నద్ధతపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 'ఒకప్పుడు గలగలా ప్రవహించిన గోదావరి తల్లి, నేడు పారిశ్రామిక వ్యర్థాల కాలుష్యంతో విలవిల లాడుతోంది. నదిని మురికిగా ఉంచి, భక్తులను పవిత్ర స్నానాలు చేయమనడం ప్రజలను వంచించడమే అవుతుంది. ఇంత కలుషిత నీటిలో స్నానాలు చేస్తే పుణ్యం వస్తుందో లేదో తెలియదు కానీ, జబ్బులు రావడం మాత్రం ఖాయమ'ని ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ, అటవీ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. పుష్కరాల కోసం రోడ్లు, రంగులు వేయడం కంటే ముందు గోదావరి నది కాలుష్యాన్ని తగ్గించాలని అధికారులకి స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయంలో గోదావరి నది కాలుష్యం, పుష్కరాల సన్నద్ధతపై జిల్లా అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహిస్తారు. ఈ సమావేశానికి ముందు తూర్పు లంక లాగూన్స్ పరిశీలించారు. అక్కడి నుంచి తిరిగి వస్తూ నల్లా ఛానెల్ ను మరోసారి పరిశీలించారు. కన్వేయర్ బెల్ట్ మీద మురుగు నీరు శుద్ధి ప్రక్రియ ముందుకు వెళ్లకపోవడం గుర్తించారు. దీనిపై అధికారుల నుంచి వివరణ తీసుకున్నారు. అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ , పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "ఒక వైపు పుణ్య నది గోదావరిలో స్నానం చేస్తే పుణ్యం వస్తుందని భక్తులకు చెబుతూ.. మరో వైపు భారీ స్థాయిలో మురుగు నీటిని నేరుగా నదిలోకి వదలడం అత్యంత హాస్యాస్పదం, దారుణం. స్నానం చేస్తే పుణ్యం వస్తుందో రాదో తెలియదుగానీ... జబ్బులు వచ్చే ప్రమాదం మాత్రం పొంచి ఉంది. రాజమండ్రి నగరం నుంచి ప్రతి రోజూ 75 మిలియన్ లీటర్ల మురుగునీరు వస్తుంటే, అందులో కేవలం 30 మిలియన్ లీటర్లను మాత్రమే శుద్ధి చేస్తున్నారు. మిగిలిన 45 మిలియన్ లీటర్ల మురికినీటిని ఎటువంటి శుద్ధి లేకుండానే నేరుగా గోదావరి నదిలోకి వదిలేస్తున్నారు. గోదావరి తల్లి మన తప్పులన్నింటినీ భరిస్తూ ప్రవహిస్తోంది కాబట్టి సరిపోయింది. కానీ పవిత్రమైన పుష్కర స్నానాలు ఆచరించేందుకు దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులు మురుగు నీటిలో స్నానం




చేస్తున్నామనే భావన కలగకూడదు.

మురుగునీటి శుద్ధికి బడ్జెట్ ఎక్కడ? రాబోయే పుష్కరాల కోసం అన్ని రకాల వసతులు, రోడ్లు, ఘాట్‌ల నిర్మాణం, మౌలిక వసతులు కోసం దాదాపు రూ.8,000 కోట్ల బడ్జెట్ ప్రతిపాదనలు అధికారులు సిద్ధం చేసుకున్నారు. భక్తులకు అన్ని వసతులు కల్పిస్తున్నాం కానీ, వారు స్నానం చేసే గోదావరి నదిని శుభ్రంగా ఉంచే మురుగునీటి శుద్ధికి మాత్రం పైసా బడ్జెట్ కేటాయించలేదు. రోజూ 45 ఎంఎల్డీ మురుగునీరు నేరుగా నదిలోకి వెళ్తుంటే.. దాన్ని ఆపడానికి బడ్జెట్ పెట్టకుండా, మిగతా వసతులకు రూ. 8,000 కోట్లు ఖర్చు పెడితే ఏం లాభం? కొన్నేళ్ల క్రితం ఏలూరులో తాగు నీరు కలుషితమై, ప్రజలు వింత వ్యాధి బారిన పడి పది మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి ఘటనలను దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా ఉండాలి. గోదావరి నదిలోకి మురుగు నీరు కలవకుండా నిరోధించేందుకు, అత్యుత్తమ టెక్నాలజీతో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలి.

### వాళ్లది బాధ్యత లేని నిర్లక్ష్యం

నిన్న జరిగిన సమావేశంలో పారిశ్రామికవేత్తలు తాము అన్ని నిబంధనలూ కచ్చితంగా పాటిస్తున్నామని చెప్పారు. కానీ ఈ రోజు ఆంధ్ర పేపర్ మిల్లు పరిసరాల్లో క్షేత్రస్థాయికి వెళ్లి చూస్తే వారు చెప్పిన మాటలకు, అక్కడ ఉన్న పరిస్థితులకు ఎక్కడా పొంతన లేదు. పరిశ్రమ నుంచి వస్తున్న రసాయన వ్యర్థ జలాల కోసం కనీసం ఒక కాంక్రీట్ కెనాల్ కూడా నిర్మించలేదు. విషపు నీటిని నేరుగా వదిలేయడం వల్ల చుట్టుపక్కల భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమైపోతున్నాయి. ఈ రసాయన మురికి నీరంతా నేరుగా పవిత్ర గోదావరిలో కలవడం వల్ల నదిలో విపరీతంగా గుర్రపుడెక్క పెరిగిపోతోంది. నది పర్యావరణ వ్యవస్థ సర్వనాశనమవుతోంది. ఇన్ని తప్పులు చేస్తూ, తిరిగి మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు అని ఆ పరిశ్రమ వాళ్ళు మాట్లాడుతున్నారు.

### కోట్లు అర్జిస్తున్నా... రూ. 13 కోట్ల టాక్స్ కట్టలేదు

ఆంధ్రా పేపర్ మిల్లు సంస్థ రూ.500 కోట్ల భారీ లాభాలు గడిస్తున్నా, ప్రభుత్వానికి కట్టాల్సిన రూ.13 కోట్ల పన్ను బకాయిలను మాత్రం చెల్లించడం లేదు. క్షేత్రస్థాయిలో ఇన్ని ఉల్లంఘనలకు పాల్పడుతూ పర్యావరణాన్ని నాశనం చేస్తున్నా, కాలుష్య నియంత్రణ మండలి బోర్డు ఆ యాజమాన్యానికి కనీసం ఒక్క నోటీసు కూడా పంపించలేదు. పన్ను బకాయిలు ఎందుకు కట్టలేదని, కాలుష్యాన్ని ఎందుకు నియంత్రించలేదని ప్రశ్నిస్తే.. తాము 3 వేల మందికి ఉద్యోగాలు ఇస్తున్నామని యాజమాన్యం సాకులు చెప్పడం సరికాదు. ఫ్యాక్టరీ నడపడానికి మన గోదావరి జలాలను వాళ్లు వాడుకుంటున్నారు కనుకే ఉపాధి కల్పిస్తున్నారు. స్వచ్ఛమైన గాలి, నీరు, పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రజలందరి ప్రాథమిక హక్కు. ఉద్యోగాలు ఇస్తున్నామనే సాకుతో ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాసే అధికారం ఎవరికీ లేదు. కాలుష్యంపై గట్టిగా నిలదీస్తే రాష్ట్రం వదిలి వెళ్లిపోతాం అని కొందరు బెదిరింపు ధోరణిలో మాట్లాడుతున్నారు. ఇలాంటి బెదిరింపులకు మేము లొంగేవాళ్లం కాదు. పారిశ్రామికవేత్తల మీద మాకు తగిన గౌరవం ఉంది. ఉద్యోగాలు ఇస్తున్నారనే మిమ్మల్ని గౌరవిస్తున్నాం. కానీ పర్యావరణాన్ని రక్షించడం మీ ప్రాథమిక బాధ్యత . దయ చేసి ఆ బాధ్యతను గుర్తించి నడుచుకోవాలి.

### రూ. 1368 కోట్లు మంజూరు చేశాం

గోదావరి పుష్కరాలు జరిగే 6 జిల్లాల్లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి ఈ రెండేళ్లలో 1849 కిలోమీటర్ల బీటీ రోడ్లు రూ. 1368 కోట్లతో మంజూరు చేశాం. అందులో 229 కిలోమీటర్ల బీటీ రోడ్లు పూర్తయ్యాయి. 190 కిలోమీటర్ల పనులు పురోగతిలో ఉన్నాయి. ఇందులో ఇప్పటికే 600 కిలోమీటర్లు సాస్కీ పథకం ద్వారా మంజూరు చేశాం. 2076 కిలోమీటర్ల సీసీ రోడ్లు రూ.1038కోట్లతో మంజూరు చేశాం. అందులో 1340 కిలోమీటర్ల రోడ్లు పూర్తయ్యాయి. 684 కిలోమీటర్ల పనులు పురోగతిలో ఉన్నాయి. అడవి తల్లి బాట కింద మరో 216 కిలోమీటర్ల బీటీ రోడ్లు రూ.180 కోట్లతో మంజూరు చేశాం. అందులో 95 కిలోమీటర్ల పనులు పురోగతిలో ఉన్నాయి. 42 కిలోమీటర్ల పనులు పూర్తయ్యాయి. మిగిలినవి కూడా టైమ్ లైన్ పెట్టుకొని పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను కోరుతున్నాను. ఇవి కాకుండా ఇంకా 1324 కిలోమీటర్ల బీటీ రోడ్లుకు రూ.989 కోట్లు కావాలని అధికారులు కోరారు. ఇందులో 480 కిలోమీటర్లు బీటీ రోడ్లు ప్రాధాన్యత ఆధారంగా కావాలని కోరారు. వీటిని కూడా ఒకసారి పరిశీలించి ఒక నిర్ణయం తీసుకుంటాం. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు, శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డి నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, కమిషనర్ రాహుల్ మీనా, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జాతీయ అర్హత పరీక్ష నీట్ నిర్వహణకు పగడ్బందీగా ఏర్పాట్లు

- 11 పరీక్షా కేంద్రాల్లో జూన్ 21న కాకినాడ జిల్లాలో నీట్-2026 పరీక్ష..
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

వచ్చే నెల జూన్ 21వ తేదీన జిల్లాలో నిర్వహించనున్న జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష (నీట్-2026)ను అత్యంత పగడ్బందీగా, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. వివిధ శాఖల అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు, నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. గత మే నెలలో నిర్వహించిన నీట్ పరీక్షను ఎన్ఏటీ రద్దు చేసిన నేపథ్యంలో జిల్లాలో పారదర్శకంగా పరీక్ష నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడారు.. జూన్ నెల 21న కాకినాడ జిల్లా వ్యాప్తంగా మొత్తం 11 పరీక్షా కేంద్రాల్లో 3,162 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారన్నారు. మధ్యాహ్నం 02:00 గంటల నుండి సాయంత్రం 05:15 గంటల వరకు (దివ్యాంగులకు సాయంత్రం 06:15 వరకు) పరీక్ష జరుగుతుందని, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్రాల వద్ద తాగు నీరు, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య బృందాలు మరియు అంబులెన్స్ సదుపాయాలను సిద్ధం చేయాలని ఏపీఈపీడీసీఎల్, వైద్య ఆరోగ్య శాఖలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా సామగ్రి భద్రత మరియు రవాణా విషయంలో ఎటువంటి అలసత్వం వహించరాదని, స్ట్రాంగ్ రూమ్‌ల నుండి మెటీరియల్‌ను పోలీస్ బందోబస్తు మధ్య కేంద్రాలకు తరలించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణకు గాను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తగినంత మంది సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు




చేయాలన్నారు. అభ్యర్థుల పూర్తిగా తనిఖీ చేసిన తర్వాతనే పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా మహిళా మరియు పురుష పోలీసులను నియమిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. అలాగే పరీక్ష సజావుగా సాగేందుకు వీలుగా అన్ని పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో బీఎన్ఎస్ఎస్ సెక్షన్-163 (పాత సీఆర్పీసీ 144 సెక్షన్) ప్రకారం ఆంక్షలు అమలులో ఉంటాయని, కేంద్రాల వద్ద సీసీటీవీ కెమెరాలు, జామర్లను ఏర్పాటు చేయడంతో పాటు ప్రతీ గదిని వీడియోగ్రఫీ చేయాలని జిల్లా స్పష్టం చేశారు. అభ్యర్థుల రవాణా సౌకర్యార్థం ఆర్టీసీ ద్వారా ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు పేర్కొంటూ, పరీక్షా విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది అందరూ ఎన్‌టీఏ (ఎన్టీఏ) జారీ చేసిన గుర్తింపు కార్డులతోనే కేంద్రాల్లోకి ప్రవేశించాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో నీట్ పరీక్ష విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

సమావేశంలో జిల్లా నీట్ నోడల్ అధికారి, డీఆర్వో డా.టి.తిప్పే నాయక్, జిల్లా అగ్నిమాపక అధికారి సీహెచ్. కృపావరం, వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ డీఎంహెచ్ఓ డా చలమయ్య, నీట్ పరీక్ష సిటీ కో-ఆర్డినేటర్ కాకినాడ జేఎన్టీయూ సీనియర్ ప్రొఫెసర్ డా.జీవీఎస్ఆర్.దీక్షితులు, కేంద్రియ విద్యాల ప్రిన్సిపాల్ కె.విజయ శ్రీనివాస్, కలెక్టరేట్ కో-ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ ఎం.జగన్నాథం, పాఠశాల విద్యా, విద్యుత్తు, పోస్టల్, ప్రజారవాణా ఇతర శాఖల అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 1న తుని నియోజకవర్గానికి సీఎం చంద్రబాబు



ప్రజా భూమి ప్రతినిధి-తుని

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పర్యటనకు జూన్ ఒకటవ తేదీన వచ్చే అవకాశం ఉన్నందున అధికార యంత్రాంగం, కూటమి నాయకులు ముందస్తు ఏర్పాట్లపై దృష్టి సారించారు. కాకినాడ జిల్లా పరిధిలోని తుని నియోజకవర్గంలో సీఎం పర్యటన దాదాపు ఖరారయ్యే సూచనలు ఉండటంతో, తుని మండలం చామవరంలో సన్నాహాలు చేయాలని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, ప్రభుత్వ విప్ యనమల దివ్య అధికారులను, పార్టీ యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం తేటగుంట క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు టీడీపీ శ్రేణులు, పోలీసు అధికారులతో ముందస్తు సమీక్షా సమావేశం నిర్వహించారు.ప్రస్తుతం రెండు రోజుల పాటు మహానాడు జరుగుతున్నందున, సీఎం షెడ్యూల్ ఖరారైతే ఏర్పాట్లకు వ్యవధి చాలా తక్కువగా ఉంటుందని ఆయన నేతలకు గుర్తుచేశారు. ఒకవేళ సీఎం పర్యటన ఖరారైతే చామవరంలో ప్రజాదర్బార్, పెన్షన్ల పంపిణీ, క్యాడర్‌తో సమావేశాలకు అనుగుణంగా రూట్ మ్యాప్ నిర్దేశించుకోవాలని సూచించారు. ఈ అంచనాల నేపథ్యంలో పెద్దాపురం డీఎస్పీ తిలక్, సీఐలు గీతా రామకృష్ణ, చెన్నకేశవరావు, రూరల్ ఎస్సై కృష్ణమాచార్యులు చామవరం పరిసరాల్లో హెలిప్యాడ్ స్థలాలను పరిశీలించారు. ఈ సమీక్షలో యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి, యినుగంటి సత్యనారాయణ, మోతుకూరి వెంకటేష్, మల్ల గణేష్ తదితర సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, కోనసీమ జిల్లా కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బండారు సత్యానందరావు తేటగుంట క్యాంప్ కార్యాలయానికి విచ్చేసి యనమల రామకృష్ణుడిని మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు.

## జాతీయ రహదారిపై మూసివేసిన జంక్షన్‌ను తిరిగి తెరవాలి

**-బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పొనుగుపాటి శ్రీనివాస్ డిమాండ్.**

ప్రజాభూమి ప్రతినిధి- కొత్తపేట.



రావులపాలెంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ ఇన్‌గేట్ ఎదురుగా జాతీయ రహదారిపై ఎన్నో ఏళ్లుగా ప్రజలకు అందుబాటులో ఉన్న జంక్షన్‌ను ఇటీవల మూసివేయడంతో స్థానికులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పొనుగుపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని వెంటనే ఆ జంక్షన్‌ను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ప్రజల తరఫున సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేసిన శ్రీనివాస్, జాతీయ రహదారి నాలుగు లైన్ల విస్తరణ అనంతరం రావులపాలెంలో కళా వెంకట్రావు సెంటర్‌తో పాటు ఆర్టీసీ బస్ స్టేషన్ ఇన్‌గేట్ వద్ద రోడ్డు దాటేందుకు జంక్షన్లు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. అయితే తాజాగా ఇన్‌గేట్ వద్ద ఉన్న జంక్షన్‌ను మూసివేయడంతో ప్రజలకు కళా వెంకట్రావు సెంటర్ ఒక్కటే మార్గంగా మిగిలిందన్నారు. దీంతో బస్ స్టేషన్‌కు వచ్చే ప్రయాణీకులు, సి.ఆర్.సి రోడ్డువైపు వెళ్లే ప్రజలు, స్థానిక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా సి.ఆర్.సి రోడ్డులో ఉన్న శ్మశానవాటికకు వెళ్లే వారికి కూడా ఈ మార్గమే ప్రధాన దారిగా ఉండటంతో సమస్య మరింత తీవ్రమైందన్నారు. ప్రస్తుతం జంక్షన్ మూసివేత కారణంగా ప్రజలు దూరంగా తిరిగి కళా వెంకట్రావు సెంటర్ వద్దకు వెళ్లాల్సి వస్తోందని, దీంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీ పెరిగి తరచూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా శనివారాల్లో వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం కు వెళ్లే భక్తుల వాహనాలతో జాతీయ రహదారి మరింత రద్దీగా మారుతోందన్నారు. ఇక చుట్టూ తిరిగి వెళ్లలేక కొందరు ప్రజలు మూసివేసిన జంక్షన్ వద్దనే నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు దాటుతున్నారని, ఇది ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని బస్ స్టేషన్ ఇన్‌గేట్ వద్ద జంక్షన్‌ను యథాతథంగా తెరిచి, అక్కడ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాస్త్రీయ విత్తన శుద్ధితో వరి సాగులో అధిక దిగుబడులు

- ముందస్తు వరి సాగు కోసం రైతులు సిద్ధం కావాలి.
- వేరు సరిగా లేని విత్తనాలను వాడవద్దు.
- తక్కువ మొలకెత్తే విత్తనాలను అమ్మడం చట్టరిచ్చా నేరం.
- శుద్ధి చేసిన విత్తనాలను ఎండలో పెట్టవద్దు.
- శుద్ధి చేసిన విత్తనాలను తినడానికి, పశువులకు వాడవద్దు.
- వ్యవసాయ సహాయ సంచాలకులు.నాగకమార్.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

ప్రస్తుత సాగు సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని వరి సాగు చేసే రైతులు ఆశించిన మేర దిగుబడులు సాధించాలంటే విత్తన నాణ్యత, ముందస్తు మొలక శాతం పరీక్ష, విత్తన శుద్ధి అత్యంత కీలకమని రామచంద్రపురం వ్యవసాయ సహాయ సంచాలకులు బి.నాగకుమార్ సూచించారు. ఈమేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన ద్వారా రామచంద్రపురం పరిసర ప్రాంతాల రైతులకు అవగాహన మేరకు తెలియజేసారు. విత్తనం నేల ద్వారా ఆశించే తెగుళ్ళు, పురుగులు మరియు శిలీంధ్రాల నుండి మొలకెత్తే మొక్కలను కాపాడటానికి విత్తన



శుద్ధి ఒక 'రక్షణ కవచం' లాగా పనిచేస్తుందని పేర్కొన్నారు.వరి రైతుల అవగాహన కోసం ముఖ్యమైన సమాచారంతో పాటు మార్గదర్శకాలు వివరించారు.మార్కెట్లో కొనుగోలు చేసిన లేదా సొంతంగా నిల్వ ఉంచుకున్న వరి విత్తనాలను నారుమడి పోయడానికి ముందే మొలక శాతం పరీక్షించుకోవాలని సూచించారు. వరి పంటకు కనీస మొలక శాతం 80శాతం నుండి 85 శాతం ఉండాలని తెలిపారు .ఒక శుభ్రమైన కాటన్ గుడ్డను నీటితో తడిపి, అదనపు నీటిని పిండి దానిపై వరుసగా 100 వరి విత్తనాలను అమర్చి, గుడ్డను చుట్టి ప్లాస్టిక్ కవర్లో లేదా నీడ పట్టున ఉంచాలని, గుడ్డ ఆరిపోకుండా రోజువారీగా కొద్దిగా నీరు చల్లుతూ తేమను కాపాడాలని అన్నారు. అంత ర్జాతీయ విత్తన పరీక్షా ప్రమాణాల ప్రకారం వరి విత్తనాల మొలకల లెక్కింపును విత్తనాలు తడిపెట్టిన 5వ రోజునఒకసారి గుడ్డ విప్పి చూసి, వేగంగా, బలంగా మొలకెత్తిన సాధారణ మొలకలనుగుర్తించి లెక్కించాలన్నారు.10వ రోజు సరిగ్గా తుది లెక్కింపు చేపట్టాలని,ఆ రోజు పరిపూర్ణమైన వేరు వ్యవస్థ, కాండం, ఆకులు ఉన్న సాధారణ మాత్రమే పూర్తిగా లెక్కించాలని,వేరు సరిగ్గా లేని అసాధారణ మొలకలను, కుళ్ళిపోయిన లేదా అస్సలు స్పందన లేని చనిపోయిన విత్తనాలను లెక్కింపులోకి తీసుకోకూడదని సూచించారు .10వ రోజున వచ్చిన సాధారణ మొలకల సంఖ్య పరీక్షించిన తరువాత 100 విత్తనాలకు10వ రోజు నాటికి 85 ఆరోగ్యకరమైన మొలకలు వస్తే, మొలక శాతం 85 శాతం అవుతుందని పేర్కొన్నారు.విత్తన నియంత్రణ చట్టం ప్రకారం నిర్దేశిత ప్రమాణాల కంటే తక్కువ మొలక శాతం ఉన్న విత్తనాలను విక్రయించడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు.

మొలక శాతం సరిగ్గా ఉన్న విత్తనాలకు నాటడానికి ముందు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేయాలని,దీనివల్ల తెగుళ్ల నివారణతో పాటు, అధిక మొలక శాతం, తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం మరియు ప్రతికూల వాతావరణాన్ని తట్టుకునే శక్తి మొక్కలకు లభిస్తుందని సూచించారు. కార్బెండజిమ్, మ్యాంకోజెబ్ ,వంటి మందులను కిలో విత్తనానికి 2-3 గ్రాముల చొప్పున కలిపి శుద్ధి చేయాలని తెలిపారు.రసాయన శుద్ధి చేసిన వెంటనే జీవ ఎరువులను కలపకూడదని రసాయన శుద్ధి చేసిన 2-3 గంటల తర్వాత లేదా మరుసటి రోజు మాత్రమే జీవ ఎరువులను వాడాలన్నారు.శుద్ధి చేసిన విత్తనాలను ఎల్లప్పుడూ నీడలోనే ఆరబెట్టాలని,ఎట్టి పరిస్థితులల్లోనూ ఎండలో పెట్టకూడదని పేర్కొన్నారు. రసాయనాలతో విత్తన శుద్ధి చేసేటప్పుడు చేతులకు గ్లౌజులు, ముక్కుకు మాస్క్ తప్పనిసరిగా ధరించాలి.శుద్ధి చేసిన విత్తనాలను తిండికి గానీ, పశువుల మేతకు గానీ ఎట్టి పరిస్థితుల్లోనూ వాడకూడదని తెలియజేశారు.ఈ విత్తనాలను కేవలం విత్తడానికి మాత్రమే వాడాలిన్నారు.గోదావరి డెల్టా ప్రాంత వాతావరణ మార్పులను తట్టుకోవడానికి మరియు వరిలో అగ్గితెగులు , కాండం తొలిచే పురుగు వంటి ముందస్తు సమస్యలను నారుమడి దశ నుంచే నివారించడానికి విత్తన శుద్ధి ఏకైక చౌకైన, శాస్త్రీయ మార్గం. కావున, వరి రైతులందరూ తప్పనిసరిగా 5 మరియు 10 రోజుల వ్యవధిలో మొలక శాతం పరీక్షించి, ఆపై విత్తన శుద్ధి చేసిన తర్వాతే నారుమడులు పోసుకోవాలని సూచించారు.అలాగే వ్యవసాయ అధికారులు సూచనలు సలహాలు పాటించాలని ఈసందర్భంగా ఎంబిఎ నాగ కుమార్ పేర్కొన్నారు.

# పారిశుధ్యంపై నిర్లక్ష్యం వద్దు

- వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా.
- డ్రై న్లో మురుగునీరు నిలవ లేకుండా చర్యలు తీసుకోవాలి.
- మున్సిపల్ అధికారులతో పలు వార్డుల్లో పర్యటించిన మంత్రి సుభాష్

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసించాడు సుభాష్ రామచంద్రపురం పట్టణంలో పలు వార్డుల్లో పర్యటించి పారిశుధ్య నిర్వహణ, డ్రైన్ల పూడికతీత పనులు, రోడ్ల పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్ రాజు, డి.ఈ శ్రీకాంత్‌లు పట్టణంలో కొనసాగుతున్న శానిటేషన్ పనులపై మంత్రి సుభాష్ కివివరించారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి రాజీ లేకుండా అధికారులు సమర్థవంతంగా పనులు చేపట్టాలని నిర్లక్ష్యం వద్దని ఆదేశించారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా ప్రజల్లో పారిశుధ్యంపై మరింత అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా దోమల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించాలని, డ్రైన్లలో మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఆరా తీసిన మంత్రి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.మంత్రి వెంట టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవెల్లి శివ, శివాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గణేష్ శర్మ, క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు, మాజీ మున్సిపల్



కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్, కవల నానాజీ, వాసంశెట్టి బాల, గుబ్బల వెంకటరమణ తదితర కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**అధికారులపై పవన్ సీరియస్**

# కలుషిత జలాలు గోదావరిలో కలిపేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారు?

- గలగలా గోదారి... అని గీతం ఆలపిస్తాము... ఇంత కాలుష్యం ఉంటే ఏమని ఆలపించాలి?
- ఆంధ్ర పేపర్ మిల్స్ యాజమాన్యానికి నోటీసులు ఎందుకు ఇవ్వలేదు?
- రూ. 13 కోట్ల బకాయిలను రాబట్టలేరా?
- ప్రజల ముందు సమాధానం చెప్పాల్సింది మేము
- పుష్కరాల్లో పన్నీరు స్నానం చేయించక్కర్లేదు... కెమికల్ స్నానం చేయించకూడదు కదా
- ఇంతటి కీలక సమస్యలను నా దృష్టికి తీసుకురండి క్యాబినెట్లో చర్చించి నిర్ణయం తీసుకుంటాం
- ఆంధ్ర పేపర్ మిల్స్ పరిశ్రమ కాలుష్యాన్ని ప్రత్యక్షంగా... తూర్పులంక లాగూన్స్ వరకు వెళ్లి మరీ పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

'మా తెలుగుతల్లికి.. రాష్ట్ర గీతంలో గల గలా గోదారి అని గుండెల నిండా ఆర్తితో ఆలపిస్తాం.. ఇక్కడకు వచ్చి చూస్తే గోదావరి వెలవెలబోతూ.. కాలుష్యంతో నిండిపోతూ కనిపిస్తోంది. ఏమని ఆలపించాలి. ఇంతటి కాలుష్యం కలుస్తున్న నీటిలో మన పిల్లలను స్నానం చేయించే సాహసం చేస్తామా..? ఇంత దారుణంగా కలుషిత జలాలు గోదావరిలోకి ప్రత్యక్షంగా కలుస్తున్నా అధికారులు ఇంకా మీనమేషాలు ఎందుకు లెక్కిస్తున్నారు?' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశ్రామిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది... పరిశ్రమలను ప్రోత్సహించాలని రాయితీ ధరలకు భూములను కేటాయిస్తున్నాం.. ప్రభుత్వం ఎంత సహకరిస్తున్నా, పరిశ్రమలకు కనీసం పర్యావరణ స్పృహ లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. రాజమహేంద్రవరం ఆంధ్ర పేపర్ మిల్స్ లిమిటెడ్ పరిశ్రమ గోదావరిలోకి వదులుతున్న కాలుష్య జలాలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం ఉదయం ప్రత్యక్షంగా పరిశీలించారు.కలుషిత నీటిని శుద్ధి చేసి గోదావరిలోకి విడుదల చేయాలి. తూర్పు లంకలోని లాగూన్స్ (మడుగులు)లో వీటిని వదులుతారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఉదయాన్నే వెంకట నగరం ఘాట్ నుంచి పడవలో లాగూన్స్ వరకూ వెళ్లి ప్రత్యక్ష పరిశీలన చేశారు. కాలుష్య నియంత్రణ మండలి మొబైల్ కిట్లతో నీటిలో కాలుష్య కారకాలు ఎంత ఉన్నాయి అన్నది అక్కడికక్కడే పరీక్షలు చేయించారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ స్పందిస్తూ- ప్రత్యక్షంగా గోదావరిలోకి కాలుష్య జలాలు ఈ స్థాయిలో కలుస్తున్నా ఇప్పటి వరకు కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఎందుకు స్పందించలేదని, కనీసం నోటీసులు ఎందుకు ఇవ్వలేదని కాలుష్య నియంత్రణ మండలి ఈఈ శంకర్ నాయక్ ప్రశ్నించారు. ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి కాలుష్య శుద్ధి ఎలా జరుగుతుంది అన్న వివరాలు తెలుసుకుంటున్నారా? క్షేత్రస్థాయిలోకి వచ్చి ఈ మడుగులను ఎన్నిసార్లు పరిశీలించారు అని ప్రశ్నించారు. గోదావరి మధ్యలోని తూర్పులంకలో అతి పెద్ద మడుగులలో కాలుష్య కారకాలు ఉన్న నీటిని నిల్వ చేసి తర్వాత, గోదావరిలోకి ఇంకిపోయేలా చేయడం ఏమిటన్నారు. మడుగుల్లోని నీరు మొబైల్ కిట్ లో మరోసారి పరీక్షలు చేయించారు. అక్కడ గుర్రపు డెక్క భారీగా పేరుకొని ఉందంటే కచ్చితంగా జలాలు కలుషితం అయినట్లే కదా అన్నారు.

### పెండింగ్ బకాయి రాబట్టలేరా?

కూటమి ప్రభుత్వం పరిశ్రమలకు స్నేహపూర్వక భాగస్వామిగా ఉంటుంది. రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు వస్తే, యువతకు ఉపాధి దొరుకుతుందని, రాష్ట్ర ప్రగతి పరుగులు పెడుతుందని భావిస్తాం. అయితే ఇంత స్నేహపూర్వక వాతావరణంలో రాయితీలపై భూములు కేటాయిస్తున్నా సరే పరిశ్రమలు కాలుష్యం నివారణ విషయంలో సరైన దృష్టి పెట్టడం లేదు అనిపిస్తుంది. గాలి,



నీరు కాలుష్యం విషయంలో ప్రతి పరిశ్రమ కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. ఆంధ్ర పేపర్ మిల్స్ యాజమాన్యం ప్రభుత్వానికి పన్నులు రూపేణా చెల్లించాల్సిన రూ. 13 కోట్ల బకాయిలను వెంటనే రాబట్టేలా జిల్లా యంత్రాంగం పనిచేయాలి. ప్రభుత్వం నుంచి రాయితీలు పొందుతూ బకాయిలు కట్టకపోతే ఎలా? దీనిపై సీరియస్ గా స్పందించండి. అలాగే ప్రతి ఏటా కాలుష్య నియంత్రణకు యాజమాన్యం ఎంత మేర చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటుందో..? పరిశీలించండి. ఇంత దారుణంగా కళ్ళముందే కాలుష్యం జరుగుతున్న ఇప్పటివరకు కాలుష్య నియంత్రణ మండలి అధికారులు యాజమాన్యానికి ఎందుకు నోటీసు ఇవ్వలేదో కూడా నివేదిక ఇవ్వండి అని ఆదేశించారు.

### ప్రజలకు సమాధానం చెప్పాల్సింది మేము

'క్షేత్రస్థాయిలో పరిస్థితులు చక్కదిద్దాల్సింది అధికారులైతే, ప్రజాక్షేత్రంలో సమాధానం



చెప్పాల్సింది ప్రజా ప్రతినిధులుగా మేము. గోదావరి కాలుష్యం మీద నా కార్యాలయానికి ఫిర్యాదులు వస్తున్నాయి. అసలు నిబంధనలు క్షేత్రస్థాయిలో అమలు అవుతున్నాయా? పరిస్థితి చూస్తే దారుణంగా ఉంది. ప్రజలు ఏదైనా మమ్మల్ని ప్రశ్నిస్తారు. వారికి సమాధానం చెప్పాల్సింది మేము. ఇక్కడ ఉన్న జలాలు చూశాక - పుణ్య స్నానానికి వస్తే రోగాలు వస్తాయి. ఘాట్స్ సుందరీకరణ, ముస్తాబు చేస్తే సరిపోతుందా? అక్కడ స్నానం చేసే నీళు శుద్ధిగా ఉండవద్దా? ఎస్టీపీ ప్లాంట్స్ లో నిబంధనల ప్రకారం శుద్ధి చేస్తున్నారో లేదో చూడాలి. పుష్కరాల్లో పన్నీరు స్నానం చేయించక్కర్లేదు... కెమికల్ స్నానం చేయించకూడదు కదా. కాలుష్య నియంత్రణ విషయంలో ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురండి.



నేను గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారితో పాటు క్యాబినెట్ లో చర్చించి బలమైన నిర్ణయం తీసుకుంటాం. స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా దీనిపై సీరియస్ గా దృష్టి సారించాలి. మేము ఉపాధి చూపిస్తున్నాం... మా ఇష్టం వచ్చినట్లు ఉంటాం అనడం సరికాదు. ప్రతి ఒక్కరూ కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలు పాటించి, పర్యావరణానికి తగిన గౌరవం ఇచ్చి ముందుకు వెళ్లాలి. ఆంధ్ర పేపర్ మిల్స్ కాలుష్య పరిస్థితిపై సమగ్ర నివేదికను ఇవ్వండి. తదుపరి చర్యలు ఏం తీసుకోవాలి ఎలా ముందుకు వెళ్లాలి అన్న అంశాన్ని క్యాబినెట్లో చర్చిస్తాం " అని కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు, జిల్లా అధికారులకు పవన్ కళ్యాణ్ సూచించారు.ఈ పర్యటనలోపవన్ కళ్యాణ్ గారి వెంట రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ , పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ , ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి , బత్తుల బలరామ కృష్ణ , ఉన్నతాధికారులు కాంతిలాల్ దండే, శరవణన్, కీర్తి చేకూరి ఉన్నారు.